ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక




ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి

Publisher&Editor: 9391690609,Office :7893003409

aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com

# సుఖ అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

శుక్రవారం 11 అక్టోబర్ 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 202 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## పెద్దల సభలో ప్రజల గళంగా అభిషేక్ మను సింఘ్వీ !



# ఆదాయం లీకేజీని అరికట్టండి!

**వాణిజ్య పన్నులు, గనులు, ఇసుకపై దృష్టి పెట్టండి**
**ఇసుక పక్కదారి పట్టకుండా రీచ్‌లలో కెమెరాలు**
**ప్రజలపై భారం పడకుండావసూళ్లు పెరగాలి**
**పరిశ్రమలకు వాడని ప్రభుత్వ భూములు వెనక్కి**
**స్వగృహ ఇళ్ల అమ్మకాలపై తొందరగా నిర్ణయం**
**శాఖలు సమన్వయంతో రాబడి పెంచాలి**
**అధికారులతో సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్**
**కొత్తగా 28 సమీకృత గురుకులాలు**
**కార్పొరేట్ స్థాయిలో.. ఒక్కోటి 20 ఎకరాల్లో**
**ఉత్తర్వులు జారీ.. నేడు శంకుస్థాపనలు**
**కొందుర్గులో భూమి పూజ చేయనున్న సీఎం**



**హైదరాబాద్, అక్టోబరు 10(అక్షరం న్యూస్):** రాష్ట్ర ఖజానా ఆదాయం పెంచే మార్గాలపై ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ప్రజలపై భారం పడకుండా ఆదాయం పెంచాలన్న లక్ష్యంతో ఆ దిశగా వచ్చిన ప్రతిపాదనలను పరిశీలిస్తోంది. గనుల ఆదాయం పెంచడం, ఇసుక అక్రమాలను అరికట్టి ప్రభుత్వానికి ఆదాయం జమయ్యేలా చూడటం, రాజీవ్ స్వగృహ ఫ్లాట్లు అమ్మడం, వాణిజ్య పన్నుల్లో ఎగవేతలను అరికట్టడం, పరిశ్రమలకు ఉపయోగించని ప్రభుత్వ భూములను వెనక్కి తీసుకోవడం తదితర మార్గాల ద్వారా ఆదాయాన్ని పెంచాలని ప్రా?థమికంగా నిర్ధారణకు వచ్చింది. ఆదాయ పెంపు మార్గాలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గురువారం కీలక శాఖల ఉన్నతాధికారులతో సమీక్ష జరిపారు.

## అంచెలంచెలుగా ఎదిగిన

# రతన్ టాటా

**దేశ,విదేశాల్లో ఉన్నత విద్య అభ్యసన**
**ఉప్పును అయోడైజ్డ్ ఉప్పుగా మార్చిన మేధావి**
**ప్రేమ ఫలించకపోవడంతో బ్రహ్మచారిగా జీవితం**



ముంబై,అక్టోబర్10: రతన్ టాటా 1937 డిసెంబరు 28వ తేదీన నావల్ టాటా, సోనూలకు రతన్ టాటా ముంబైలో జన్మించారు. 8వ తరగతి వరకు ఆయన ముంబయిలోని కాంపియన్ పాఠశాలలో చదివారు. ఆ తరువాత కేథడ్రల్ అండ్ జాన్ కానన్ పాఠశాలలో చదువు కొనసాగించారు. శిమ్లాలోని బిషప్ కాటన్ పాఠశాలలోనూ చదివారు. 1955లో న్యూయార్క్‌లోని రివర్‌డేల్ కంట్రీ స్కూల్‌లో డిగ్రీ పూర్తి చేశారు. ఆ తరువాత

## ఊరూవాడా సద్దులబతుకమ్మ

# సంబరాలు

**ట్యాంక్‌బండ్‌పై వైభవంగా బతుకమ్మ సంబరం**
**పలు జిల్లాల్లో వేడుకగా సాగిన ఉత్సవాలు**



**హైదరాబాద్, అక్టోబరు 10(అక్షరం న్యూస్):** తెలంగాణ సంస్కృతికి అద్దంపట్టే బతుకమ్మ వేడుకలు రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. చివరి రోజు సద్దుల బతుకమ్మ సందర్భంగా మహిళలంతా ఒక్కచోట చేరి ఆడిపాడుతూ సంబురాలు చేసుకున్నారు. మహిళలంతా తీరొక్క పువ్వులతో భక్తి శ్రద్ధలతో బతుకమ్మను పేర్చారు. బతుకమ్మ సంబురాలతో హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్ పరిసరాలు వెలుగులీనాయి. వేలాదిమందితో బతుకమ్మ ర్యాలీ నిర్వహించారు. అలాగే ట్యాంక్ బండ్ పరిసరాలు మహిళల సందడితో కళకళ లాడింది. ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. సిఎం రేవంత్ రెడ్డి, డిప్యూడి సిఎం మల్లు భట్టి విక్రమార్కలు సంబురాలకు హాజరయ్యారు. వందలాది మంది మహిళలు 'బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో' అంటూ ఆడిపాడారు. వేలాది మంది మహిళలతో హనుమకొండ పద్మాక్షి అమ్మవారి గుండం కిక్కిరిసిపోయింది. వికారాబాద్ జిల్లా తాండూరులో మహిళలు భక్తి శ్రద్ధలతో బతుకమ్మ ఆడారు. కరీంనగర్, నల్గొండ, అదిలాబాద్ తదితర జిల్లాల్లో బతుకమ్మ సంబరాలు కోలాహలంగా సాగుతున్నాయి. తొలిరోజు ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమైన ఈ సంబురాలు నేటితో ముగిసాయి. తెలంగాణ వ్యాప్తంగా బతుకమ్మ సంబురాలు అంబరాన్నంటాయి. గురువారం చివరి రోజైన సద్దుల బతుకమ్మ కావడంతో తెలంగాణ గల్లీగల్లీ నుంచి హైదరాబాద్ బస్తీల వరకు వేడుకలు ఆకాశాన్ని అంటాయి. ఇటు ట్యాంక్‌బండ్ పరిసరాల్లో మంత్రి సీతక్క సహ పలువురు మహిళ నేతలు, మహిళలు, యువతులు పెద్ద ఎత్తున తరలివచ్చి బతుకమ్మ సంబరాల్లో పాల్గొనగా.. మరోపక్క ఊరూవాడా పూలవనంలా మారిపోయింది. మహిళలు, యువతులు, చిన్నారుల ఆటపాటలతో



# ఆమ్రపాలి, రోనాల్డ్ రోస్ తదితరులకు షాక్

## పలువురు ఐఎఎస్‌లను ఎపికి కేటాయింపు

## వెంటనే రిపోర్టు చేయాలని కేంద్రం ఆదేశాలు


**హైదరాబాద్, అక్టోబరు 10(అక్షరం న్యూస్):** తెలంగాణలో కొనసాగుతున్న పలువురు ఐఏఎస్ అధికారులను ఏపీ కేడర్‌కు కేటాయిస్తూ కేంద్రం ఆదేశాలు ఇచ్చింది. ఈ మేరకు ఆయా ఐఏఎస్ అధికారులు వెంటనే ఏపీలో రిపోర్ట్ చేయాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా కొనసాగుతున్న ఆమ్రపాలి కాట, విద్యుత్ శాఖ కార్యదర్శిగా కొనసాగుతున్న రోనాల్డ్ రోస్, వాణిప్రసాద్, ప్రశాంతితో పాటు పలువురు అధికారులను ఏపీ కేడర్‌కు కేటాయిస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుంది.





## ప్రజలందరి భాగస్వామ్యంతోనే 'హైడ్రా'

# ముందడుగు




హైదరాబాద్, : హైడ్రా కార్యాలయంలో లేక్ మ్యాన్ ఆఫ్ ఇండియా ఆనంద్ మల్లిగవాడ్‌తో గురువారం హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రంగనాథ్ మాట్లాడుతూ%‌ె% చెరువుల పరిరక్షణ బాధ్యత ప్రతి ఒక్కరిదని అన్నారు. పర్యావరణానికి చెరువలే ఆదరువు అని అయన పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణకు చెరువు తల్లి లాంటిదని ఆయన అభివర్ణించారు. తాగు, సాగు నీరందించే చెరువులు పట్టణీకరణతో ప్రభావాన్ని కోల్పోయాయని అయన ఆవేదన వ్యక్తం చేశారు.కాగా, హైడ్రా కార్యాలయం నుంచి నేరుగా బెంగళూరులో చెరువుల పునరుద్ధరణ జరిగిన తీరును రంగనాథ్ ఈ సమావేశంలో పరిశీలించారు. ఆ క్రమంలో బెంగళూరులో మురుగుతో, నీళ్లు లేకుండా ఉన్న వాటిని ఎలా మంచినీటి చెరువులుగా మార్చారో.. ఈ సందర్భంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఏవీ రంగనాథ్‌కు లేక్ మ్యాన్ ఆఫ్ ఇండియా ఆనంద్ వివరించారు.అందులోభాగంగా బెంగళూరు మహానగంరలో మొత్తం 35 చెరువులను పునరుద్ధరించిన విధానాన్ని ఈ సందర్భంగా ఆనంద్ సోదాహరణగా తెలిపారు. అతి

## పన్నుల వాటాను విడుదల చేసిన కేంద్రం

**మొత్తం రూ.1,78,173 కోట్లు నిధులు విడుదల**
**తెలంగాణకు రూ.3,745 కోట్లు..**
**ఏపీకి రూ.7,211 కోట్లు నిధుల పంపిణీ**



## డ్రగ్స్ అమ్మకాలు.. సరఫరాపై కఠినంగా

# వ్యవహరించాలి

## రాష్ట్ర డీజీపీ జితేందర్



# ఆదాయం లీకేజీని అరికట్టండి!

ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్కతోపాటు ఆర్థిక, వాణిజ్య పన్నులు, గనులు, పురపాలక, గృహ నిర్మాణ శాఖల ఉన్నతాధికారులు ఈ సమీక్షలో పాల్గొన్నారు. ఇసుక రీచ్‌ల ద్వారా ప్రభుత్వ ఖజానాకు గరిష్ఠ ఆదాయం సమకూరేందుకు తీసుకోవాల్సిన చర్యలపై నివేదిక ఇవ్వాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అన్ని ఇసుక రీచ్‌లలో సీసీ కెమెరాల పర్యవేక్షణ ఏర్పాటు చేయడంపై చర్చించారు. రీచ్‌ల నుంచి వెళుతున్న ఇసుక పక్కదారి పట్టకుండా, ప్రభుత్వ ఖజానాకు నష్టం జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. గనుల శాఖకు సంబంధించి రాయల్టీలు, లీజుల వసూలు, కొత్త గనుల అనుమతులు, నూతన ఆదాయ మార్గాలపై చర్చించారు.

కాగా, రాజీవ్ స్వగృహకు సంబంధించిన ఫ్లాట్లు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఉన్నాయని సమావేశంలో అధికారులు తెలిపారు. వీటన్నిటి నిర్మాణాలు ఇప్పటికే దాదాపు పూర్తి అయ్యాయని, కొన్నిచోట్ల మాత్రమే కొంత శాతం పనులు మిగిలి ఉన్నాయని, తక్కువ ఖర్చుతో వీటిని పూర్తి చేయవచ్చని వివరించారు. వీటిని విక్రయిస్తే దాదాపు రూ.1500 కోట్లు వస్తాయని అంచనా వేశారు. గతంలోనూ ఈ ఆలోచన చేసినా అన్ని ఫ్లాట్లు అమ్ముడు పోలేదు. ఈ ఫ్లాట్లు విక్రయించే అంశంపై త్వరితగతిన ఓ నిర్ణయం తీసుకోవాలని అధికారులను సీఎం ఆదేశించారు. గతంలో ప్రైవేటు సంస్థలకు కేటాయించిన ప్రభుత్వ భూములను పారిశ్రామిక అవసరాలకు ఉపయోగించకుంటే వెనక్కి తీసుకోవాలని ముఖ్యమంత్రి చెప్పారు.

ఈ విషయంపై ఇటీవలే హైకోర్టు సైతం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిన నేపథ్యంలో ఇలాంటి భూములు రాష్ట్రంలో ఎక్కడెక్కడ ఏ మేర ఉన్నాయో గుర్తించాలని ఆదేశించారు. ప్రభుత్వాదాయం పెంచేందుకు కీలక శాఖల మధ్య సమన్వయం అత్యంత కీలకమని ముఖ్యమంత్రి చెప్పారు. కొత్త ఆదాయ మార్గాలపైనా దృష్టి పెట్టాలని సూచించారు. సమీక్షలో ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, రోడ్డు భవనాల ముఖ్య కార్యదర్శి వికాసరాజ్, వాణిజ్య పన్నుల శాఖ ముఖ్య కార్యదర్శి రిజ్వీ, పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్, గనుల శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్, హౌసింగ్ కార్యదర్శి బుద్దప్రకాష్ పాల్గొన్నారు.

## అంచెలంచెలుగా ఎదిగిన

# రతన్ టాటా

కార్నెల్ విశ్వవిద్యాలయం నుంచి ఆర్కిటెక్చర్ అండ్ స్ట్రక్చరల్ ఇంజినీరింగ్‌లో పట్టా అందుకున్నారు. అనంతరం హార్వర్డ్ బిజినెస్ స్కూల్‌లో చేరి అడ్వాన్స్‌డ్ మేనేజ్‌మెంట్ కోర్సు పూర్తి చేశారు. 1948లో ఆయన తల్లిదండ్రులు విడిపోయిన తర్వాత అమ్మమ్మ నవాజ్‌బాయి టాటా వద్ద పెరిగారు. రతన్ టాటా ఇప్పటికీ అవివాహితుడు. నాలుగుసార్లు పెళ్లి దాకా వచ్చారు కానీ మూడు ముళ్ల బంధంతో ఒక్కటి కాలేదు. లాస్ ఏంజెల్స్‌లో ఉన్నప్పుడు ఒకమ్మాయితో ప్రేమలో పడ్డాను అని టాటా చెప్పారు. 1962 ఇండో–చైనా యుద్ధం కారణంగా ఆమె తల్లిదండ్రులు ఇండియాకు పంపించేందుకు అంగీకరించ లేదు. అలా లవ్ మ్యారేజ్‌కు బ్రేక్ పడిందని తెలిపారు. టాటా గ్రూప్ వ్యవస్థాపకుడు జంషెట్జీ టాటాకు ముని మనవడైన రతన్ టాటా ముంబైలో జన్మించారు. తల్లిదండ్రులు సూని టాటా, నావల్ టాటా.. ఆయన పుట్టిన పదేళ్లకు విడిపోయారు. ఇది కూడా టాటా జీవితంలో ఓ విషాదకరంగా మిగిలిపోయింది. ముంబై, సిమ్లాల్లో

కొంతకాలం చదివిన అనంతరం.. ఉన్నత విద్యాభ్యాసం నిమిత్తం అమెరికాకు వెళ్లారు. అమెరికాలోని రివర్‌డేల్ కంట్రీ హైస్కూల్‌లో పట్టా పుచ్చుకున్న అనంతరం కార్నెల్ యూనివర్సిటీలో ఆర్కిటెక్చర్ అండ్ స్ట్రక్చరల్ ఇంజనీరింగ్ విద్యను అభ్యసించారు. 1959లో డిగ్రీ పట్టా పుచ్చుకున్న రతన్ టాటా.. 2008లో అదే కార్నెల్ యూనివర్సిటీకి 50 మిలియన్ డాలర్ల విరాళం ఇచ్చారు. ఆ విశ్వవిద్యాలయ చరిత్రలోనే అతిపెద్ద అంతర్జాతీయ దాతగా నిలిచారు. అమెరికాలో పట్టభద్రుడైన అనంతరం.. 1961లో ఆయన టాటా గ్రూపులో

చేరారు. తొలుత టాటా స్టీల్‌లో చిరుద్యోగిగా చేరిన ఆయన గ్రూపులోని వివిధ కంపెనీల్లో విభిన్న హోదాల్లో పనిచేశారు. 1971లో నేషనల్ రేడియో అండ్ ఎలక్ట్రానిక్స్ కంపెనీ డైరెక్టర్ ఇన్‌చార్జిగా.. 1981లో టాటా ఇండస్ట్రీస్ చైర్మన్‌గా.. ఇలా పలు బాధ్యతలు నిర్వర్తించారు. రెండేండ్లు తిరిగే సరికి 1983లో సాల్ట్ ఇండస్ట్రీలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారు. తొలిసారిగా అయోడైజ్డ్ ఉప్పును ప్రవేశపెట్టారు. టాటా నామక్ దేశ్ కా నామక్ ప్రచారంతో వినియోగదారులను విశేషంగా ఆకట్టుకున్నారు. 1991లో జేఆర్‌డీ టాటా నుంచి టాటా సన్స్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టారు. 1990 నుంచి 2012 వరకు టాటా గ్రూప్‌నకు చైర్మన్‌గా ఉన్నారు. మళ్లీ అక్టోబర్ 2016 నుంచి ఫిబ్రవరి 2017 వరకు తాత్కాలిక చైర్మన్‌గా వ్యవహరించారు.

1962లో టాటా స్టీల్‌లో చేరడం ద్వారా తన వృత్తి జీవితాన్ని రతన్ టాటా ప్రారంభించారు. 1991లో టాటా సన్స్ ఛైర్మన్‌గా జేఆర్‌డీ టాటా వైదొలగారు. రతన్ టాటాను వారసుడిగా ప్రకటించారు. టాటా సన్స్ ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన రతన్ టాటా.. సంస్థను భారీగా విస్తరించారు. పేదవాడి కారైన టాటా నానోతోపాటు టాటా ఇండికా కార్లను మార్కెట్‌కు పరిచయం చేశారు. 2012 డిసెంబరు 28న తన 75వ పుట్టిన రోజునాడు టాటా సన్స్ ఛైర్మన్ పదవి నుంచి రతన్ టాటా వైదొలగారు. సైరస్ మిస్త్రీని ఛైర్మన్ చేశారు. టాటా గ్రూప్ ఛైర్మన్‌గా21 ఏళ్లపాటు రతన్ టాటా పని చేశారు. గ్రూప్‌ను భారీగా విస్తరించడంలో ఆయన కీలక పాత్ర పోషించాడు. ఆయన హయాంలో గ్రూప్ ఆదాయం 40 రెట్లు, లాభాలు 50 రెట్లు పెరిగాయి. 2016 అక్టోబరు 24వ తేదీన మిస్త్రీని తొలగించి మళ్లీ రతన్ టాటా, టాటా గ్రూప్‌నకు తాత్కాలిక ఛైర్మన్ అయ్యారు. 2017 జనవరి 12వ తేదీన నటరాజన్ చంద్రశేఖరన్‌ను గ్రూప్ ప్రధాన సంస్థ టాటా సన్స్ ఛైర్మన్‌గా నియమించారు. అప్పటి నుంచి రతన్ టాటా గ్రూప్ గౌరవ ఛైర్మన్‌గా కొనసాగుతున్నారు. పదవీ విరమణ తర్వాతా రతన్ టాటా వ్యాపారంలో క్రియాశీలకంగా వ్యవహరించారు. ఆయన వ్యక్తిగత హోదాలో 30 అంకుర సంస్థల్లో పెట్టుబడులు పెట్టారు. అందులో ఓలా ఎలక్ట్రిక్, పేటీఎం, స్నాప్‌డీల్, లెన్స్‌కార్ట్, జివామే వంటివి ఉన్నాయి. దేశంలో ఆర్థిక సంస్కరణల సమయంలో టాటా గ్రూపును రతన్ టాటా పునర్వ్యవస్థీకరించారు. అదే సమయంలో స్థానికంగా రూపొందించిన టాటా నానో, ఇండికా కార్లను విడుదల చేసి, సంచలనం సృష్టించారు. 2004లో టీసీఎస్ పబ్లిక్ ఇష్యూ తీసుకొచ్చారు. అంతర్జాతీయంగానూ టాటా గ్రూపును విస్తరించడంలో రతన్ టాటా కృషి ఎనలేనిది. ఆంగ్లో–డచ్ స్టీల్ కంపెనీ కోరస్‌ను టేకోవర్ చేశారు. బ్రిటిష్ వాహన దిగ్గజం జాగ్వార్ ల్యాండ్ రోవర్‌ను కొనుగోలు చేశారు. బ్రిటిష్ టీ కంపెనీ టెట్లీనీ కొన్నారు.

991లో 5.7 బిలియన్ డాలర్లుగా ఉన్న టాటా గ్రూపు సంపదను 2016 నాటికి 103 బిలియన్ డాలర్లకు చేర్చడంలో రతన్ టాటా కృషి ఎనలేనిది. తన 25 లిస్టెడ్ కంపెనీల ద్వారా టాటా గ్రూప్ 2024లో రూ.85,510 కోట్ల లాభాలను ఆర్జించింది.

## ఊరూవాడా సద్దులబతుకమ్మ

# సంబరాలు

రాష్ట్ర వ్యాప్తంగా సందడి వాతావరణం నెలకొంది. అక్టోబర్ 2న ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమైన ఉత్సవాలు సద్దుల బతుకమ్మతో ముగుస్తున్నాయి. రాష్ట్ర ఆవిర్భావం నుంచే బతుకమ్మ సంబురాలను ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తోంది. దీంతోపాటు బతుకమ్మను రాష్ట్ర పండుగగా గుర్తించి గౌరవించింది. బతుకమ్మల నిమజ్జనానికి ఊళ్లలో ఉండే చెరువులతో పాటు హైదరాబాద్ వాసులు తమ సమీప నీటి వనరులను ఉపయోగించుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మరోవైపు రాజ్‌భవన్‌లో జరిగిన బతుకమ్మ వేడుకల్లో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, సతీమణి సుధాదేవ్ పాల్గొన్నారు. గవర్నర్‌గా నియమితులైన తర్వాత తొలిసారి సంబురాలు జరుపుకుంటుండడంతో పూల పండుగ విశిష్టతను అధికారులు గవర్నర్ దంపతులకు అధికారులు వివరించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ మనకు పూర్వీకులు ఇచ్చిన గొప్ప ఆచారం, సంస్కృతీ బతుకమ్మ అన్నారు. భవిష్యత్ తరాలకు ఈ పండుగను అందించడమే మన బాధ్యత అని, చెరువులను కబ్జాలు కాకుండా కాపాడుకుందామని మంత్రి సీతక్క పిలుపునిచ్చారు. ఈ రోజు చెరువులు కనుమరుగయ్యే పరిస్థితి నెలకొందని, చెరువులకు పూజలు చేసే పండుగ బతుకమ్మ అని, తెలంగాణ అంటేనే చెరువులు అని, బతుకమ్మ చెరువుల్లో నీరు తాగేదని, పొలాలకు నీరు అందించేదని ఆమె తెలిపారు. మన జీవన శైలి చెరువులపై ఆధారపడి ఉందని, హైదరాబాద్‌కు లేక్ సిటీ అని పేరు ఉండేదని, కానీ, ఈ రోజు అవి కనుమరుగు అయిపోయాయని ఆమె తెలిపారు. ఆటలు, పాటలు, బతుకమ్మకు పూజలు ఇది తరతరాలకు అందించాల్సిన అవసరం ఉందని మంత్రి సీతక్క పిలుపునిచ్చారు.

# ఆమ్రపాలి, రోనాల్డ్ రోస్ తదితరులకు షాక్

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ కేడర్ విభజనపై కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణకు కేటాయించాలన్న ఐఏఎస్, ఐపీఎస్‌ల అభ్యంతరాలను తోసిపుచ్చింది. వాకాటి కరుణ, రోనాల్డ్ రోస్, ఆమ్రపాలి, వాణీప్రసాద్, మల్లెల ప్రశాంతి తదితర అధికారులు తమను తెలంగాణకు కేటాయించాలని కేంద్రాన్ని అభ్యర్థించారు. అయితే, వారందర్నీ తెలంగాణ నుంచి ఏపీకి వెళ్లాలని కేంద్రం ఆదేశించింది. ఈ మేరకు ఐఏఎస్ అధికారుల పేరుతో లేఖను రాస్తూ.. వాటి కాపీలను తెలంగాణ, ఏపీ చీఫ్ సెక్రెటరీలకు కేంద్రం పంపింది. అయితే, తెలంగాణ కేడర్ కావాలంటూ 11 మంది అధికారులు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. అయితే, అధికారుల వినతిని కేంద్రం తిరస్కరించింది. అధికారులంతా సొంత రాష్ట్రంలో రిపోర్ట్ చేయాలని ఆదేశించింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపొందిన అనంతరం ఆమ్రపాలి కేంద్ర సర్వీసుల నుంచి తెలంగాణ సర్వీసుల్లో చేరారు. ఆ తర్వాత సీఎం రేవంత్ రెడ్డి ఆమెకు కీలక బాధ్యతలు అప్పగించిన విషయం తెలిసిందే. జాయింట్ మెట్రోపాలిటన్ కమిషనర్, మూసీ రివర్ ఫ్రంట్ మేనేజింగ్ డైరెక్టర్, హెచ్‌జీసీఎల్ మేనేజింగ్ డైరెక్టర్, హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్ కమిషనర్‌గా కొనసాగుతున్న సమయంలోనే జీహెచ్‌ఎంసీ కమిషనర్ బాధ్యతలు అప్పగించారు. రాష్ట్రంలో ఎంతో మంది సీనియర్ ఐఏఎస్ అధికారులు ఉన్నప్పటికీ ఆమెకే ఐదు కీలక పోస్టులను సీఎం రేవంత్‌రెడ్డి కేటాయించారు. ఆ తర్వాత జరిగిన బదిలీల్లో మిగతా పోస్టులను నుంచి ఆమెను జీహెచ్‌ఎంసీ కమిషనర్‌గా పూర్తిస్థాయి బాధ్యతలు అప్పగించారు. గ్రేటర్ హైదరాబాద్ కమిషనర్ పోస్టుతోపాటు పలు కీలక బాధ్యతలు నిర్వహిస్తున్న ఐఏఎస్ అధికారి కాటా అమ్రపాలికి కేంద్ర సిబ్బంది వ్యవహారాల మంత్రిత్వ శాఖ షాక్ ఇచ్చింది. తనను తెలంగాణ క్యాడర్‌లోనే కొనసాగించాలని పెట్టుకున్న దరఖాస్తును తిరస్కరించింది. ఆమెను విభజన సమయంలో ఆంధ్రప్రదేశ్ కు కేటాయిచారు. ఆంధ్రప్రదేశ్ క్యాడర్‌లో జాయినవ్వాలని ఉత్తర్వులు జారీ చేసింది. 2010 బ్యాచ్ కు చెందిన ఐఏఎస్ అధికారి అయిన అమ్రపాలి తనను తెలంగాణ స్థానికత ఉన్న అధికారిగా గుర్తించాలని చేసిన విజ్ఞప్తిని తోసి పుచ్చారు. ఖండేకర్ కమిటీ చేసిన సిఫారసుల ఆధారంగా ఆమె ఆంధ్రప్రదేశ్ క్యాడర్‌కే చెందుతారని కేంద్ర సిబ్బంది వ్యవహారాల మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. రాష్ట్ర విభజన తర్వాత సివిల్ సర్వీసు అధికారుల కేటాయింపు కోసం ఖండేకర్ కమిటీని నియమించారు. ఆ కమిటీ నిబంధనల ప్రకారం విభజించింది. అయితే ఆ నివేదికలో పేర్కొన్న పలువురు తమ క్యాడర్‌పై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ కేంద్రానికి,క్యాట్‌కు దరఖాస్తుకు పెట్టుకున్నారు. ఏపీకి కేటాయించిన ఎక్కువ మంది తాము తెలంగాణ స్థానికతతో ఉన్నామని తమకు తెలంగాణ క్యాడరే కావాలని ఉండిపోయారు. అలాంటి అధికారి అయిన సోమేష్ కుమార్ ఏపీలో సీఎస్‌గా ఉండగా కోర్టు ఏపీకి వెళ్లాల్సిదేనని స్పష్టం చేసింది. దాంతో ఆయన తెలంగాణ నంచి రిలీవ్ అయి ఏపీలో రిపోర్ట్ చేసి వాలంటరీ

రిటైర్మెంట్ తీసుకున్నారు. ఇప్పుడు అమ్రపాలికి కూడా దాదాపుగా అదే పరిస్థితి వచ్చింది. హైదరాబాద్ కమిషనర్ గా ఉన్న ఆమె ఉన్న పళంగా ఏపీలో రిపోర్టు చేయాల్సిన పరిస్థితి వస్తోంది. ఖండేకర్ కమిటీ సిఫారసులు చేసిన సమయంలో స్థిర నివాసం అనే కాలమ్‌ను కీలకంగా తీసుకున్నారు. యూపీఎస్సీకి దరఖాస్తు చేసిన సమయంలో కాట అమ్రపాలి తన పర్మినెంట్ అడ్రస్‌గా విశాఖ పట్నంను పేర్కొన్నారు. ఖండేకర్ కమిటీ నివేదిక ఇచ్చిన తర్వాత ప్రత్యూష్ సిన్హా కమిటీ ఆ నివేదిక ఆధారంగా క్యాడర్ ను కేటాయించింది. దీన్ని పరిగణనలోకి తీసుకున్న ఖండేకర్ కమిటీ ఆమెను ఏపీకి కేటాయించింది. అయితే తనను తెలంగాణ స్థానికురాలిగా పరిగణించి.. తెలంగాణకే కేటాయించాలని ఆమె అప్పీల్ చేసుకున్నారు. ప్రత్యూష్ సిన్హా కమిటీ మొదట్లోనే ఆమె అభ్యర్థనను తిరస్కరించింది. హైకోర్టు కూడా ఖండేకర్ కమిటీ ఆధారంగా ప్రత్యూష్ సిన్హా కమిటీ చేసిన సిఫారసులనే అమలు చేయాలని స్పష్టం చేసింది. కాట అమ్రపాలికి ప్రస్తుతం అన్ని మార్గాలు మూసుకుపోయినట్లేనని ఆమె ఖచ్చితంగా తెలంగాణలో రిలీవ్ అయ్యి.. ఏపీలో రిపోర్టు చేయాల్సిందేనని భావిస్తోంది. తెలంగాణ ఏర్పడిన తర్వాత వరంగల్ జిల్లాకు కలెక్టర్ గా చేసిన అమ్రపాలి తర్వాత కేంద్రమంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి ఓఎస్డీగా.. ప్రధానమంత్రి కార్యాలయంలోనూ పని చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మళ్లీ తెలంగాణకు వచ్చారు రేవంత్ సర్కార్ లో ఆమెకు కీలక పోస్టులు దక్కాయి. అయితే ఇప్పుడు ఏపీకి తప్పక వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది.

## డ్రగ్స్ అమ్మకాలు.. సరఫరాపై కఠినంగా

# వ్యవహరించాలి

హైదరాబాద్: తెలంగాణలో డ్రగ్స్ సరఫరాపై కఠినంగా వ్యవహరించాలని రాష్ట్ర డీజీపీ జితేందర్ అధికారులను అదేశించారు. యాంటీ నార్కోటిక్స్ బ్యూరో అధికారులతో డీజీపీ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి బ్యూరో ఇంఛార్జ్ సందీప్ శాండిల్య తోపాటు పలువురు పోలీసు ఉన్నాతాధికారులు హాజరయ్యారు. తెలంగాణలో డ్రగ్స్ అమ్మకాలను నియంత్రిస్తూ కేసులు నమోదు చేస్తున్నప్పటికీ సరఫరా విషయంలో కఠినంగా వ్యవహరించాలని డీజీపీ ఆదేశించారు. తెలంగాణ రాష్ట్ర యాంటీ నార్కోటిక్స్ బ్యూరో పకడ్బందీగా వ్యవహరించి డ్రగ్స్ సరఫరాపై ఉక్కుపాదం మోపాలన్నారు. "తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక పోలీసు విభాగం నుంచి అదనంగా సిబ్బందిని నార్కోటిక్స్ బ్యూరోకి కేటాయిస్తాం. రాష్ట్రంలో డ్రగ్స్ అమ్మకాలు, సరఫరాను పూర్తిగా నిషేధించాలి. ఇందుకోసం వ్యూహాత్మకంగా వ్యవహరించాల్సి ఉంటుంది. నిందితులను పట్టుకున్నప్పుడు వారి నెట్‌వర్క్‌ను పూర్తిగా కట్టడి చేయాలి. విదేశీయులు ఎవరైనా డ్రగ్ వ్యవహారాల్లో తలదూర్చితే వారిని వెనక్కి పంపేలా చర్యలు తీసుకోవాలి. విద్యా సంస్థలు, అనుమానాస్పద ప్రాంతాల్లో బ్యూరో సిబ్బందిని నియమించాలి. నిందితులను పట్టుకోవడమే కాకుండా వారికి శిక్ష పడేలా పక్కాగా ఆధారాలు సేకరించి కోర్టుకు అందించాలి" అని డీజీపీ ఆదేశించారు.



## ప్రజలందరి భాగస్వామ్యంతోనే 'హైడ్రా'

# ముందడుగు

తక్కువ వ్యయంతో చెరువులకు పునరుజ్జీవనం కల్పించిన తీరును హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు ఆయన వివరించారు. ఇక మురుగు నీటి కాలువలకు రెండు వైపులా మొక్కలు నాటడం, చెరువులోకి నీరు చేరే లోపే కొంత మేర శుద్ధి జరిగేలా బెంగళూరులో అమలు చేసిన విధానంపై క్షేత్ర స్థాయిలో అధ్యయనం చేయాలని హైడ్రా అధికారులు నిర్ణయించారు. ఏపుగా పెరిగిన మొక్కలతో చక్కటి పర్యావరణం స్థానికులకు అందుతుందన్నారు. అందుకే ఈ కార్యక్రమంలో స్థానికులను పెద్ద సంఖ్యలో భాగస్వామ్యం కల్పించి.. వారికే నిర్వహణ బాధ్యతలు స్వచ్ఛందంగా తీసుకునేలా కసరత్తు జరుగుతుందని రంగనాథ్ వివరించారు.

# పెద్దల సభలో ప్రజల గళంగా అభిషేక్ మను సింఘ్వీ !

ప్రముఖ న్యాయవాది డాక్టర్ అభిషేక్ మను సింఘ్వీని తెలంగాణ నుంచి రాజ్యసభకు పంపడం చారిత్రాత్మకమైన అవసరం అని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. రాజ్యసభ సభ్యులు అభిషేక్ మను సింఘ్వీ ఆత్మీయ అభినందన సత్కార కార్యక్రమాన్ని గురువారం తాజ్ కృష్ణ హొటల్లో మాజీ రాజ్యసభ సభ్యులు గిరీష్ సంఘీ ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ%ో%. భారత రాజ్యాంగం ఔన్నత్యాన్ని కాపాడటంలో విజయం సాధించి దేశంలోనే నిష్ణాతులైన గొప్ప న్యాయవాదిగా పేరు ప్రఖ్యాతలు గడించిన అభిషేక్ మను సింఘ్వీ తెలంగాణ ప్రజల గొంతుకగా పెద్దల సభలో తెలంగాణ రాష్ట్ర ప్రజల ప్రయోజనాల కోసం తన గళాన్ని వినిపించనున్నారని అన్నారు.

కొట్లాడి కోరి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రానికి విభజన చట్టం ద్వారా రావలసిన హక్కులు దశాబ్ద కాలంగా ఇంకా పెండింగ్ లోనే ఉన్నాయని వీటిని చట్టసభల్లో, న్యాయస్థానాల్లో వాదించి రాష్ట్రం గెలవడానికి ఉపయోగపడే వ్యక్తి అభిషేక్ మను సింఘ్వీ తెలంగాణ నుంచి రాజ్యసభ సభ్యులుగా ప్రాతినిధ్యం వహించడం గర్వంగా ఉందన్నారు.

దేశంలో ఉన్న అతి కొద్ది మంది నిష్ణాతులైన న్యాయవాదుల్లో అభిషేక్ మను సింఘ్వీ ఒకరని, తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలకు ఉపయోగపడేటువంటి గొప్ప వ్యక్తిని రాజ్యసభ సభ్యులుగా గెలిపించుకోవడానికి ఓటు వేయడం తెలంగాణ కాంగ్రెస్ శాసనసభ పక్షానికి చాలా సంతోషంగా ఉందన్నారు. క్లిష్టమైన కేసులు వాదించాల్సి వచ్చినప్పుడు వారి వాదనలు వినడానికి, వారు తీసుకొచ్చిన తీర్పులు చూడటానికి దేశ ప్రజలు చాలా ఆసక్తిగా చూసిన సంఘటనలు అనేకం ఉన్నాయని గుర్తు చేశారు.

ప్రజల పక్షాన ప్రజాస్వామ్యం నిలబెట్టడం కోసం, చట్టాలను నిలబెట్టడం కోసం సుప్రీంకోర్టు ఇతర న్యాయస్థానాల్లో వారు చేసిన వాదనలు సాధించిన విజయాల అనుభవాలు తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలకు ఉపయోగపడతాయన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాల కోసం చట్టసభల్లో వాదించి రాష్ట్రం గెలుపొందాడడానికి ఉపయోగపడే వ్యక్తి అభిషేక్ మను సింఘ్వీ తప్ప మాకు మరొకరు రాజ్యసభ ఎన్నికల్లో తమకు కనిపించలేదన్నారు.

# పన్నుల వాటాను విడుదల చేసిన కేంద్రం

ఢిల్లీ: కేంద్ర పన్నుల్లో రాష్ట్రాలకు రావాల్సిన వాటాను కేంద్ర ప్రభుత్వం విడుదల చేసింది. మొత్తంగా రూ.1,78,173 కోట్లు పన్ను వాటాను కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ విడుదల చేసింది. ముందస్తు వాటాగా రూ. 89,086.50 కోట్లతో కలిపి రూ.1,78,173 కోట్లు విడుదల చేసింది. ఇందులో తెలంగాణకు రూ.3,745 కోట్లు, ఆంధ్రప్రదేశ్కు రూ.7,211 కోట్లు విడుదల చేసింది.

# ఉద్యోగులంటే అమిత ప్రాణం

### వారి సంక్షేమానికి వెనక్కి తగ్గని వైనం

### ముంబై దాడుల సందర్భంగా అండగా నిలిచిన రతన్

ముంబై,అక్టోబర్10: ముంబయిలోని తాజ్ హోటల్‌లో 2008లో ఉగ్రదాడి జరిగింది. ఆ సమయంలో రతన్ టాటా చూపించిన ఉదారత ఎంతో గొప్పది. హోటల్ సిబ్బందితోపాటు బాధితులుగా మారిన వారందరికీ అండగా ఉంటానని ఆయన హామీ ఇచ్చారు. దానికి కట్టుబడి ఉన్నారు. వ్యాపార సామ్రాజ్యాన్ని ప్రపంచవ్యాప్తంగా విస్తరించే క్రమంలో ఆయన ఎప్పుడూ భారతీయ విలువలు, సంస్కృతిని విస్మరించలేదు. భారతీయుడిగా గర్వపడుతూ.. ఆధునిక వ్యాపారంలోనూ ప్రపంచంతో పోటీ పడ్డారు. ద్యోగుల పట్ల ఆయన ఎంతో శ్రద్ధ చూపేవారు. సంక్షోభ సమయాల్లో ఉద్యోగుల సంక్షేమం కోసం పాటుపడేవారు. టాటా స్టీల్‌లో కంపెనీలో పనిచేసే ఉద్యోగులు మరణించినప్పుడు వారి కుటుంబ బాధ్యత తీసుకున్నారు.రక్తపోటు స్థాయిలు అకస్మాత్తుగా పడిపోవడం తో మూడు రోజుల క్రితం ముంబైలోని బ్రీచ్‌క్యాండీ ఆస్పత్రిలో చేరిన రతన్ టాటా ఆరోగ్య పరిస్థితి విషమించి.. బుధవారం రాత్రి తుది శ్వాస విడిచారు. తన ఆరోగ్యంపై సోషల్ మీడియాలో ఆందోళన వ్యక్తం కావడంతో.. 'నేను బాగానే ఉన్నా.. ఆందోళన వద్దు' అంటూ ప్రకటన చేసిన మూడు రోజులకే ఆయన కన్నుమూశారు. ఇక వ్యాపార

రంగంతోపాటు దాతృత్వంలో ఆయన సేవలకు గుర్తింపుగా కేంద్రం పలు ప్రతిష్టాత్మక అవార్డులు ప్రదనాం చేసింది. 2000 ఏడాదిలో రతన్ టాటాకు కేంద్రం పద్మభూషణ్, 2008లో పద్మ విభూషణ్‌తో సత్కరించింది. ఇక రతన్ టాటాకు ఇటీవల ప్రతిష్టాత్మక 'పీవీ నర్సింహారావు స్మారక అవార్డు' లభించింది. సామాజిక సంక్షేమం, మానవతా దృక్పథంతో అసాధారణ అంకిత భావం ప్రదర్శించిన వారికి మాజీ ప్రధాని పీవీ నర్సింహారావు పేరిట స్మారక పురస్కారం అందజేస్తారు. ఈ ఏడాది మార్చిలో రతన్ టాటా ఈ పురస్కారాన్ని అందుకున్నారు. రతన్ టాటా.. మహారాష్ట్ర ప్రభుత్వం నుంచి ఉద్యోగరత్న అవార్డును కూడా అందుకున్నారు. గతేడాది ఆగస్టులో మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే, ఉప ముఖ్యమంత్రులు అజిత్ పవార్, దేవేంద్ర ఫడ్నవీస్ రతన్ టాటా నివాసంలో ఉద్యోగ రత్న అవార్డుతో ఆయన్ని సత్కరించారు. మహారాష్ట్ర ప్రభుత్వం తొలిసారిగా 'ఉద్యోగ రత్న' అవార్డును తీసుకువచ్చింది. విశిష్ట వ్యక్తులకు ఇచ్చే మహారాష్ట్ర భూషణ్ అవార్డు మాదిరిగానే రతన్ టాటాను ఉద్యోగ రత్న అవార్డుతో సత్కరించింది. రతన్ టాటా సేవా గుణంలో అత్యున్నతుడు. వేల కోట్ల రూపాయలు విరాళాలు ఇచ్చిన పారిశ్రామికవేత్తల్లో రతన్ టాటా ఒకరు. టాటా ట్రస్టుల కింద వ్యక్తిగత స్థాయిలో రూ.లక్షల విరాళాలు అందించారు. ఆరోగ్య రక్షణ, విద్య, గ్రామీణాభివృద్ధి తదితర రంగాలకు భారీగా విరాళాలు అందించారు. పెంపుడు జంతువుల కోసం రూ.165 కోట్ల వ్యయంతో టాటా ట్రస్ట్స్ స్మాల్ యానిమల్ హాస్పిటల్ నిర్మించారు. 1970లలోనే సేవా కార్యక్రమాలను ప్రారంభించారు. ఆగాఖాన్ హాస్పిటల్, మెడికల్ కాలేజీని ప్రారంభించారు. ఆయన టాటా సన్స్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత సేవా కార్యక్రమాలను మరింత విస్తరించారు. కరోనా మహమ్మారిపై పోరు కోసం రూ.1500 కోట్ల భారి విరాళం ప్రకటించారు

# సాదాసీదా జీవితం రతన్‌టాకే సొంతం

ముంబై,అక్టోబర్10: దేశ చరిత్రలో అక్టోబర్ 9 ఎప్పటికీ గుర్తుండిపోతుంది. ఎందుకంటే వేల కోట్లు, వేల కోట్ల వ్యాపార సామ్రాజ్యాన్ని నిర్వహించిన రతన్ టాటా లోకాన్ని విడిచి వెళ్లిపోయారు. మీకు అవకాశాలు వస్తాయని ఎదురుచూడకండి, మీ స్వంత అవకాశాలను సృష్టించుకోండి అంటూ టాటా గ్రూప్ సామ్రాజ్యాన్ని విస్తరించిన అసామాన్యుడు రతన్ టాటా. రతన్ టాటా ఎలాంటి శ్రమైకజీవుడో తెలియడానికి రతన్ టాటా నోటి నుండి ఈ ఒక్క మాట చాలు. రతన్ టాటా కంపెనీ టాటా మోటార్స్ ప్రపంచంలోనే అత్యంత విలాసవంతమైన కార్లలో ఒకటైన 'జాగ్వార్', 'ల్యాండ్ రోవర్'లను తయారు చేస్తోంది. ప్రపంచంలో ఏ కారునైనా కొనగలిగేంత సంపద అతని వద్ద ఉంది. కానీ ఆయన చివరి రోజుల్లో ఎప్పుడూ నానో కారులో ప్రయాణించారు! కొన్ని రోజుల క్రితం, అతను ఆసుపత్రిలో చేరినట్లు వార్తలు రావడంతో, ప్రజలు అతని మరణంపై ఊహాగానాలు వెల్లువెత్తాయి. అయితే ఆయనే స్వయంగా తన అధికారిక ట్విట్టర్ హ్యాండిల్ ద్వారా ఖండించారు. ఆ తర్వాత అదే నిజమైంది. అనుహ్యంగా ఈ లోకాన్ని విడిచి వెళ్లిపోయారు. దాదాపు 3 దశాబ్దాల పాటు టాటా గ్రూపునకు నేతృత్వం వహించిన రతన్ టాటా తన చివరి క్షణాలను 'బక్తవార్' అనే

ఇంట్లో గడిపారు. ఈ ఇంటిని ఒక్కసారి చూస్తే, ఇందులో ఐశ్వర్యం జాడ కనిపించదు. రతన్ టాటా ఇల్లు ముంబైలోని కొలాబా ప్రాంతంలో ఉంది. 'భక్తవర్' అంటే అదృష్టాన్ని తెచ్చేవాడు. ఇది రతన్ టాటా జీవితాంతం వర్తిస్తుంది. టాటా గ్రూప్‌నకు అధికారంలో ఉన్నప్పుడు, అతను మొత్తం గ్రూపునకు అదృష్టాన్ని తెచ్చే అనేక నిర్ణయాలు తీసుకున్నారు. ఇందులో లండన్ స్టీల్ కంపెనీ 'కోరస్', టీ కంపెనీ 'టెట్లీ'లను కొనుగోలు చేయడం జరిగింది. రతన్ టాటా తన చివరి క్షణాలు గడిపిన 'భక్తవర్' ఇంట్లో అతని ప్రత్యక్ష ప్రభావం కనిపిస్తుంది. ఇల్లు సముద్రానికి ఎదురుగా ఉంటుంది. సరిగ్గా కోలాబా పోస్ట్ ఆఫీస్ ఎదురుగా ఉంది. దీని వైశాల్యం 13,350 చ.అ. ఈ బంగ్లాలో 3 అంతస్తులు, 10–15 కార్లు పార్కింగ్ స్థలం ఉంది. ఈ ఇల్లు చాలా సులభమైన, పరిపూర్ణ డిజైన్‌తో రూపొందించారు. ఇది పూర్తిగా తెల్లగా పెయింట్ చేయడం జరిగింది. ఇంట్లో సూర్యరశ్మి పుష్కలంగా ఉండేలా పెద్ద కిటికీలు ఉపయోగించారు. ఇవి ఇంటి లివింగ్ రూమ్ నుంచి పడకగది వరకు కనిపిస్తాయి. మొత్తంగా చెప్పాలంటూ చాలా సింపుల్ ఇంట్లో చివరి వరకు నివసించారు రతన్ టాటా..

## ఆప్తమిత్రుడు బొప్పన గాంధీ కి ఘన నివాళ్లు అర్పించిన మాజీ ఎంపీ నామ..

### మిత్రుడి బొప్పన గాంధీ పాడే మోసిన మాజీ ఎంపీ నామ..



**ఖమ్మం/తల్లాడ అక్టోబర్ 10 (అక్షరంన్యూస్)**
ఖమ్మం పట్టణానికి చెందిన ప్రముఖ గ్రానైట్‌వ్యాపారి బొప్పన గాంధీ మృతి పట్ల బీఆర్ఎస్ మాజీ లోక్‌సభపక్ష నేత, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు సంతాపం తెలిపారు. చిరకాల మిత్రుడిని కోల్పోవడం బాధాకరమని ఆయన పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా గ్రానైట్ పరిశ్రమ అభివృద్ధిలో గాంధీ చేసిన కృషి మరువలేనిదని, పరిశ్రమను ఉన్నతస్థాయికి తీసుకెళ్లడంలో ఆయన పాత్ర విశేషమని అభినందించారు. కొద్ది రోజుల క్రితం అమెరికాలో మృతి చెందిన బొప్పన గాంధీ భౌతికకాయాన్ని గురువారం నాడు ఖమ్మం నగరంలోని బ్యాంకు కాలనీలోని సృజన అపార్ట్‌మెంట్‌లో ఉన్న వారి నివాసానికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగానామ నాగేశ్వరరావు, నామ సోదరుడు శీతయ్య పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం గాంధీ కుటుంబ సభ్యులను నామ పరామర్శించి, ఆప్తమిత్రుడి పాడే మోసి తమ మధ్య ఉన్న స్నేహ బంధం ఎలాంటిదో చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు, నామ కుటుంబ సభ్యులు, పలువురు రాజకీయ నాయకులు, గ్రానైట్ యజమానులు, బొప్పన గాంధీ శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

## సద్దుల బతుకమ్మ సంబరాల్లో ఎమ్మెల్యే విజయరమణ రావు



**పెద్దపల్లి ప్రతినిధి అక్టోబర్ 10 అక్షరం న్యూస్**
తెలంగాణ రాష్ట్రంలో పూలను పూజించే గొప్ప సంస్కృతి సాంప్రదాయాలు ఎల్లలు దాటుతూ దేశ విదేశాల్లో కూడా పండగను జరుపుకునే సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా పెద్దపల్లి పట్టణంలోని ఎల్లమ్మ గుండమ్మ చెరువు వద్ద స్థానిక మున్సిపల్ చైర్మన్, దాసరి మమతా రెడ్డి కౌన్సిలర్లు మరియు స్థానిక నాయకులతో కలిసి సద్దుల బతుకమ్మ సంబరాల్లో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్, ఆకుల వెంకటేష్ ఎ. ఈ, సతీష్ కుమార్, పట్టణ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## 12న జరిగే పామ్ ఆయిల్ రైతు సదస్సును జయప్రదం చేయాలి..



**ఖమ్మం/ తల్లాడ అక్టోబర్ 10 (అక్షరంన్యూస్)**
ఈనెల 12న అశ్వరావుపేట లో జరిగే పామ్ ఆయిల్ రైతు సదస్సును జయప్రదం చేయాలని రైతు సంఘం నాయకులు కోరారు. గురువారం విలేకరులతో మాట్లాడుతూ అశ్వరావుపేటలో జరిగే పామాయిల్ రైతు సదస్సుకు అనుభవజ్ఞులైన శాస్త్రవేత్తలు హాజరవుతున్నట్లు తెలిపారు. పామాయిల్ సాగుచేసిన రైతులు అధిక సంఖ్యలో హాజరై వారి అనుభవాలను తీసుకోవాలని కోరారు. ఖర్చులు ఆదాయం దిగుబడి, దిగుబడి సుంకం తదితర అంశాల పైన చర్చజరుగుతుందన్నారు. ఇటీవల కేంద్రమంత్రి చౌహన్ హైదరాబాద్ వచ్చినప్పుడు రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్ర మంత్రిని కలిసి పామాయిల్ రైతుల సమస్యలను వివరించినట్లు తెలిపారు. గతంలో ఉన్న దిగుమతి సుంకం కేంద్రమంత్రి 5.5 నుండి 27.5కు పెంచడంతో రైతులకు 14 నుండి 17 వేల ఆదాయం పెరిగిందని గుర్తు చేశారు. రైతులంతా అధిక సంఖ్యలో హాజరై సదస్సులో సమస్యలన్నీ చర్చించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు మేడ ధర్మారావు, మాదినేని లెనిన్ మాదినేని అశోక్ సాయిల్ నాగయ్య వడ్లమూడి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## చెరుకుమల్లి సీతయ్య మృతికి నున్నా నాగేశ్వరరావు నివాళులు.

**ఖమ్మం/ వైరా అక్టోబర్ 10 (అక్షరంన్యూస్)**

ఇటీవల విద్యుద్ఘాతంతో మృతి చెందిన చెరుకుమల్లి సీతయ్య చిత్రపటానికి సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కొణిజర్ల మండలం చిన్న మునగాల గ్రామానికి చెందిన చెరుకుమల్లి సీతయ్య వైరా ఐఎంఎల్ డిపోలో సేల్స్ రిప్రజెంటేటివ్ గా పనిచేస్తూ వైరాలో స్థిరపడ్డారు. సెప్టెంబర్ 28వ తేదీన విద్యుత్ ఘాతానికి గురై మృతి చెందారు. గురువారం దిశ దిన కార్యక్రమం సందర్భంగా సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు తాల్లపల్లి కృష్ణ, వైరా టౌన్, కొణిజర్ల మండలాల కార్యదర్శులు సుంకర సుధాకర్, చెరుకుమల్లి కుటుంబరావు చెరుకుమల్లి సీతయ్య చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. విరితోపాటు వైరా పట్టణ కార్యదర్శివర్గ సభ్యులు చింతనిప్పు చలపతిరావు, పట్టణ కమిటీ సభ్యులు పైడిపల్లి సాంబశివరావు, సంక్రాంతి నర్సయ్య, అనుమోలు రామారావు, గుడిమెట్ల మోహన్ రావు, గొల్లపూడి ప్రకాశరావు, డివైఎఫ్ఐ వైరా డివిజన్ మాజీ కార్యదర్శి వర్మ, పలు రాజకీయ పార్టీల నాయకులు, బంధువులు, స్నేహితులు, తదితరులు నివాళులు అర్పించారు.



# శ్రీ మేరా మా యాడి ఉత్సవ కమిటీ- పండితాపురం ఆధ్వర్యంలో ఘనంగా దసరా ఉత్సవాలు...

### మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్







**ఖమ్మం/తల్లాడ అక్టోబర్ 10 (అక్షరంన్యూస్)**
కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలోని కొత్త కాలనీ సెంటర్ నందుశ్రీ మేరా మాయాడి ఉత్సవ కమిటీ- ఆధ్వర్యంలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవములు గత వారం రోజుల నుండి విశేష పూజలతో, కార్యక్రమంలో నిర్వహించడం జరిగింది. గురువారం దుర్గాష్టమి సందర్భంగా దుర్గాదేవి అవతారంలో ఉన్న అమ్మవారిని స్వయంగా డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ దంపతులు పీటలపై కూర్చుని అమ్మవారికి పూజ కార్యక్రమంలో నిర్వహించారు. తదనంతరం జరిగిన మహా అన్నదాన కార్యక్రమాన్ని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రారంభించారు. అమ్మవారి కృపతో గ్రామాలలో శాంతియుత వాతావరణం నెలకొని, పాడిపంటలు తో, సస్యశ్యామలంగా ఉండాలని, ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఇంత పెద్ద ఎత్తున నిర్వహించిన మేరా మా యాడి ఉత్సవ కమిటీని, అభినందించారు. దాదాపు 25 మంది మాల ధారణ చేసుకొని నియమా నిష్టలతో ఉన్నారు. వారికి అమ్మవారి అండదండలు పుష్కలంగా ఉంటాయని ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎస్ కె ఫతే మహమ్మద్ మండల అధ్యక్షులు గింజల నర్సిరెడ్డి, దమ్మాలపాటి సత్యనారాయణ, , బానోతు నరసింహ నాయక్, మేకపోతుల మహేష్, జక్కంపూడి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు భానోత్ ముత్తయ్య, బానోత్ సీతారాములు, గుగులోతు ఉపేందర్, గుగులోత్ శాంతి , బోడ నాగు, బానోత్ జగపతిబాబు, రాయల నాగ శంకర్, బండి ఉపేందర్ బానోతు చింటూ మరియు ఉత్సవ కమిటీ సభ్యులు ఎల్ హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు భూక్య నాగేంద్రబాబు,బాదావత్ నాగరాజు, బండి లక్ష్మీనర్సు,అంబడిపూడి సత్యం, చల్ల మల్లయ్య, భూక్య రఘు, జి రవి, జి నగేష్, మరియుగిరిజన సంఘం పెద్దలు,భక్తులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## పిడుగుపాటుతో మహిళ మృతి



**నల్గొండ/ అడవిదేవులపల్లి/ అక్టోబర్ 10 /అక్షరం టౌన్ న్యూస్ :**
దామచర్ల మండల పరిధిలోని వీర్లపాలెం గ్రామానికి చెందిన పాతులోతు హనిమీ పిడుగు పడడంతో మృతి చెందారని అడవిదేవులపల్లి ఎస్సై శేఖర్ అన్నారు ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ వీర్లపాలెం గ్రామానికి చెందిన పాతులోతు హన్మి మిగతా ఏడుగురు తో కలిసి అడవిదేవులపల్లి శివారులో గల మిరప తోటలో కలుపు తీయుటకు వెళ్లారు మధ్యాహ్నం ఒకటిన్నర సమయంలో వర్షం పడడంతో వేప చెట్టు కిందికి మిగతా కూలీలతో కలిసి వెళ్లారు చెట్టు కింద కూర్చున్న సమయంలో భారీ శబ్దంతో చెట్టు పై పిడుగు పడడంతో పాతిలోతు హన్మీ అక్కడికక్కడే మృతి చెందారు మిగతా ముగ్గురు తేజావత్ సక్రియ తేజవత్ కళావతి పాతలోతు గూగ వీరు ముగ్గురు స్పృహ కోల్పోవడంతో మిగతా పక్కన ఉన్నవారు భయంతో కేకలు వేయడంతో పక్క పోలం వారు సంఘటన స్థలానికి చేరుకుని బాధితుల బంధువులకు సమాచారం తెలియపరచగా క్షతగాత్రులను మిర్యాలగూడ ఏరియా హాస్పిటల్ కు తరలించడం జరిగింది

## విభిన్న రూపాల్లో బతుకమ్మలు





వెల్గటూర్/జగిత్యాల/అక్షరం న్యూస్:-వెల్గటూర్ మండలకేంద్రంలో రంగురంగుల పూలతో విభిన్న రూపాల్లో అందంగా బతుకమ్మలను పేర్చి ఆడపడుచులందరూ భక్తి శ్రద్ధలతో ఆటపాటలతో సబురంగా బతుకమ్మ పండుగ వేడుకలను జరుపుకున్నారు.




## ఉత్తమ బతుకమ్మలకు లయన్స్ క్లబ్ బహుమతులు..





**ఖమ్మం/వైరా అక్టోబర్ 10 (అక్షరంన్యూస్)**
వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో షిరిడి సాయిబాబా మందిరంలో నిర్వహిస్తున్న బతుకమ్మ ఆటపాట కార్యక్రమం లో భాగంగా బుధవారం ఉత్తమ బతుకమ్మలకు ఐదుగురికి చీరలు మరియు కన్సోలేషన్ బహుమతులు లను శిరిడి సాయి మందిర్ కమిటీ లయన్స్ క్లబ్ సభ్యులు క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు ఐదో వార్డ్ కౌన్సిలర్ మాదినేని సునీత చేతులు మీదుగా అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పట్టే పూల పండగ బతుకమ్మ అని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సెక్రటరీ అబ్బూరి రమేష్ చెరుకూరు శ్రీనివాసరావు మాదినేని ప్రసాద్ చింతోజు నాగేశ్వరరావు రంగా సత్యనారాయణ వజినేపల్లి చక్రవర్తి వై బుచ్చి రామారావు తదితరులు పాల్గొన్నారు.

## సాయి మందిరంలో అన్నదాన కార్యక్రమం



**ఖమ్మం/వైరా అక్టోబర్ 10 (అక్షరంన్యూస్)**
వైరాలోని శిరిడి సాయి మందిరంలో దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కనకదుర్గ అమ్మవారు దుర్గాదేవిగా భక్తులకు దర్శనం ఇచ్చారు. అనంతరం అర్చకులు బ్రహ్మశ్రీ రంగుబట్ల ప్రసాద్ శర్మ అమ్మవారికి కుంకుమ పూజలు గోపూజలు శివునికి అభిషేకం హెూమం భక్తులచే నిర్వహించారు. అనంతరం మందిరంలో అన్నదాన కార్యక్రమాన్ని రాష్ట్ర మాజీ మార్క్ఫెడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్ మందిర్ కమిటీ చైర్మన్ పొడపాటి నాగేశ్వరరావు ఐదో వార్డ్ కౌన్సిలర్ మాదినేని సునీత ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ అన్ని దానాల కంటే అన్నదానం మహా గొప్పదని అన్నం పరబ్రహ్మ స్వరూపం అని అన్నారు. అన్నప్రసాదాన్ని భగవంతుని ప్రసాదంగా భావించి భక్తులు స్వీకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మందిర కోశాధికారి లగడపాటి బోస్ మందిర కమిటీ సభ్యులు మిద్దె చిన్న సుబ్బారావు నల్లమోతు వెంకటేశ్వరరావు తల్లపురెడ్డి గోపాల కృష్ణారెడ్డి మాదినేని దుర్గ ప్రసాద్ చిట్యాల పుల్లయ్య లయన్స్ క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు మోహన్ రెడ్డి కంభంపాటి సత్యనారాయణ ఏలూరి నరసింహారావు రాయల ప్రసాదరావు వై బుచ్చిరామారావు చరణ్ తేజ్ తదితరులు పాల్గొన్నారు.

# గీతా కార్మికుల ప్రాణ రక్షణ కొరకే సేఫ్టీ మోకులు ఎమ్మెల్యే విజయ రమణారావు

**ఓదెల/ పెద్దపల్లి అక్టోబర్ 10(అక్షరం న్యూస్)**

ఓదెల మండలం, రూపు నారాయణపేట గ్రామంలోని గీత కార్మికులకు కాటమయ్య రక్షణ కవచం సేఫ్టీ మోకుల కిట్లతో పాటు గీత కార్మికులకు గుర్తింపు కార్డులను గురువారం రోజున పంపిణీ చేసిన ఎమ్మెల్యే. చింతకుంట విజయరమణ రావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూతెలంగాణ రాష్ట్రంలోని గీత కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో ఎల్లవేళలా అండగా ఉంటుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన అనంతరం పేద ప్రజల అభివృద్ధి కోసం ముఖ్యంగా గీత కార్మికుల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ సర్కార్ కృషి చేస్తుందని పేర్కొన్నారు. అనంతరం

ఎక్సైజ్ సీఐ గుర్నాథ్ రాథోడ్

మాట్లాడుతూ ప్రభుత్వంఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కాటమయ్య రక్షణ కిట్లను సరి అయినటువంటి పద్ధతిలో వాడుకోవాలని దీని ద్వారా గీతా కార్మికులకు ఎలాంటి ప్రణాప్యం జరగకుండా ఉంటుందని కాటమయ్య రక్షణ కిట్ల ద్వారా గీతా కార్మికుల జీవితాలకు ఒక బారోసా అన్నారుఈ కార్యక్రమంలో. ఎక్సైజ్ సీఐ గురునాథ్ రాథోడ్ ఎస్సై సత్యనారాయణ రాజు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రేమ్ సాగర్ రెడ్డి సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి మాజీ సర్పంచ్ అంకం రమేష్ బొంగోని శ్రీనివాస్ గౌడ్ మాజీ మండల పరిషత్ వైస్ చైర్మన్ అంబాల కొమురయ్య తో పాటు గ్రామానికి చెందిన గీత కార్మికులు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# సనా మోటార్స్ ను ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ 'పొదెం'

**భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ అక్టోబర్ 10 /అక్షరం న్యూస్ :**

పట్టణంలోని చర్ల రోడ్డులో ఏర్పాటుచేసిన సుభాని సనా మోటార్స్ మెకానికల్ వర్క్ షాప్ ను తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ శ్రీ పొదెం వీరయ్య గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ వీరయ్య మాట్లాడుతూ... పట్టణ ప్రజలకు అందుబాటులోకి నూతన పరికరాలు తో యంతో అనుభవం వున్న మెకానికల్ వర్క్స్ సంస్థను తీసుకురావడం అభినందనీయమని, అవకాశాన్ని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు... ఈ సందర్భంగా వారితో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతిర్యాల రవికుమార్ , బాల్య , రౌతు నరసింహారావు, ఉపేందర్ ,యూత్ కాంగ్రెస్ సుధీర్ తదితరులు పాల్గొన్నారు.



# మిషన్ భగీరథ జేఏసీ ఆధ్వర్యంలో కార్మికులు ధర్నా...

**మిషన్ భగీరథ పథకంలో పనిచేస్తున్న కార్మికులకు మూడు నెలలు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూవిధులను బహిష్కరించిన..మిషన్ భగీరథ కార్మికులు**





**ఖమ్మం/ వైరా అక్టోబర్ 10 (అక్షరంన్యూస్)**

ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ కేంద్రంలో రిజర్వాయర్ ఆనకట్ట సమీపంలోని మిషన్ భగీరథ పథకం వద్ద కార్మికుల వేతనాలు చెల్లించాలని మిషన్ భగీరథ జేఏసీ ఆధ్వర్యంలో కార్మికులు ధర్నా చేపట్టారు మిషన్ భగీరథ పథకంలో పనిచేస్తున్న కార్మికులకు మూడు నెలలు వేతనాలు చెల్లించాలని హెడ్ వర్క్ వద్ద నీటి సరఫరా బంద్ చేసి మిషన్ భగీరథ కార్మికులు సమ్మెలో పాల్గొన్నారు దీంతో 12 మండలాలకు త్రాగునీటి సరఫరా బంద్ అయింది

ఖమ్మం జిల్లా వ్యాప్తంగా 600 మంది కార్మికులు సమ్మెలో పాల్గొనడంతో త్రాగునీటి కోసం స్థానిక ప్రజలు ఇబ్బందులు గురవుతున్నారు ఈ సందర్భంగా జేఏసీ రాష్ట్ర నాయకులు మద్దెల రవి మాట్లాడుతూ ఎల్ అండ్ టి కంపెనీ లో 600 మంది కార్మికులు పనిచేస్తున్నారని మిషన్ భగీరథ కార్మికులకు మూడు నెలలుగా వేతనాలు చెల్లించకపోవడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు దసరా పండుగ సైతం పస్తులు ఉండే పరిస్థితి ఏర్పడిందని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొని కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ కార్మిక సంఘం నాయకులు రేపాకుల శ్రీనివాస్ ఉబ్బన వేణుబాబు నారాయణ సిఐటియు కార్మిక సంఘం నాయకులు రాంబాబు అమరనేని కృష్ణ, అనుమోలు రామారావు వెంకయ్య కార్మికులు పాల్గొన్నారు.

# కొలువుదీరిన సిరిసిల్ల ఏఎంసి కొత్త పాలకవర్గం



**రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాపర్/ అక్టోబర్ 11 (అక్షరం న్యూస్):**

సిరిసిల్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా వేల్ముల స్వరూప తిరుపతిరెడ్డి వైస్ చైర్మన్ గా నర్సింగం గౌడ్ మరియు డైరెక్టర్లు బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు చేపట్టిన ఏఎంసి పాలకవర్గానికి పలువురు కాంగ్రెస్ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ వెలుముల స్వరూప మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఛైర్మెన్ గా బాధ్యతలను అప్పగించిన కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గం ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు,బీసీ సంక్షేమ శాఖ మంత్రిపొన్నం ప్రభాకర్ గౌడ్ లకు కృతజ్ఞతలు తెలిపారు. మరియు సద్దుల బతుకమ్మ దసరా పండగ సందర్భంగా ప్రజలకు రైతులకు ఏఎంసి పాలకవర్గం శుభాకాంక్షలు తెలిపారు. వరి కోతల సమయం అయినందున వడ్లు మార్కెట్ యార్డ్లకు వస్తున్న క్రమంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకొని రైతుల సమస్యలు పరిష్కరిస్తామని ఛైర్మెన్ తెలిపారు.

# కటికి బాబురావు నివాళులుఅర్పించిన తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు...

**ఖమ్మం/ తల్లాడ అక్టోబర్ 10 (అక్షరంన్యూస్)**

తల్లాడ మండల పరిధిలోని మల్లవరం గ్రామానికి చెందిన కటికి బాబురావు (ప్రైవేట్ సర్వేయర్) ఇటీవల కాలంలో అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసిందే. గురువారం ఆ గ్రామంలో దశదినకర్మ కార్యక్రమం నిర్వహించారు . ఆ కార్యక్రమానికి తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ హాజరై, ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుమారుడు కటికి. శ్రీనివాసరావు కి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులుదగ్గుల రఘుపతి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం మండల అధ్యక్షుడు కటిక కిరణ్ కుమార్, కృష్ణారావు, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.



# అశోక విజయదశమిని ఘనంగా జరుపుకోవాలి





**సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్**

జ్యోతి నగర్, అక్టోబర్ 10 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ : ఈ నెల 12న సామ్రాట్ అశోక విజయదశమిని ప్రజలంతా ఘనంగా జరుపుకోవాలని సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్ గురువారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రజలంతా కల్పితాలు కాకుండా నిజమైన చరిత్రను తెలుసుకోవాలని అన్నారు. అశోక చక్రవర్తి కళింగ యుద్ధం కంటే ముందు రాజ్యకాంక్షతో యుద్ధాలు చేస్తూ రక్తాన్ని ఏరులై పారిస్తూ ఉండేవారన్నారు. కళింగ యుద్ధాన్ని చూసి బౌద్ధ బిక్షువు బోధనతో అర్థ్యాన్ని స్వీకరించారన్నారు. ఆ రోజు నుండి తాను గాని, తన వంశస్థులు గానీ యుద్ధాన్ని నిషేధిస్తున్నట్టు అశోకుడు పేర్కొన్నారన్నారు. శాంతి ద్వారా మాత్రమే ప్రజలు సమానంగా, స్వతంత్రంగా, సంతోషంగా జీవిస్తారని తాను నమ్ముతూ హింసా



విధానాన్ని వదిలేశాడని అశోకుడు చేసిన వాగ్ధానమే విజయదశమి అని, ఈ పండగను వేల సంవత్సరాలుగా మన పూర్వికులు నిర్వహించు కుంటున్నారన్నారు.

శాంతి, స్వాతంత్రము, సమానత్వము అనే ప్రయోజనాల మీద సమాజ నిర్మాణం జరగాలని కోరుకున్నదే ఈ విజయదశమి పండగ అన్నారు. దీన్నే ఆశోక విజయదశమి అని లేదా దమ్మ విజయ దినోత్సవంగా కూడా జరుపుకుంటున్నారన్నారు.

భారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 1956 అక్టోబర్ 14న మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో 6 లక్షల మంది అనుచరులతో కలిసి బౌద్ధ మతాన్ని స్వీకరించారని, తెలిపారు. ఈ సందర్భంగా ప్రతి విజయ దశమికి నాగ్‌పూర్‌లో లక్షల మంది బౌద్ధులు సమావేశమవుతుంటారని తెలిపారు. నిజమైన చరిత్రను తెలుసుకుని మహనీయుల ఆశయాలు ముందుకు తీసుకపోవాలన్నారు

# నూతన ఆర్టివో ఆఫీస్ ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి





**మెదక్ బ్యూరో, నారాయణఖేడ్, అక్టోబర్10(అక్షరం న్యూస్):**

నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణ కేంద్రంలో ఈరోజు తాసిల్దార్ గ్రౌండ్ పక్కన నూతన ఆర్టివో కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి.. అనంతరం ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ... నారాయణఖేడ్ నియోజకవర్గానికి ఆర్టివో కార్యాలయం వచ్చినందుకు ప్రజలకు ఎంతగానో మేలు జరుగుతుంది... జహీరాబాద్ వెళ్లాలంటే ఎంతగానో ప్రజలకు ఇబ్బంది కలుగుతుండే ఇప్పుడు అలా కాకుండా వారానికి రెండుసార్లు మన నారాయణఖేడ్ ఆర్టివో కార్యాలయంలో రిజిస్ట్రేషన్లు కానీ డ్రైవింగ్ లైసెన్స్ సేవలను ఇక్కడే ఉపయోగించుకోవచ్చు అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు డిప్యూటీ కమిషనర్ మరియు జహీరాబాద్ ఆర్టీవో, ఆర్టీవో కార్యాలయ సిబ్బందులు మరియు నారాయణఖేడ్ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్, షెట్కార్, మున్సిపల్ వాయిస్ ఛైర్మెన్ శంకర్ సెట్, వివేకానంద,రాజేష్,హనుమా%శీ%డ్లు, మాజీద్, నర్సింలు, సద్దాం, రామకృష్ణ, కౌన్సిలర్లు,మరియు తహేర్ మండల నాయకులు,అశోక్ రెడ్డి పిఎసిఎస్ చైర్మన్, మార్డి నరసింహారెడ్డి సిడిసి మాజీ చైర్మన్, శివ రాథోడ్ తెలంగాణ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు, శ్రీకాంత్, సర్దార్, మొహీనుద్దీన్, షాదులు చిస్థి,అమృత్, తదితరులు పాల్గొన్నారు.

# దుర్గా దేవికి ప్రత్యేక పూజలు చేసిన మట్టా దయానంద్..అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన.. మాట్టా

**ఖమ్మం/తల్లాడ అక్టోబర్ 10 (అక్షరంన్యూస్)**

తల్లాడ మండల పరిధిలోని రంగం బంజర గ్రామంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం గ్రామస్తుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులుడాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ పాల్గొని దుర్గాదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ , బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దగ్గుల రఘుపతి రెడ్డి , లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు ధర్మసోత్ దశరధ్ నాయక్, పగడాల లచ్చిరెడ్డి , శ్రీనివాస్ రావు , గ్రామ ప్రజలు, భక్తబృందం తదితరులు పాల్గొన్నారు.



# బతుకమ్మ పాటలతో హెూరెత్తిన రామగుండం పారిశ్రామిక ప్రాంతం





జ్యోతి నగర్ అక్టోబర్ 10 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ సద్దుల బతుకమ్మ ను పురస్కరించుకొని గురువారం రాత్రి రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో మహిళలు వీధి వీధినా వాడవాడనా బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. రాత్రి 7 గంటల నుచి తంగేడు పూలతో పేర్చిన బతుకమ్మలను అలంకరించి బతుకమ్మలు ఆడారు. ఒక్కోచోట వందలాది మంది మహిళలు బతుకమ్మలు పాటలు పాడుతూ ఆటలాడారు. ఎన్టిపిసి టౌన్షిప్ లో ఏర్పాటు బతుకమ్మ వద్ద దీప్తి మహిళా సమితి అధ్యక్షురాలు డాక్టర్ చిన్మయి దస్ బతుకమ్మ సంబరాలు ప్రారంభించారు. టౌన్షిప్ లోని వేలాది మది మహిళలు పాల్గొన్నారు. దుర్గా నగర్ లో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ బతుకమ్మ ఆటలు ప్రారంభి ంచారు. డీజే పాటలతో మహిళలు ఆడుతూ పాడుతూ నృత్యాలు చేస్తూ సద్దుల బతుకమ్మను ఘనంగా సాగనంపారు.

# బీజేఎంసీ ఏడవ వార్డ్ లో పారిశుద్ధ్య సిబ్బందికి అండగా ఉంటాం

**- కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్**

రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / అక్టోబర్ 10/ అక్షరం న్యూస్ : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఏడవ డివిజన్‌లో పారిశుద్ధ్య కార్మికులు ఎలాంటి ఇబ్బందులు చర్యలు తీసుకుంటామని కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్ అన్నారు. ఏడవ డివిజన్ పారిశుధ్య కార్మికులకు, వాటర్ లైన్ మెన్ కార్మికులకు, జవాన్ కు దసరా పండుగ సందర్భంగా నిత్యావసర సామాగ్రితో పాటు బట్టలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పారిశుద్ధ్య కార్మికులు నిరంతరం ప్రజల కోసం రోడ్లపైనే ఉండి పని చేస్తుంటారన్నారు. ఎలాంటి కష్టం వచ్చినా తమ విధుల్లో మాత్రం నిర్లక్ష్యం వహించరని వివరించారు. ఈ మేరకు వారికి అండగా ఉంటామన్నారు.



# రోడ్డు, డ్రైన్ నిర్మాణ పనులు నాణ్యతతో పూర్తి చేయాలి...

**రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు రఘునాథపాలెం మండలంలోని పలు గ్రామాలలో పర్యటించి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల..**





**ఖమ్మం /తల్లాడ అక్టోబర్ 10 (అక్షరంన్యూస్)**

గ్రామాలలో చేపట్టిన రోడ్డు, డ్రైన్ నిర్మాణ పనులు నాణ్యతతో త్వరగా పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అధికారులను ఆదేశించారు.గురువారం మంత్రి, అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ తో కలిసి రఘునాథపాలెం మండలంలో పలు గ్రామాలలో పర్యటించి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. రఘునాథపాలెం మండలంలో మంత్రి పర్యటించి ఎం.జి.ఎన్.ఆర్.ఈ.జి.ఎస్. నిధులు అంచనా విలువ రూ. 51.50 లక్షలతో వి.వి. పాలెంలో చేపట్టిన అంతర్గత (14) సి.సి. రోడ్డు నిర్మాణ పనులకు, రూ. 68 లక్షలతో చింతగుర్తి గ్రామంలో చేపట్టిన (13 ) సి.సి. రోడ్డు, డ్రైన్ నిర్మాణ పనులకు, రూ. 45 లక్షల 50 వేలతో గణేశ్వరంలో చేపట్టిన (24) సి.సి. రోడ్డు, డ్రైన్ నిర్మాణ పనులకు, రూ. 12 లక్షలతో చెరువు కొమ్ము తండాలో చేపట్టిన (5) సి.సి. రోడ్డు నిర్మాణ పనులకు, రూ. 20 లక్షలతో వేపకుంట్లలో చేపట్టిన (3 ) సి.సి. రోడ్డు, డ్రైన్ నిర్మాణ పనులకు శంఖుస్థాపనలు చేసారు.ఈ సందర్భంగా లిమంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ,లి వివిపాలేం గ్రామంలో ఐడిసి కార్పోరేషన్ క్రింద ప్రాజెక్టు లో ట్రాన్స్ ఫార్మర్ త్వరితగతిన ఏర్పాటు చేయాలని సూచించారు. మిషన్ భగీరథ త్రాగు నీటి సరఫరా సమస్యల వివరాలను తెలుసుకున్న మంత్రి వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. చింతగుర్తి గ్రామంలో ఉన్న విద్యుత్ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, అవసరమైన మేర విద్యుత్ స్తంభాలకు ప్రతిపాదనలు సమర్పించాలని మంత్రి విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ ను ఆదేశించారు. గ్రామంలో నూతన ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని రెవెన్యూ అధికారులకు సూచించారు. చెరువులకు సర్వే నిర్వహించి ఆక్రమణలకు గురికాకుండా ట్రెంచ్ ఏర్పాటు చేయాలని, చెరువు కొమ్ము గ్రామంలో పాత పైప్ లైన్ కు మరమ్మతు చేయించాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు జరుపుకోవాలని గంగమ్మ గుడిలోకి గౌరమ్మ చేరింది







**ఓదెల/ పెద్దపల్లి అక్టోబర్ 10(అక్షరం న్యూస్)**

ఓదెల మండలంలోని 22 గ్రామాలలోగురువారం ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ సంబరాల వేడుకలు అంబరాన్నంటాయి. ప్రతీ ఇల్లు పూలవనంగా మారింది. తీరొక్కపూలతో కుటుంబ సభ్యులంతా బతుకమ్మను పేర్చడంలో నిమగ్నమయ్యారు. అనంతరం సాయంత్రం వేళలో వివిధ కూడలిలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహిస్తూ బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో.. బంగారు బతుకమ్మ ఉయ్యాలో అంటూ మహిళలు ఆటపాటలతో డిజె సౌండ్లతో హొరెత్తించారు. యువతులు, చిన్నారులు కోలాటాలతో పుట్ట మీద కృష్ణయ్య పుంజూతమాడే అనే పాట తో ఆడిపాడారు చాలా ఉత్సాహంతో ఆనంద ఉత్సవాల మధ్య బతుకమ్మ సంబరాలను జరుపుకున్న మహిళలు అనంతరం. వివిధ చెరువులు, అలాశయాల్లో బతుకమ్మను నిమజ్జనం చేసి, వెల్లరా గౌరమ్మ మళ్లీ రావమ్మా అంటూ వీడ్కోలు పలికారు. అనంతరం మహిళలు వాయినాలు ఇచ్చి పుచ్చుకున్నారు. ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమైన వేడుకలు సద్దుల బతుకమ్మతో ముగిశాయి. వివిధ గ్రామాల్లో స్థానిక పంచాయతీ కార్యదర్శులు మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా అన్ని చర్యలు తీసుకున్నారు అదేవిధంగా ప్రతి బతుకమ్మ ఆడే పరిసర ప్రాంతాలను స్థానిక ఎస్సై జి అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు

## వైద్య విద్యను అభ్యసించేందుకు పానెం శ్రీహర్షిత కు ఆర్థిక సాయం..



**ఖమ్మం/వైరా అక్టోబర్ 10 (అక్షరంన్యూస్)**

వైరా మున్సిపాలిటీ పరిధిలోని దిద్దేపూడి గ్రామానికి చెందిన పానెం శ్రీహర్షితకు వైద్య విద్యను అభ్యసించడానికి సీటు రావడం జరిగింది, కానీ హర్షిత చిన్నతనంలోనే తల్లిదండ్రులను కోల్పోవడం వలన తాత అయిన కొనకంచి జోజి, ప్రకాశమ్మ దగ్గర మనవరాలను పెంచడం జరిగింది నిరుపేద కుటుంబంమైన ఉన్నదాంట్లోనే మనవరాలను చదివించగా పానెం శ్రీహర్షితకు ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కాలేజీలో సీటు వచ్చింది కళాశాల హాస్టల్ ఫీజుతో పాటు ఇతర ఖర్చుల నిమిత్తం నగదు లేక ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న వైరా పట్టణ చెందిన లిక్రీ :శే శ్రీమతి అయిలూరి లక్ష్మి జ్ఞాపకార్థం వారి కుమార్తె శీలం కిరన్మయి పది వేలు %ఖూూ% అయి లూరి జగన్మోహన్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు .వైరా పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు దార్న రాజశేఖర్ అధ్వర్యంలో వైద్య విద్యార్థి పానెం శ్రీహర్షితను శాలువాతో సత్కరించి అనంతరం లిబొర్రా యూత్ సభ్యులులి దాతృత్వంతో ఇచ్చిన 22,500/- మొత్తం కలిపి 32,500 అందించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మార్క్ ఫైడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, వైరా మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, టీపీసీసీ కార్యదర్శి కట్ల రంగారావు, మండల కాంగ్రెస్ అధ్యక్షుల శీలం వెంకట నర్సిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మిట్టపల్లి నాగి, పొదిల హరినాథ్ మత్స్యకార సహకార సొసైటీ అధ్యక్షులు ఎస్కే రహీం ,నాళ్ళ రమేష్, ఊరుకొండ శీను, జాలాది రామకృష్ణ, ముత్యాల కోటి, నంద్రు నాగరాజు, వీరంశెట్టి సీతారాములు, గుగులోత్ వెంకట్, మోరు శ్రీకాంత్, గరిడేపల్లి సాయి కిరణ్, దంతాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## దిశా ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ అక్టోబర్ 10/ అక్షరం న్యూస్ :**

దిశా ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక ఏఎంసీ కాలనీలో బతుకమ్మ సంబరాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షురాలు పూజల లక్ష్మీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర పెద్ద పండుగ అయిన బతుకమ్మ ఉత్సవాలను ప్రతి సంవత్సరం దిశా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నామని అన్నారు. సమాజంలో ఆడపిల్లలు స్వేచ్ఛగా ఎదగాలన్న లక్ష్యంతో రాష్ట్రవ్యాప్తంగా బతుకమ్మ సంబరాలను నిర్వహించడం మానవైతిగా వస్తుందని ఆమె స్పష్టం చేశారు. దిశా ప్రొడక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళలకు రక్షణ కోసం అనేక రకాల కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని గుర్తు చేశారు. జాతీయ అధ్యక్ష కార్యదర్శుల ఆదేశానుసారం దిశా ఆధ్వర్యంలో భవిష్యత్తులో మరిన్ని సాంస్కృతికి సంప్రదాయ కార్యక్రమాలు నిర్వహిస్తామని పూజల లక్ష్మీ హామీ ఇచ్చారు. అనంతరం బతుకమ్మ ఆటపాటలతో వేడుకలు నిర్వహించగా బాగా పేర్చిన బతుకమ్మలకు బహుమతులను ప్రధానం చేశారు

## మాదక ద్రవ్యాలను నిర్మూలిద్దాం..... ఆడపిల్లలను స్వేచ్ఛగా ఎదగనిద్దాం..

### పట్టణ ఎస్సై విజయలక్ష్మి ఐద్వా ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు...



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ అక్టోబర్ 10 /అక్షరం న్యూస్ : గంజాయి వంటి మత్తు పదార్థాలను నిర్మూలించి ఆడపిల్లలను సమాజంలో స్వేచ్ఛగా ఎదగనివ్వాలని భద్రాచలం పట్టణ ఎస్సై విజయలక్ష్మి కోరారు. గురువారం అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా ఒకటో వార్డు కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ సంబరాల కార్యక్రమానికి పట్టణ ఎస్ఐ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. దేశంలో ప్రతి ఆడపిల్ల విద్యను అభ్యసించినప్పుడే సంపూర్ణ అక్షరాస్యత సాధ్యమవుతుందని ఆమె అన్నారు. యువత మత్తు పదార్థాలకు బానిసలుగా మారి కుటుంబాలను విచ్చినం చేసుకోవటమే కాక ఆడపిల్లలపై అగత్యాలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆడపిల్లల రక్షణ కొరకు అనేక చట్టాలు రూపొందించబడ్డాయిఅని వాటిని సద్వినియోగం చేసుకొని ఆడపిల్లలు స్వేచ్ఛగా జీవించాలని కోరారు.

**రాష్ట్ర మహాసభల జయప్రతాని కోరుతూ బతుకమ్మ సంబరాలు**

**డి సీతలక్ష్మి ఐద్వా జిల్లా అధ్యక్షురాలు**

ఈనెల 20 21వ తారీకులలో కొత్తగూడెం పట్టణంలో జరగనున్న రాష్ట్ర మహాసభల విజయవంతం కోరుతూ భద్రాచలం పట్టణ వ్యాప్తంగా బతుకమ్మ సంబరాలను నిర్వహిస్తున్నామని జిల్లా అధ్యక్షురాలు డి సీతాలక్ష్మి అన్నారు. ఆడపిల్లను పుట్టనిద్దాం, చదవనిద్ధం, ఎదగనిద్దాం, అనే నినాదంతో గత పది సంవత్సరాలుగా ఐద్వా ఆధ్వర్యంలో బతుకమ్మ ఉత్సవాల నిర్వహిస్తున్నామని గుర్తు చేశారు. కొత్తగూడెంలో జరిగే రాష్ట్ర మహాసభలలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటాల రూపొందించుకోబోతున్నామని ఆమె తెలిపారు. రోజురోజుకి పెరిగిపోతున్న నిత్యవసర ధరలతో సామాన్యుడు ఇంటిలో దసరా పండుగ వాతావరణ కనబడటం లేదని సీతా లక్ష్మి ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం బతుకమ్మ పేరు ఇచ్చిన మహిళలకు పట్టణ ఎస్సై విజయలక్ష్మి చేతుల మీదుగా బహుమతులు ప్రధాన చేయగా స్థానిక యువతులతో కలిసి పట్టణ ఎస్సై విజయలక్ష్మి ఆడి పాడి యువతులను ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమానికి ఐదవ పట్టణ కమిటీ సభ్యురాలు సుధా అధ్యక్షత వహించగా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు నాదెండ్ల లీలావతి ఏ జై గౌతమి మచ్చా రమాదేవి జిల్లా కమిటీ సభ్యులు జీవనజ్యోతి సుబ్బలక్ష్మి నాగ లక్ష్మి స్థానిక ఐద్వా సభ్యులు కుమారి గంగ భవాని సంధ్య తదితరులు పాల్గొన్నారు సిఐటియు నాయకులు ఎంబి నర్సారెడ్డి గడ్డం స్వామి బండారు శరత్ బాబు ఎర్రంశెట్టి వెంకట రామారావు పారిల్లి సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## మంగలిగుట్ట, తిమ్మంపేట ఆదివాసి రైతులకు పోడు పట్టాలు పంపిణీ



**తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం పోరాట ఫలితమే జిల్లా అధ్యక్షులు గౌరీ నాగేశ్వరరావు**

భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ అక్టోబర్ 10/ అక్షరం న్యూస్ : ఐటిడిఏ అధికారులు ములకలపల్లి మండలం మంగలిగుట్ట, తిమ్మంపేట గ్రామాలకు చెందిన ఆదివాసి రైతులకు పోడు భూములకు పట్టాలు పంపిణీ చేయడం జరిగింది తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు గౌరి నాగేశ్వరరావు మాట్లాడుతూ తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం పోరాటం ఫలితం ఫలించింది 91 ఆదివాసి రైతుల కుటుంబాలకు 291 ఎకరాలు పోడు భూములకు పట్టాలు పంపిణీ ఐటిడిఏ పిఓ పంపిణీ చేయడం జరిగిందని అనేక సందర్భంలో ఆందోళన పోరాటాలు చేయడం జరిగిందని ఆయన అన్నారు పిఓ కి ప్రత్యేకించి ధన్యవాదాలు తెలియజేశారు, అదేవిధంగా అదే భూములకు త్రీఫేస్ కరెంటు సౌకర్యం కూడా కల్పించాలని ఈ సందర్భంగా కోరారు కార్యక్రమంలో పాల్గొన్నవారు మాజీ సర్పంచ్ గౌరి లక్ష్మి, కాకర్ల సుధాకర్, శోభన్ బాబు, వాడే కల ,గణప సుమక్క పెనుబల్లి బల్లి ప్రసాద్, సమ్మక్క ఇంకా తదితరులు పాల్గొన్నారు

## దివికేగిన దిగ్గజ పారిశ్రామిక వేత్త కి ఘన నివాళి.

భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ అక్టోబర్ 10/ అక్షరం న్యూస్ : విలువల తో కూడిన వ్యాపారవేత్త గా దేశం మొత్తం అభిమానించే పద్మవిభూషణ్ శ్రీ రతన్ టాటా మృతి పట్ల, జేడీ ఫౌండేషన్ భద్రాచలం ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు.. ఈ సందర్భంగా స్థానిక అంబెద్కర్ సెంటర్ నందు, జేడీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీ రతన్ టాటా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, ఈ కార్యక్రమంలో జేడీ ఫౌండేషన్ చైర్మన్ శ్రీ జేడీ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ భారతదేశం ఒక లెజెండ్ ని కోల్పోయింది అని వారి పవిత్ర ఆత్మ కి శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు. ఫౌండేషన్ కన్వీనర్ మురళీ మోహన్ మాట్లాడుతూ దేశానికి రతన్ టాటా చేసిన సేవలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు శ్రీమతి హన్సి, కడాలి నాగరాజు, యూసుఫ్. మియా, భద్రాచలం ప్రముఖులు శ్రీ ముని కేశవరావు, అకోజు సునీల్,కోల రాజు, విశ్వనాథం, అయినాల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సభ్యులు 2 నిమిషాలు మౌనం పాటించి నివాళులు అర్పించారు.



## 4వ వార్డులో హైమాస్ట్ లైట్ల ప్రారంభం

**చొప్పదండి /కరీంనగర్,అక్టోబర్ 10(అక్షరం న్యూస్ )**

చొప్పదండి మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డు పరిధిలో ప్రజల సౌకర్యార్థం హైమాస్ లైట్లను ప్రారంభించారు.బతుకమ్మ పండుగను పురస్కరించుకుని పట్టణంలోని 4వ వార్డు పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లను ప్రారంభించారు. కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ సహకారం తో ఈ హైమాస్ట్ లైట్లను ఏర్పాటు చేసారు.

ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, బీజేపీ పట్టణ అధ్యక్షుడు బత్తిని ప్రశాంత్, నాయకులు గుండేటి శివశంకర్, మంచికట్ల మల్లేష్, తాడూరి శివ, చల్ల అనుష్, జిట్ట కుమార్, వడ్లూరి సుధాకర్, జాగిరి సాయి గణేష్ వార్డు ప్రజలు మెరుగు ఓదేలు, గుర్రం ఆనంద రెడ్డి, ఎన్న%శీ% మునిందర్, ఇప్పనపెల్లి రాజేశం, బద్దం రాంరెడ్డి, అరుకాల లక్ష్మీనారాయణ, మామిడాల రమేష్, కోమాకుల శంకరయ్య, దూస స్వామి, అనుపురం లింగయ్య, దండె రాజయ్య, ఆడిగొప్పుల రాము, తుమ్మ సంపత్, బుచ్చయ్య, సత్యం తదితరులు పాల్గొన్నారు.



## బతుకమ్మ సంబరాలు డేగ కన్నుతో పర్యవేక్షణ

- అమ్మాయిల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవు
- ఏసిపి గజ్జి కృష్ణ



పెద్దపల్లి ప్రతినిధి సెప్టెంబర్ 10 అక్షరం న్యూస్

సద్దుల బతుకమ్మతో పాటు దసరా వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ కోరారు. పెద్దపల్లి ఏసీపీ కార్యాలయంలో ఏసిపి గజ్జి కృష్ణ మీడియా సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా ప్రజలు సద్దుల బతుకమ్మ దసరా ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రామగుండం సిపి శ్రీనివాస్ ఆదేశాల మేరకు పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. సద్దుల బతుకమ్మ వేడుకలు జరిగే ప్రదేశంలో పోలీసులు మఫ్టీలో ఉంటారని స్త్రీల పట్ల అనుచితంగా ప్రవర్తిస్తే కఠినంగా వ్యవహరిస్తామని పేర్కొన్నారు. దసరా వేడుకల రోజు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డ్రోన్ కెమెరాలతో పర్యవేక్షణ చేస్తామని వెల్లడించారు మద్యం సేవించి వాహనాలు నడపవద్దని స్పెషల్ డ్రైవ్ ఏర్పాటు చేశామని అన్నారు కార్యక్రమంలో సీఐ ప్రవీణ్ కుమార్, ఎస్సై లక్ష్మణ్ రావు పాల్గొన్నారు.

## రాజ్యసభ సభ్యుడిగా ఎంపికైన అభిషేక్ సింఘ్వీ అభినందించిన ఎమ్మెల్యే



జ్యోతి నగర్ అక్టోబర్ 10 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికైన అభిషేక్ సింగ్వి ని హైదరాబాదులో సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇటీవల ఎన్నికైన అభిషేక్ సింగ్వి ఎన్నిక కావడం పట్ల లిపెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు%డ% రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో , ఐటీ శాఖ మంత్రివర్యులు దుద్దిల శ్రీధర్ బాబు పొన్నం ప్రభాకర్ , ప్రభుత్వ సలహాదారులు హఅర్కర వేణుగోపాల్ రావు , తదితర ఎమ్మెల్యేలు సింగ్వి ని కలిసి అభినందించారు.

## సింగరేణి కంపెనీ స్థాయి షటిల్ బ్యాట్మింటన్ పోటీలలో సత్తా చాటిన స్టాఫ్ నర్స్ కుసుమ



జ్యోతి నగర్ అక్టోబర్ 9 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

సింగరేణి కంపెనీ స్థాయి షటిల్ బ్యాట్మింటన్ పోటీలు ఈనెల 8 నుంచి రామగుండం.2 ఏరియా లో నిర్వహించగా,ఈ పోటీలలో పాల్గొన్న

ఏరియా హాస్పిటల్ స్టాఫ్ నర్స్ కుసుమ స్వరూప తన సత్తా చాటి సింగిల్స్ విభాగంలో విన్నర్ గా నిలువటమే కాకా ఆర్.జి.2 ఏరియా ఓ.సి.పి 3 క్రీడాకారిణి దొంగ దీప్తి తో కలిసి డబుల్స్ విభాగంలో కూడా విజేతలుగా నిలిచింది. సౌత్ ఈస్ట్రాన్ కోల్ ఫీల్డ్స్,బిలాస్ పూర్ లో జరిగే కోల్ ఇండియా స్థాయి పోటీలకు ఇద్దరు ఎన్నికయ్యారు..ఈ సందర్భంగా పలువురు రెండు విభాగాలలో మొదటి స్థానం సాధించిన స్వరూపను వ్యక్తిగతంగా అభినందిస్తూ యువ క్రీడాకారిని ప్రోత్సహిస్తూ ఆమెతో తో జట్టు కట్టి మొదటి ప్రయత్నంలోనే విజేతగా నిలుపడం గర్వించదగ్గ విషయమన్నారు..ఈ సందర్భాన్ని పురస్కరించుకుని హాస్పిటల్ స్టాఫ్,మరియు క్రీడాకారులు స్వరూపను,దీప్తికి అభినందనలు తెలిపారు.. కాగా కుసుమ స్వరూప క్రీడలలో ప్రతిభ కనపరుస్తునందుకు ఇటీవల నల్ల వజ్రం కీర్తి పురస్కారాన్ని అందుకోవడం విశేషం.







## నందమూరి బాలకృష్ణ అన్ స్టాపెబుల్ షూటింగ్ లో పాల్గొన్న అభిమానులు

**యువరత్న పబ్లిక్ వెల్ఫేర్ సొసైటి అధ్యక్షుడు జనగామ తిరుపతి**

జ్యోతి నగర్ అక్టోబర్ 10, పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ : నటసింహ నందమూరి బాలకృష్ణ గారి వ్యాఖ్యానం తో నిర్మాత అల్లు అరవింద్ ఆహా ఓ టీ టీ ప్లాట్ ఫామ్ లో వస్తున్న అన్ స్టాపెబుల్ విత్ ఎన్ బి కె సీజన్ 4 కార్యక్రమం య్నొక్క షూటింగ్ బుధవారం హైదరాబాద్ అన్నపూర్ణ స్టూడియో లో జరిగింది అని యువరత్న పబ్లిక్ వెల్ఫేర్ సొసైటి అధ్యక్షుడు జనగామ తిరుపతి తెలిపారు. దీనికి ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి నటసింహం నందమూరి బాలకృష్ణ అభిమానులు పాల్గొన్నారు అని అన్నారు. ఈరోజు జరిగిన షూటింగ్ లో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ వారి తల్లి గారు కూతురు కొడుకుతో సహా పాల్గొన్నారు అని తెలిపారు. ఎంతో ఉల్లాసంగా ఆహ్లాదంగా జరిగిన ఈ కార్యక్రమం ఆధ్యాంతం బాలకృష్ణ ఎనిర్జిటిక్ గా కనిపిస్తూ అభిమానులను అలరించారు. బాలయ్య బాబు అడిగిన ప్రశ్నలకు అల్లు అర్జున్ తనదైన స్టైల్ లో సమాధానం చెప్పు కార్యక్రమాన్ని రక్తి కట్టించారు అని అన్నారు. త్వరలో ఆహా ఓ టీ టీ లో ప్రసారం అయ్యే ఈకార్యక్రమం అన్ని వర్గాల ప్రేక్షకులను అలరిస్తుంది అని అన్నారు. అనంతరం అభిమానులను ప్రతిఒక్కరిని నటసింహ నందమూరి బాలకృష్ణ పలకరించి ఫోటోలు దిగి వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకుని సమాజానికి ఉపయోగా పడే కార్యక్రమాలు అభిమానులు చేయాలి అని పిలుపు ఇచ్చారు. ప్రతి ఒక్కరు ఇతరులకు ఆదర్శవంతంగా ఉండాలి అని అభిమానులను ఉద్దేశించి నటసింహం నందమూరి బాలకృష్ణ అన్నారు. చిత్రపరిశ్రమలో అడుగుపెట్టి 50 వసంతాలు పూర్తి అయినా మరిన్ని గొప్ప చిత్రాలు తెస్తాను అని అన్నారు. ఈకార్యక్రమంలో నందమూరి బాలకృష్ణ ఫ్యాన్స్ జిల్లా అధ్యక్షుడు ఒంటెల కామేశ్వర రెడ్డి, యువరత్న పబ్లిక్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు జనగామ తిరుపతి, నందమూరి అభిమాన సంగం నాయకులు ఎస్ రాజేశం, కె అశోక్ కుమార్, సతీష్ కుమార్ గౌడ్, క్రిష్ణ, సాగర్, సిరిసిల్ల మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్...!





**రాజన్న సిరిసిల్ల జిల్లా పర్యటన కు రావాల్సిందిగా వినతి.**

రాజన్న సిరిసిల్ల /వేములవాడ, అక్టోబర్ - 10 (అక్షరం న్యూస్):

తెలంగాణ ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి ని గురువారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ జూబ్లీహిల్స్ లోని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది..ఈ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలో,వేములవాడ రాజన్న ఆలయ పరిధిలో పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనలు,ప్రారంభోత్సవాలకు,రావలసిందిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కోరారు.. దీనిపై సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి త్వరలోనే జిల్లాలో పర్యటిస్తానని తెలిపారు..

యారన్ డిపో ఏర్పాటు చేయాలని దాదాపు 30 సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న మరమగ్గాల కార్మికుల కల నెరవేస్తూ వేములవాడ కేంద్రంగా రాజన్న సిరిసిల్ల జిల్లాకు యారన్ డిపో మంజూరు చేస్తూ 50 కోట్ల నిధులు మంజూరు చేయడం పట్ల ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు..అలాగే గత కొన్ని సంవత్సరాలుగా వారి సంక్షేమం కోసం గల్ఫ్ కార్మికులు ఎదురుచూస్తున్న వాటిని నెరవేరుస్తూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం జీవో మంజూరు చేయడం పట్ల, గల్ఫ్ లో మరణించిన కార్మికులకు ఎక్సగ్రెసియా విధి విధానాలు విడుదల చేయడం పట్ల గల్ఫ్ కార్మికులు పక్షాన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు..

## ఎల్బీనగర్ లో శరన్నవరాత్రి అన్న ప్రసాద వితరణ

జ్యోతి నగర్ అక్టోబర్ 10 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

స్థానిక ఎల్బీనగర్ 32 డివిజన్లో ఉన్న పాత సిపిఐ ఆఫీస్ ప్రాంగణంలో శ్రీ సీతారామచంద్ర స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మూడవసారి నిర్వహిస్తున్న శ్రీ దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాల కార్యక్రమంలో భాగంగా అమ్మవారు శ్రీ సరస్వతి మాత అవతారాన్ని పురస్కరించుకొని దాతల సహకారంతో అన్న ప్రసాద వితరణ ( అన్నదానం ) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సహకరించిన దాతలకు శ్రీ సీతారామచంద్ర స్వచ్ఛంద సేవ సంస్థ వారు సంస్థ యొక్క జ్ఞాపికాలను 32 డివిజన్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు మెట్టం ఉదయరాజ్ చేతుల మీదుగా దాతలకు అందజేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో శ్రీ సీతారామచంద్ర స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు మాతంగి శివరాజ్ మిట్టపల్లి అశోక్ చందా చంద్రమోహన్ చంద్రశేఖర్ తిప్పని సంపత్ చంద్ర స్వామి తదితరులు పాల్గొన్నారు



## సింగరేణిలో రాజకీయ జోక్యం లేకుండా చూడాలి..

- 11 న కాకుండా దసరా తర్వాతనే కార్మికులకు ఉత్పత్తిపై వివరించాలి
- ఏఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్




జ్యోతి నగర్ అక్టోబర్ 9 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్


సింగరేణిలో రాజకీయ జోక్యం లేకుండా స్వయం ప్రతిపత్తిగా ఉండే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ సూచించారు. గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని స్థానిక ఏఐటీయూసీ కొమురయ్య భవన్లో ఏఐటీయూసీ బ్రాంచ్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రాజ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. సింగరేణిలో ఏ నిర్ణయం తీసుకున్న స్వతంత్రంగా నిర్ణయం తీసుకునే విధంగా రాజకీయ జోక్యం లేకుండా స్వేచ్ఛగా ఉండే విధంగా చూడాలని అన్నారు. గత ప్రభుత్వంలో సింగరేణిలో రాజకీయ జోక్యం ఎక్కువైందని ప్రస్తుత ప్రభుత్వంలో అలాంటిది జరగకుండా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ఈనెల 11న యాజమాన్యం ప్రభుత్వం కార్మికులకు ఉత్పత్తి ఉత్పాదకలపై అన్ని మైన్స్ డిపార్ట్మెంట్లలో నిర్వహించ కార్యక్రమం దసరా తర్వాత నిర్వహిస్తే బాగుంటుందని ఆయన సూచించారు. దసరా సందర్భంగా కార్మికుల హాజరు శాతం తగ్గుతుందని దానివల్ల కార్మికులకు అనుకున్న స్థాయిలో రీచ్ కాదని అన్నారు. ఈ కార్యక్రమం లో కార్మికుల కుటుంబాలకు భోజనాలు ఏర్పాటు చేయడం అనేది సరికాదని కార్మికులకు ఎప్పటికీ గుర్తుండే విధంగా గిఫ్టులు, స్వీట్ బాక్స్ ఇస్తే బాగుంటుందని సూచించారు.11 న జరిగే కార్యక్రమం దసరా పండుగ తర్వాత ఏర్పాటు చేయాలని యజమాన్యాని, ప్రభుత్వాన్ని రాజ్ కుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ వైస్ ప్రెసిడెంట్ మతాంగి రామ్ చెందర్, అసిస్టెంట్ బ్రాంచి సెక్రటరీ గురుజపెల్లి సుధాకర్ రెడ్డి, హైమత్, అస్లాం తదితరులు పాల్గొన్నారు.

## మహాగౌరీ అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిన శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారు...!



రాజన్న సిరిసిల్ల /వేములవాడ, అక్టోబర్ - 10 (అక్షరం న్యూస్):

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో జరుగుతున్న శ్రీ దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శ్రీ రాజరాజేశ్వరి దేవి అమ్మవారు మహాగౌరీ అవతార అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం స్థానాచార్యులు అప్పాల బీమా శంకర్ శర్మ ఆధ్వర్యంలో శ్రీ స్వామివారికి మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, పరివార దేవతార్చనలు, శ్రీ రాజరాజేశ్వరి దేవి అమ్మవారికి చతుషష్ఠి పూజలు నిర్వహించారు. నాగిరెడ్డి మండపంలో గాయత్రి జపం, చండీ హెూమం, గాయత్రి హవనాన్ని వేదమంత్రాలతో నిర్వహించారు. శ్రీ రాజరాజేశ్వరి దేవి అమ్మవారి వద్ద దుర్గాష్టమి సందర్భంగా శ్రీ చండీ కలశ ప్రతిష్ట, చండీ హవన కార్యక్రమాలు జరిగాయి. రాత్రి మహిషాసుర మర్ధిని అమ్మవారికి మహా పూజ జరిగాయి.



## జోనల్ స్థాయి పోలీస్ డ్యూటీ మీట్లో పతకాలు సాధించిన పోలీస్ అధికారులు, సిబ్బంది

**అధికారులు, సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ : రోహిత్ రాజు**



భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ అక్టోబర్.10/ అక్షరం న్యూస్

రాష్ట్ర స్థాయి డ్యూటీ మీట్ లో కూడా పతాకాలు సాధించాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆకాంక్షించారు. పోలీస్ డ్యూటీ మీట్లో భాగంగా ఈ నెల 3,4 తారీఖుల్లో జోనల్ స్థాయి పోటీలు వరంగల్ లో నిర్వహించడం జరిగింది. భద్రాద్రి జోన్లో గల నాలుగు జిల్లాలైన వరంగల్, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబబాద్ జిల్లాల నుండి వివిధ విభాగాలలో పోటీలకు పోలీస్ అధికారులు మరియు సిబ్బంది హాజరయ్యారు. ఇట్టి పోటీల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 22 పతకాలు సాధించి జోనల్ స్థాయిలో రెండవ స్థానంలో నిలిచింది. 07 బంగారు పతకాలు, 07 వెండి పతకాలు మరియు 08 కాంస్య పతకాలు సాధించి జిల్లాకు చెందిన పోలీసు అధికారులు మరియు సిబ్బంది జిల్లాను రెండో స్థానంలో నిలిచే విధంగా కృషి చేశారు. ఈ నెల 8వ తేదీన పోటీలకు సంభందించి ఫలితాలను విడుదల చేసి విజయం సాధించిన అధికారులు మరియు సిబ్బందికి వరంగల్ సీపి అంబర్ కిషోర్ ఝా  మెడల్స్ ను అందజేశారు. జోనల్ స్థాయి పోటీల్లో పతకాలు సాధించిన అధికారులు మరియు సిబ్బందిని జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ రోహిత్ రాజు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ  మాట్లాడుతూ పోలీస్ శాఖలో నిర్వహించే విధులు పట్ల తమ సామర్థ్యాన్ని పెంచుకునేందుకు మరియు తమ ప్రతిభను చూపేందుకు ప్రతి యేటా జోనల్ స్థాయి రాష్ట్రస్థాయి మరియు జాతీయస్థాయి పోలీస్ డ్యూటీ మీట్ పోటీలను నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ తెలిపారు. ఈ నెల 13వ తేదీ నుండి హైదరాబాదులో జరగబోయే రాష్ట్రస్థాయి డ్యూటీ మీట్ పోటీల్లో కూడా అత్యుత్తమ ప్రతిభను కనబరిచి జిల్లాకు ఎక్కువ పతకాలు సాధించేలా కృషి చేయాలని సూచించారు. వీరందరికీ ప్రోత్సాహం అందించి ఈ పోటీలకు మన జిల్లా నుండి నోడల్ అధికారిగా వ్యవహరించిన డిసిఆర్బి డిఎస్పి మల్లయ్యస్వామి మరియు కో–ఆర్డినేటర్స్ గా వ్యవహరించిన క్లూస్ టీమ్ ఇన్స్పెక్టర్ అశోక్ కుమార్, ఐటి కోర్ ఇన్స్పెక్టర్ నాగరాజు రెడ్డి, అశ్వాపురం ఇన్స్పెక్టర్ అశోక్ రెడ్డి లను కూడా ప్రత్యేకంగా ఎస్పీ అభినందించారు.

## క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ ప్రకారం ఆసుపత్రుల అనుమతులు తప్పనిసరి

**చుంచుపల్లి మండలంలోని పలు ప్రైవేటు ఆసుపత్రులను తనిఖీలు నిర్వహించిన డిఎం.హెచ్.ఓ డా. భాస్కర్ నాయక్**



భద్రాద్రి జిల్లా/ చుంచుపల్లి/ అక్టోబర్.10 అక్షరం న్యూస్ బీ క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ ప్రకారం ప్రయివేటు ఆసుపత్రులకు అన్ని రకాల ప్రభుత్వ అనుమతులు ఉండాలనీ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ భాస్కర్ నాయక్ సూచించారు. గురువారం కొత్తగూడెం పట్టణ చుంచుపల్లి మండలంలోని పలు ప్రైవేట్ ఆస్పత్రులను అకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈసందర్భగా ఆయన ఆసుపత్రులలో సౌకర్యాలను పరిశీలించి, ఆసుపత్రులలో విధులు నిర్వర్తిస్తున్న సిబ్బంది యొక్క విద్యార్హతలు పరిశించి పలు సూచనలు చేశారు. ఆసుపత్రిలో నిర్వహిస్తున్న సేవలు తదితర అంశాలపై క్షుణ్ణంగా పరిశిలన చేసి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అనుమతులు లేనిదే వైద్యం చేయరాదని, ఆసుపత్రులకు వచ్చే రోగుల వద్ద అధిక ఫీజులు వసూలు చేస్తే చట్ట ప్రకారం చర్యలు తప్పవని, అన్ని రకాల అనుమతులు తప్పని సరిగా తీసుకోవాలని సూచించారు. ఆయన వెంట ప్రోగ్రాం అధికారి డాక్టర్ మధువరన్, డిప్యూటీ డెమో ఫైజ్ మొహియుద్దీన్,  మరియు పాయం శ్రీనివాస్ తదిరులు ఉన్నారు.

## రఘునాథపల్లి మండలానికి జనగామ మార్కెట్ కమిటీలో నలుగురికి చోటు






జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్), అక్టోబరు 10: జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా జనగామ మండలం శామీర్పేటకు చెందిన బనుక శివరాజ్ యాదవ్ ను వైస్ చైర్మన్ గా లింగాలఘణపురం మండలానికి చెందిన కొల్లూరి నర్సింహులును నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న విషయం విదితమే.. జనగామ వ్యవసాయమార్కెట్ కమిటీలో డైరెక్టర్లుగా మండలంలోని నలుగురికి స్థానం కల్పిం చారు. మండల కేంద్రానికి చెందిన సీనియర్ నాయకుడు మహ్మద్ బాషుమియాతో పాటు ఖిలాషాపూర్ కు చెందిన గాదె రమేష్. కోమల్లకు చెందిన బంద కుమార్, కుర్చపల్లికి చెందిన తోటకూరి రమేష్ ప్రాధాన్యత కల్పించారు. మండలం నుండి నలుగురిని వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లుగా నియమించడం పట్ల మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు, దసరా పండుగకు నూతన కమిటీని ప్రకటించడంతో కార్యకర్తల్లో నూతన ఉత్సవ నూతన ఉత్తేజం నెలకొంది

## పీ హెచ్ సీ ల్లో బయోమెట్రిక్ పరికరాలు ఏర్పాటు చేస్తాం...!




**హన్మాజీపేట పీహెచ్ సీని ఆకస్మిక తనిఖీలో సందీప్ కుమార్ ఝా.**

రాజన్న సిరిసిల్ల /వేములవాడ, అక్టోబర్ - 10 (అక్షరం న్యూస్):

జిల్లా లోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యులు, సిబ్బంది హాజరు కోసం బయోమెట్రిక్ పరికరాలు ఏర్పాటు చేయిస్తానని సందీప్ కుమార్ ఝా తెలిపారు. వేములవాడ రూరల్ మండలం హన్మాజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని (పీ హెచ్ సీ)ని కలెక్టర్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఓపీ, సిబ్బంది హాజరు, రక్త పరీక్షల రిజిస్టర్ ను పరిశీలించారు. అనంతరం ఇన్ పేషెంట్, ఔట్ పేషెంట్ వార్డ్, మందులు అందించే గది, ల్యాబ్, ఆసుపత్రి ఆవరణను చూశారు. రోజు ఓపీ ఎంత వస్తుంది? డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా తదితర కేసుల పై ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. దవాఖాన వైద్యులు, సిబ్బంది ప్రతి రోజూ సమయ పాలన పాటించాలని సూచించారు. అందుబాటులో ఉండి.. రోగులకు సేవలు అందించాలని ఆదేశించారు. సీజనల్ వ్యాధులు, పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలని వివరించారు. జిల్లా కలెక్టర్ వెంట వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మానసిక ఆరోగ్యంతోనే వితం ప్రశాంతం

**ప్రపంచ మానసిక ఆరోగ్య దినం సందర్భంగా సిబ్బందికి అవగాహన కల్పించిన డిఎం.హెచ్.ఓ డా: భాస్కర్ నాయక్**



భద్రాద్రి జిల్లా /పాల్వంచ/ అక్టోబర్.10/ అక్షరం కలెక్టరేట్ న్యూస్‌బీ మానసిక ఆరోగ్యం తోనే వితం ప్రశాంతంగా ఉంటుందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ భాస్కర్ నాయక్ పేర్కొన్నారు. గురువారం ప్రపంచ మానసిక ఆరోగ్య దినం సందర్భంగా ఈ రోజు వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో వైద్య సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎల్ భాస్కర్ నాయక్ మాట్లాడుతూ మానసిక ఆరోగ్యం అంటే మనసుకు సంబంధించిన ఆరోగ్యమని, ఇది మన ఆలోచనలు, భావాలు , ప్రవర్తనలకు సంబంధించినదని, మానసిక ఆరోగ్యం మంచిదైతే మనం జీవితాన్ని సమర్థవంతంగా ఎదుర్కోగలమని,మానసికంగా ఆరోగ్యంగా ఉండాలంటే మంచి జీవనశైలి, నియమిత వ్యాయామం మంచి సంబంధాలను నిర్మించడం ఒత్తిడిని తగ్గించుకోవడం ధ్యానం మరియు యోగాసనాలను నిత్యం అలవర్చుకోవాలని,మానసిక వ్యాధిగ్రస్తులను గుర్తించే క్రమంలో ఆరోగ్య శాఖ ప్రత్యేక సర్వే నిర్వహించిందని, పి హెచ్ సి, సిహెచ్ సిలో వైద్య సేవలు అందిస్తూ మెరుగైన వైద్యం కోసం జిల్లా కేంద్ర ఆసుపత్రులలో మానసిక హెల్త్ క్లినిక్ రిఫరల్ చేస్తారని, ఈ ఏడాది ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా పని ప్రదేశాల్లో మానసిక ఆరోగ్యానికి ప్రాధాన్యం పేరిట దినోత్సవం జరపాలని డబ్ల్యూహెచ్ఓ నిర్ణయించిందని, రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా 14416 హెల్ప్ లైన్ ద్వారా బాధితులకు సేవలను అందిస్తారని, ఎవరైనా ఫోన్ చేసి సాయం పొందవచ్చునని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్సిడి డిప్యూటీ డిఎం.హెచ్.ఓ డా.సుకృత, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ వి మధువరన్ ,డాక్టర్ బాలాజీ నాయక్, డాక్టర్ స్పందన, డాక్టర్ కళ్యాణ్,డిప్యూటీ డెమో ఫైజ్ మోహిఉద్దీన్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం ఎమ్మెల్యే విజ్జన



ఓదెల/ పెద్దపల్లి అక్టోబర్ 10(అక్షరం న్యూస్) ఓదెల మండలంలోని పొత్కపల్లి నుండి రూప్ నారాయణపేట వయా గొల్లపల్లె మీదుగా చానకొండ నుండి కరీంనగర్ వెళ్లే బస్సును ప్రారంభించిన ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేకు ఘనంగా స్వాగతం పలికి శాలలతో సన్మానించారు ఈ సందర్భంగా నూతనంగా గ్రామానికి వచ్చిన బస్సుకు అలంకరణ చేసి పసును ప్రారంభించి అందులో ప్రయాణించి చానకొండ వరకు వచ్చారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూప్రయాణికుల సౌకర్యార్థం బస్సు సేవలను ప్రారంభించామని

కరీంనగర్ నుండి ప్రారంభమై ఓదెల మండలంలో రూపునారాయణపేట, గొల్లపల్లి  శానగొండ, పాత్కపల్లి గ్రామాల మీదుగా సుల్తానాబాద్, జమ్మికుంట వరకు బస్సు రవాణా సదుపాయాన్ని కల్పిస్తూ ప్రజలకు ఎంతో సౌకర్యవంతం చేయడం సంతోషంగా ఉందని

రాష్ట్రంలో ఉన్న మహిళలందరికీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కల్పించడం రేవంత్ సర్కార్ తోనే సాధ్యమైందని ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. రూపునారాయణపేట, గొల్లపల్లి గ్రామాల ప్రజలు బస్సు సౌకర్యం లేదని ప్రజలు నా దృష్టికి తీసుకురాగా హుజురాబాద్ డిపో మేనేజర్ తో మాట్లాడి జమ్మికుంట గుంపుల మీదుగా ఇందుర్తి, బయమ్మపల్లి, శానగొండ, గొల్లపల్లి, రూపునారాయణపేట మీదుగా పాత్కపల్లి, మడక కనగర్తి మీదుగా సుల్తానాబాద్, కరీంనగర్ బస్టాండుకు చేరుకుంటుందన్నారు. బస్సు సౌకర్యాన్ని గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. దసరా తర్వాత రూపునారాయణపేట, బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేసుకోని రెండు సంవత్సరాలలోనే బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తి చేసుకుంటామని తెలిపారు. రూపునారాయణపేట, గొల్లపల్లి మధ్యలో ఉన్న రైల్వే ట్రాక్ పై ఫ్లైఓవర్ నిర్మాణానికి అధికారులు సర్వే నిర్వహించారని త్వరలోనే ఫ్లైఓవర్ పనులు ప్రారంభం అవుతుందన్నారు. మారుమూల గ్రామాల్లోని ఉన్న ప్రజలందరికీ రవాణా సౌకర్యం సులభతరం చేయడానికి అన్ని విధాలుగా కృషి చేస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుమారుడు చింతకుంట గోపికృష్ణ ఓదెల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ప్రేమ్ సాగర్ రెడ్డి మరియు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి. మాజీ సర్పంచ్ అంకం రమేష్ మాజీ మండల పరిషత్ వైస్ చైర్మన్ అంబాల కొమరయ్య సింగిల్ విండో డైరెక్టర్ బోంగోని శ్రీనివాస్ గౌడ్ మాజీ ఎంపిటిసి రాగిడి రవీందర్ రెడ్డి పొత్కపల్లి మాజీ ఉపసర్పంచ్ వంగ శ్రీనివాస్ రెడ్డి రజనీకాంత్ మరియు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు మరియు పలు గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# కనకదుర్గమ్మ దేవి దయతో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలి

**గొల్లగూడెం 16వ వార్డులో నవరాత్రులలో ముఖ్యఅతిథిగా హాజరైన 3వ పట్టణ సి.ఐ: శివప్రసాద్**



భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ అక్టోబర్.10/ అక్షరం న్యూస్‌బీ కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డు న్యూ గొల్లగూడెం యూత్ ఆధ్వర్యంలో కనకదుర్గమ్మ దేవి శరన్నవరాత్రుల్లో భాగంగా 7వ రోజు కౌన్సిలర్ మాచర్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో అన్నదాన ప్రసాద కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 3వ పట్టణ పోలీస్ స్టేషన్ సిఐ శివప్రసాద్ , ఎస్సై పురుషోత్తం, రామలింగారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ నవరాత్రులు కనకదుర్గమ్మ దేవిని ఎంతో నియమ నిష్ఠలతో అమ్మవారిని పూజా కార్యక్రమాలు నిర్వహించి, తొమ్మిది రోజులు ఒక్కొక్క అలంకారణతో పూజా కార్యక్రమాలు నిర్వహించి, అన్నదాన కార్యక్రమం నిర్వహించడం ఎంతో సంతోషాన్నిస్తుందని, అలాగే మన వార్డు ప్రజలు ఆ కనకదుర్గమ్మ దయవల్ల సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో చల్లగా ఉండాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ కౌన్సిలర్ మాచర్ల శ్రీనివాస్, పవన్ సాయి, సర్వేశ్వరరావు, కన్నీ సౌరబ్, సాత్విక్, హేమంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మను పేర్చిన ఎంపీ డా. కడియం కావ్య

**ఆడపడుచులకు సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు**



జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) అక్టోబర్ 10:

బతుకమ్మ.. ఓ సంబురం.. సంతోషం... తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక.... సగటు తెలంగాణ ఆడపడుచుకు ఇంతకంటే పెద్ద పండగ ఏదీ లేదు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా పూలను దేవతగా కొలిచే అరుదైన పండుగ. తీరొక్క పూలను తెచ్చి.. అందంగా పేర్చి.. బతుకమ్మ.. బతుకమ్మ ఉయ్యాలో.. బంగారు బతుకమ్మ ఉయ్యాలో.. అంటూ ఆటపాటలతో భక్తి శ్రద్ధలతో ప్రకృతిని, పూలను పూజించే గొప్ప పండుగని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య అన్నారు,

బతుకమ్మ పండుగలో చివరి రోజు సద్దుల బతుకమ్మ సందర్భంగా వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య స్వయంగా బతుకమ్మ ను పేర్చారు. తెలంగాణ ఆడపడుచులందరికి సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. ప్రతీ ఒక్కరూ సంతోషకరమైన వాతావరణంలో పండుగ జరుపుకోవాలని, ప్రజలందరూ సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షించారు

# రతన్ టాటా లాంటి గొప్ప దేశభక్తుడిని కోల్పోయాం టీపీసీసీ సభ్యులు : నాగా సీతారాములు

**పాల్వంచ పట్టణ అధ్యక్షులు నూకల రంగారావు ఆధ్వర్యంలో రతన్ టాటాకు నివాళులు**



భద్రాద్రి జిల్లా/ పాల్వంచ/ అక్టోబర్.10/ అక్షరం న్యూస్ బీపాల్వంచ పట్టణ కాంగ్రెస్ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు నూకల రంగారావు ఆధ్వర్యంలో రతన్ టాటా కు నివాళి కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు. ముందుగా నూకల రంగారావుతో కలిసి రతన్ టాటా చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు డబ్బు సంపాదనే పరమావధిగా కార్పొరేట్ కంపెనీలు ముందుకు వెళుతున్న సమయంలో తన ఆదాయంలో దాదాపు 60 శాతం సామాజిక సేవలకు ఖర్చు చేసిన గొప్ప దేశభక్తుడు, వ్యాపార దిగ్గజం రతన్ టాటా అని, ఆయన మృతి దేశానికి తీరని లోటని, మన కోసం మనం బ్రతికితే సాధారణ మనుషులమవుతామని, నలుగురి అభ్యున్నత్తి కోసం, సాటివారి బాగోగుల కోసం ఆలోచిస్తే అందరికి స్ఫూర్తిగా నిలుస్తామంటూ చిన్న వ్యాపార సంస్థలకు, చిన్న చిన్న పరిశ్రమలు పెట్టిన యువకుల వ్యాపారాల్లో పెట్టుబడి పెట్టి వారికి అండగా నిలిచిన రతన్ టాటా భౌతికంగా మనకు దూరమైన ఆయన నెలకొల్పిన ట్రస్ట్ ద్వారా చేసే సామాజిక సేవల రూపంలో మన మద్యే ఉంటారని, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు కొమర్రాజు విజయ్, పాల్వంచ మండల బిసిసెల్ అధ్యక్షులు కట్టా సోమయ్య, అప్పారావు, నాగేశ్వరరావు, తెలంగాణ ఉద్యమకారుడు ఇజ్జిగాని రవిగౌడ్, ఎస్టీ సెల్ నాయకులు రాములు నాయక్, ఉస్సేన్ నాయిక్, లాలు నాయక్, యువజన కాంగ్రెస్ నాయకులు వీరమళ్ళ గణేష్, సురేష్, ఎన్. ఎస్.యుఐ నాయకులు భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బతుకమ్మ పండుగ సంబరాలు...





వెల్గటూర్ /జగిత్యాల/అక్షరం న్యూస్:–

అక్టోబరు నెలలో తెలంగాణ ప్రజలకు పండుగలలో ముఖ్యమైన పండుగ ఒకటి 'బతుకమ్మ పండుగ', మరియొకటి దసరా (విజయ దశమి). అయితే బతుకమ్మ పండుగ మాత్రం, తెలంగాణకు మాత్రమేతెలంగాణ సాంస్కృతిక ప్రతీక ప్రత్యేకమయిన పండుగ.రంగు రంగుల పూలను త్రికోణాకారంలో పేర్చి అలంకరించిన బతుకమ్మల చుట్టూ చప్పట్లు చరుస్తూ వలయంగా తిరుగుతూ బతుకమ్మ పాటలు పాడతారు. బొడ్డెమ్మతో మొదలు ఎంగిలిపువ్వ బతుకమ్మ, సద్దుల బతుకమ్మ.. ఇలా దేని ప్రత్యేకత దానిదే.. తొమ్మిది రోజుల పాటు కొనసాగే బతుకమ్మలను బావిలో లేదా నీటి ప్రవాహంలో నిమజ్జనం చేస్తారు. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అని సాగే ఈ పాటల్లో మహిళలు తమ కష్ట సుఖాలు, ప్రేమ, స్నేహం, బంధుత్వం, ఆప్యాయతలు, భక్తి, భయం, తెలంగాణ రాష్ట్రం వచ్చాక ఈ పండుగ ఎంతో ప్రాచుర్యంలోకి వచ్చిన గత వెయ్యి ఏళ్లుగా బతుకమ్మను ఇక్కడి ప్రజలు తమ ఇంటి దేవతగా పూజిస్తున్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక ఈ బతుకమ్మ పండుగ. తెలంగాణ నేలపై బతుకమ్మ పండుగను శతాబ్దాలుగా జరుపుకుంటున్నారు. ఈ సాంప్రదాయం ఎలా మొదలైందో చెప్పడానికి ఎన్నో కథలు ప్రచారంలో ఉన్నాయి. నవాబులు, భూస్వాముల పెత్తందారీ తనంలో నలిగిపోతున్న తెలంగాణ గ్రామీణ సమాజంలో మహిళల బతుకులు దుర్భరంగా ఉండేవి. వారి అకృత్యాలకు నలిగిపోయిన వారిని, తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకున్నవారిని తలచుకొని తోటి మహిళలు విచారించేవారు. వారికి ప్రతీకగా పూలను పేర్చి బతుకవమ్మా లేదా బతుకు అమ్మా అంటూ దీవిస్తూ పాటలు పాడేవారు. "బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో" పాటల వెనుక ఉండే మర్మం ఇదే.ఈ పండుగ వర్షాకాలపు చివరిలో, శీతాకాలపు తొలి రోజులలో వస్తుంది. అప్పటికే వర్షాలతో చెరువులన్నీ మంచి నీటితో నిండి ఉంటాయి. రకరకాల పువ్వులు రంగు రంగులలో ఆరుబయలలో పూసి ఉంటాయి. వీటిలో గునుగు పూలు, తంగేడు పూలు బాగా ఎక్కువగా పూస్తాయి. బంతి, చేమంతి, నంది వర్ధనం లాంటి పూలకు కూడా ఇదే సమయం. తెలంగాణ ఆడపడుచులు ప్రకృతి సౌందర్యాన్ని అద్భుతమయిన రంగురంగుల పువ్వులతో కీర్తిస్తూ బతుకమ్మ పండుగను జరుపుకుంటారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తరుణంలో బతుకమ్మ ఖండాంతరాలు దాటి ప్రాధాన్యత మరింతగా పెరిగిపోయింది.ఉమ్మడి వెల్గటూర్ ఎండపల్లిమండలాల్లో మహిళలు బతుకమ్మ పండుగ వేడుకలను వైభవంగా జరుపుకున్నారు. చిన్నా పెద్దలు బతుకమ్మ పాటలకు నృత్యాలు చేశారు.మరోవైపు బతుకమ్మ సంబరాలును ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అటు ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మన్ కుమార్ పర్యవేక్షణలో అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

# గోదావరిఖని నెహ్రూ స్టేడియంలో దసరా వేడుకలు ఘనంగా జరుపుకుందాం... ఎమ్మెల్యే మక్కాన్





జ్యోతి నగర్ అక్టోబర్ 10 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఈ ఏడు విజయ దశమి సంధర్భంగా ఉత్సవాలు బ్రహ్మాండంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని రామగుండం శాసన సభ్యులు ఎం ఎస్ . రాజ్ ఠాకూర్ ఆదేశించారు. రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో గురువారం నిర్వహించిన దసరా ఉత్సవాల సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడుతూ నగరంలో జరిగే ఉత్సవాల నిర్వహణలో స్థానికంగా ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలు , విభాగాల అధికారులు భాగస్వాములు కావాలని అన్నారు. సింగరేణి సౌజన్యంతో జవహర్ లాల్ నెహ్రూ స్టేడియం లో అక్టోబర్ 12 వ తేదీ సాయంత్రం 4.00 గంటలకు నిర్వహించే ఉత్సవాలలో ప్రజలను ఆహ్లాద పరిచేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని అన్నారు. బతుకమ్మ , దసరా ఉత్సవాలకు సంబందించి ఎన్ టి పి సి సంస్థ రూ 25.00 లక్షలు కేటాయించడం హర్షణీయమని అన్నారు. ఆర్ ఎఫ్ సి ఎల్ సంస్థ కూడా ఉత్సవాల నిర్వహణలో పాలు పంచుకునేందుకు ముందుకు రావాలని అన్నారు. ఉత్సవాల నిర్వహణలో ఆయా సంస్థలు చేయవలసిన ఏర్పాట్లు ఇక ముందు కూడా ఆనవాయితీ గా కొనసాగాలని అన్నారు. రామ్ లీలా తో పాటు ప్రజలకు పూర్తి స్థాయి వినోదం అందించే సాంస్కృతిక ప్రదర్శన లు నిర్వహించాలని అన్నారు. లేజర్ షో , ఫుడ్ స్టాల్స్ , ఆట యంత్రాలు కూడా ఏర్పాటు చేయాలని అన్నారు. అవసరమైన పక్షంలో తక్షణ వైద్య సహాయం అందించేందుకు వైద్యులు , ఔషధాలు , అంబులెన్స్ స్టేడియం లో అందుబాటులో ఉండాలని అన్నారు. అగ్ని మాపక యంత్రాలు కూడా స్టేడియం లో సిద్దంగా ఇందాలని అన్నారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ సిబ్బంది జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ప్రదర్శన తిలకించడానికి విచ్చేసే ప్రజల సౌకర్యార్థం త్రాగు నీరు ఏర్పాటు చేయాలని అన్నారు. దసరా ఉత్సవాలను ఎక్కువ సంఖ్యలో ప్రజలు వీక్షించేందుకు అందరికీ తెలిసేలా విస్తృత ప్రచారం నిర్వహించాలని అన్నారు. దసరా రోజున కుటుంబ సభ్యులతో సహా స్టేడియం కు విచ్చేసి ఉత్సాహంగా గడపాలనిఆయన కోరారు. ఈ సమావేశంలో రామగుండం నగర మేయర్ బంగి అనిల్ కుమార్ , కార్పొరేటర్లు మహంకాళి స్వామి , బొంతల రాజేష్ , ఎ సి పి రమేష్ , నర్సయ్య , సింగరేణి ఆర్ జి వన్ జనరల్ మేనేజర్ లలిత్ కుమార్ , ఎన్ టి పి సి అధికారి సూర్య నారాయణ , ట్రాన్స్ కో ఎ డి ఇ శ్రీనివాస్ , ఆర్ ఎఫ్ సి ఎల్ అధికారి వంశీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సద్దుల బతుకమ్మ.. ఆడి పాడి అలరించిన మహిళలు..



ఖమ్మం /తల్లాడ అక్టోబర్ 10 (అక్షరంన్యూస్)

సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతిరూపం ప్రకృతి పండుగ బతుకమ్మ అని మహిళలు అన్నారు. తొమ్మిది వ రోజు సాయంత్రం ఖమ్మం మున్నేరు వద్ద ఘనంగా నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో నరిమానులు కలిసిమెలిసి ఆడిరు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తొమ్మిదిరోజులపాటు గౌరమ్మను కొలుచుకొంటూ బతుకమ్మలు పేర్చి ఆడుతూపాడుతూ మహిళలు సంబురంగా నిర్వహించుకునే గొప్ప పండుగ అని అన్నారు. బతుకమ్మ వేడుకల్లో జిల్లాలోని వివిధవర్గాల మహిళలంతా కలిసికట్టుగా పాల్గొన్నారు.

# శ్రీ కోట మైసమ్మ తల్లి ఆలయం నందు అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించిన తల్లాడ మండల ఆర్యవైశ్య అధ్యక్షుడు నంబురి మోహన్ రావు



ఖమ్మం/తల్లాడ అక్టోబర్ 10 (అక్షరంన్యూస్)

దేవి శరన్నవరాత్రి ల సందర్భంగా గురువారం తల్లాడ పట్టణంలోని శ్రీ కోట మైసమ్మ తల్లి ఆలయం నందుఅన్నదానం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.అన్నదాన కార్యక్రమాన్ని తల్లాడ మండల ఆర్యవైశ్య అధ్యక్షుడు నంబురి మోహన్ రావు ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో సతీష్ అయ్య, అనుమోల కృష్ణారావు, దగ్గుల శ్రీనివాస్ రెడ్డి,కేతేపల్లి భాస్కరరావు, కోటగిరి ప్రవీణ్, భూమా శ్రీనివాసరావు,మిట్టపల్లి కృష్ణ,పసుమర్తి కృష్ణారావు, వేమిశెట్టి దిలీప్, దేవాలయం చైర్మన్ లగడపాటి నెహ్రు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా సద్దుల బతుకమ్మసంబురాలు





- ఘనంగా ముగిసిన బతుకమ్మ వేడుకలు
- కృత్రిమ కుంటలో బతుకమ్మలు నిమజ్జనం

జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) అక్టోబరు 10: తొమ్మిది రోజుల పాటు ఆటా.. పాటల తో సాగిన బతుకమ్మ వేడుకలు గురువారం సద్దుల (బతుకమ్మ )పర్వంతో ముగిశాయి. మండలంలో ఆనందోత్సహాల మధ్య మహిళలు బతుకమ్మ సంబరాలను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో సద్దుల బతుకమ్మ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ రాజేందర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి కవిత ఆధ్వర్యంలో రంగు రంగుల విద్యుత్తు దీపాలను ఏర్పాటు చేశారు. బతుకమ్మలను నిమజ్జనం చేసేందుకు గ్రామ పంచాయతీ ఆధ్వర్య%శీ%లో ఉన్నత పాఠశాల ఆవరణలోనే ఏర్పాటటు చేసిన కృత్రిమ కుంట పట్ల మహిళలు ఆనందం వ్యక్తం చేశారు. మండలంలోని ఖిలాషాపూర్, కంచనపల్లి, కోమల్ల, గోవర్ధనగిరి, నిడిగొండ, అశ్వరావు పల్లి, ఇబ్రహీంపురం, కుర్చపల్లి, తదితర గ్రామాలలో ఇంటింటి సద్దుల జాతర ఊరంతా మైదానమైంది. మండలంలోని కంచనపల్లి గ్రామంలో రంగోజు ఈశ్వరయ్య ఇంటికి స్నేహపూర్వకంగా వచ్చిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కాకినాడకు చెందిన దివ్య, హేమ కుటుంబ సభ్యులతో వచ్చి బతుకమ్మ ఆటపాటలలో పాల్గొన్నారు. మండల కేంద్రంలో వర్షం కొద్ది సేపు ఆటంకం కలిగించడంతో సద్దుల బతుకమ్మ. ఆటపాటలు ఆలస్యంగా ప్రారంభమైనప్పటికీ సుమారు రెండు గంటల పాటు మహిళలు బతుకమ్మ ఆటను ఉత్సహం గా ఆమె అనంతరం బతుకమ్మలను కృత్రిమ కుంటలో నిమజ్జనం చేసి... మా తల్లి బతుకమ్మ పోయి రావమ్మా.. అంటూ వీడ్కోలు పలికారు. అవాంఛనీయ సంఘటనలు జరుగకుండ పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## శ్రీ కోట మైసమ్మ తల్లి జాతర నేపథ్యంలో12 వ తేదీ నుండి ట్రాఫిక్ మళ్ళింపు..

ఖమ్మం/తల్లాడ అక్టోబర్ 10 (అక్షరంన్యూస్)

శ్రీ కోట మైసమ్మ తల్లి జాతర నేపథ్యంలో ఈ నెల 12 వ తేదీ నుండి ట్రాఫిక్ మళ్ళింపు వుంటుందని ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి తెలిపారు. ఖమ్మం నుంచి ఇల్లందు వెళ్లే సాదారణ ప్రజల వాహనాలు రఘునాథపాలెం, కామేపల్లి, కారేపల్లి క్రాస్ గాంధీనగర్ , సీతారాంపురం లలితాపురం మీదుగా వెళ్ళాలని సూచించారు.అదేవిధంగా ఇల్లందు నుండి ఖమ్మం వెళ్లే వాహనదారులు లలితాపురం, గాంధీనగర్, సీతారాంపురం, కారేపల్లి క్రాస్, కామేపల్లి, రఘునాధపాలెం, మీదుగా ఖమ్మం వెల్లాలని తెలిపారు. ముఖ్యంగా భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని ట్రాఫిక్ అంతరాయం లేకుండా సజావుగా కొనసాగేందుకు ప్రతిఒక్కరూ సహకారించాలని అన్నారు. వాహనదారులకు కేటాయించబడిన పార్కింగ్ ప్రాంతాలలో మాత్రమే వాహనాలను పార్కింగ్ చేయాలని, నిబంధనలు అతిక్రమించిన వాహనదారులకు 1000/- జరిమాన విధించడం జరుగుతుందని తెలిపారు. శ్రీ కోట మైసమ్మ తల్లి జాతరకు వచ్చే భక్తులకు, వాహనదారులకు కారేపల్లి పోలీసుల సూచనలు.. కారేపల్లి, ఇల్లందు మీదుగా శ్రీ కోట మైసమ్మ తల్లి జాతరకు వచ్చే వాహనదారులు పోలంపల్లి క్రాస్ రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన %ూ% బ్లాక్ పార్కింగ్ వద్ద లారీలు, ట్రాక్టర్లు, బస్సులు, కార్లను పార్కింగ్ చేసుకోవాలి. గాదెపాడు, గాంధీనగర్ సీతారాంపురం నుండి వచ్చే భక్తులు ఇల్లందు నుంచి లలితాపురం, ఓపెన్ కాస్ట్ రోడ్డు మీదుగా పోలంపల్లి పార్కింగ్ స్థలానికి చేరుకొని వాహనాలను పార్కింగ్ చేసుకోవాలి. ఆటోల పార్కింగ్ కోసం %దీ% బ్లాక్ పార్కింగ్ ను కేటాయించడం జరిగింది. కావున ఆటోలు %దీ% బ్లాక్ లో పార్కింగ్ చేయాలి. %జ% బ్లాక్ పార్కింగ్ స్థలం ద్విచక్ర వాహనాలకు కేటాయించబడింది. తిరుగు ప్రయాణం.ఏ బ్లాక్, బి బ్లాక్ పార్కింగ్ వాహనాల తిరుగు ప్రయాణంలో సోలార్ ప్లాంట్ యొక్క మెయిన్ గేట్ వద్ద ఉంటుంది. అదేవిధంగా సోలార్ ప్లాంట్ నుండి భాగ్యనగర్ తండా వరకు రోడ్డును డివైడర్ గా ఏర్పాటు చేశాము , డివైడర్ను దాటి వెళ్లిన వాహనాలపై జరిమానా విధించబడుతుందని తెలిపారు.

# రజనీ వేట్టయాన్ మూవీ

**సాదాసీదా కథతో పట్టు తప్పిన కథనం**

గత సంవత్సరం జైలర్ వంటి బ్లాక్ బస్టర్ చిత్రం తర్వాత సూపర్‌స్టార్ రజినీకాంత్ నటిస్తోన్న కొత్త చిత్రం 'వే÷-ట్టైయాన్' దర్శకుడు జై భీమ్ వంటి కల్ట్ చిత్రాన్ని అందించిన టీ.జె.జ్ఞానవేల్ ఈ సినిమాకు దర్శకత్వం వహించగా భారీ బడ్జెట్ చిత్రాల నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ పాన్ ఇండియా మూవీగా నిర్మించింది. బాలీవుడ్ మెగాస్టార్ అమితాబ్ బచ్చన్ మంజు వారియర్, ఫహాద్ ఫాజిల్ రానా దగ్గుబాటి, రితికా సింగ్, దుషరా విజయన్, రోహిణి, అభిరామి ఇతర కీలక పాత్రల్లో నటించడంతో సినిమాపై ఆసక్తి పెరిగింది.

గురువారం ఈ సినిమా ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. సినిమా రజనీకాంత్ ఇంట్రో బాగా కుదిరిందని కానీ ఫస్టాఫ్ చాలా స్లోగా నడిపించారని ఇంటర్వెల్ బ్యాంగ్ అదిరిపోయిందని చాలామంది పోస్టులు పెట్టాడుతున్నారు. సినిమాకు అనిరుధ్ సంగీతం వెన్నెముక అని మరోసారి తనేంటో రుజువు చేసుకున్నాడని,సెకండాఫ్ సినిమాకు బలమని అంటున్నారు. ముఖ్యంగా నేటి టెక్నాలజీని ఉపయోగించు కుని హత్యలు చేస్తున్న ఓ సీరియల్ కిల్లర్‌ను పట్టుకునే నేపథ్యంలో సాగే కథతో రజనీకాంత్‌తో జ్ఞాన్‌వే ల్ రాజా మంచి ప్రయోగం చేశాడని పొగడ్తల వర్షం కురిపిస్తున్నారు. అమితాబ్ బచ్చన్ పాత్ర నిడివి తక్కువే అయినప్పటికీ మెప్పిస్తారని పోస్టులు పెడతున్నారు. సినిమా థ్రిల్లర్‌గా నడిచినా భావోద్వేగాలు కూడా ఆకట్టుకుంటాయంటున్నారు. అథియన్ ఓ ఎన్‌కౌంటర్ స్పెషలిస్ట్. నిజాయతీతో పాటు ధైర్యం ఎక్కువ. న్యాయం కోసం చట్టాన్ని తన చేతుల్లోకి తీసుకోవడానికి ఏమాత్రం వెనకాడడు. అలాంటి అధికారిని శరణ్య (దుశారా విజయన్) అనే ఓ స్కూల్ టీచర్ హత్య కలచి వేస్తుంది. ఆ హత్యకి పాల్పడిన నిందితుడు తప్పించుకోవడంతో ప్రభుత్వంపైనా, పోలీసు అధికారులపైనా ఒత్తిడి పెరుగుతుంది. దాంతో అథియాన్ రంగంలోకి దిగాల్సి వస్తుంది. ఆయన కేసు బాధ్యతల్ని తీసుకున్న తర్వాత కొన్ని గంటల్లోనే హంతకుడిని మట్టు



బెడతాడు. ఆ తర్వాత చోటు చేసుకున్న పరిణామాలేమిటి?మానవ హక్కుల కోసం పోరాటం చేస్తున్న న్యాయమూర్తి సత్యదేవ్ (అమితాబ్ బచ్చన్) ఈ ఎన్‌కౌంటర్‌ని ఎందుకు తప్పు పట్టాడు. ఆ కేసుని మళ్లీ పరిశోధించాల్సిన అవసరం అథియాన్‌కి ఎందుకొచ్చింది? విజయవంతమైన తన 'జై భీమ్' తరహాలోనే మరోసారి దర్శకుడు న్యాయం, విద్య సమానంగా అందాలనే ఓ బలమైన అంశాల్ని ఎంచుకుని ఈ చిత్రాన్ని మలిచారు. కథ చెప్పిన ఉద్దేశం, దాన్ని ఓ క్రైమ్ థ్రిల్లర్‌గా ఎన్‌కౌంటర్స్‌తో ముడిపెట్టి చెప్పిన విధానం మెచ్చుకోదగ్గదే. అయితే రజనీకాంత్ ఇమేజ్‌కి తగ్గ వాణిజ్యాంశాలు కానీ, కథనం పరంగా సగటు ప్రేక్షకుడిలో ఆసక్తిని రేకెత్తించే మలుపులు కానీ లేకపోవడంతో సినిమా ఒక దశ దాటిన తర్వాత సామాజిక వ్యాఖ్యానంతో కూడిన ఓ డాక్యుమెంటరీలా అనిపిస్తుంది. సినిమా అంతా కేవలం ఓ హత్య కేసు చుట్టూనే సాగడం కూడా పెద్దగా మెప్పించదు. రజనీకాంత్‌ని ఆయన మార్క్ సన్నివేశాలతోనే పరిచయం చేసిన దర్శకుడు ఆ తర్వాత మెల్లగా కథలోకి వెళ్లారు. మానవ హక్కుల కోసం పోరాటం చేసే న్యాయమూర్తి సత్యదేవ్‌కీ, ఎన్‌కౌంటర్ చేసిన అథియన్‌కీ మధ్య సంఘర్షణ ద్వితీయార్ధానికి కీలకంగా ఉండొచ్చనే అభిప్రాయం కలిగినా, దర్శకుడు ఆ దిశగా దృష్టి పెట్టలేదు. దాంతో ఆ రెండు పాత్రల మధ్య సన్నివేశాలు సాదాసీదాగా సాగిపోతుంటాయి. ఎన్‌కౌంటర్ల నేపథ్యంలో సాగిన డ్రామా కాస్త, ఆన్‌లైన్ ఎడ్యుకేషన్ మాఫియా వైపు మళ్లడం, ఆ తర్వాత సన్నివేశాలన్నీ ప్రేక్షకుడి ఊహకు అందేలా సాగడంతోనే సినిమా పట్టు తప్పింది. రానా దగ్గుబాటి కార్పొరేట్ శక్తిగా కనిపిస్తాడు. ఆయన ఆ పాత్రలో కనిపించిన విధానం ఆకట్టుకుంటుంది. రితికా సింగ్, దుషారా విజయన్, మంజు వారియర్ పాత్రలు కథలో కీలకం. సాంకేతికంగా సంగీతం, కెమెరా విభాగాలు మంచి పనితీరుని కనబరిచాయి. దర్శకుడి కథాలోచన బాగుంది. మాటల్లో బలం ఉంది. కానీ కథని నడిపించిన విధానమే అంతగా మెప్పించదు. కథనం పరంగా మరిన్ని కసరత్తులు జరగాల్సింది. నిర్మాణం ఉన్నతంగా ఉంది.

## బతుకమ్మ పండుగ వేడుకల్లో మాజీ ఎంపిటిసి



వెల్గటూర్/జగిత్యాల/అక్షరం న్యూస్:-వెల్గటూర్ మండలంలోని ముత్తునూర్ గ్రామంలో మహిళలు బతుకమ్మ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ బతుకమ్మ సంబరాల్లోతాజా మాజీ ఎంపిటిసి మంజుల పాల్గొని మహిలళతో నృత్యాలు చేశారు.

## రతన్ టాటా మరణం పట్ల - మాజీ ఎంపీ నామ సంతాపం..



- భారత దిగ్గజ పారిశ్రామికవేత్త, మానవతావాది రతన్ టాటా - మాజీ ఎంపీ నామ
- సామాజిక సేవలోనూ గొప్ప మార్గదర్శకుడుటాటా - మాజీ ఎంపీ నామ
- రతన్ టాటా మరణం భారత పారిశ్రామిక రంగానికి, దేశానికి తీరని లోటు
- మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు

ఖమ్మం/ తల్లాడ అక్టోబర్ 10 (అక్షరంన్యూస్)

భారతదేశం దిగ్గజ పారిశ్రామికవేత్త మరియు గొప్ప మానవతావాది రతన్ టాటా మరణం పట్ల మాజీ ఎంపీ నామ ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు . భారతదేశ పారిశ్రామిక రంగంలో ఆయన చెరగని ముద్ర వేశారని, సామాజిక సేవలో ఆయనే యావత్ దేశానికి ఆదర్శంగా నిలిచారని నామ పేర్కొన్నారు. రతన్ టాటా వ్యాపార అభివృద్దే కాకుండా, సామాజిక స్పృహతో కూడిన వ్యాపార విధానాలను తీసుకువచ్చారని, ఎంతోమంది పారిశ్రామికవేత్తలకు స్ఫూర్తిగా నిలిచారని నామ అభిప్రాయపడ్డారు. పేద, బలహీన వర్గాల కోసం ఆయన చేసిన కృషి అమూల్యమని, ఆయనకు ఉన్న నిబద్ధత భారతీయ యువతకు ఓ పాఠమని పేర్కొన్నారు.రతన్ టాటా, టాటా గ్రూప్ చైర్మన్‌గా దేశంలో వ్యాపార రంగానికి మాత్రమే కాకుండా, సామాజిక సేవలోనూ గొప్ప మార్గదర్శకుడిగా నిలిచారు. ఆయన ఆధ్వర్యంలో టాటా గ్రూప్ ఎన్నో విస్తృత కార్యక్రమాలను చేపట్టి పేదలకు సేవలందించింది. టాటా ట్రస్టల ద్వారా ఆయన పేదల ఆరోగ్య సంరక్షణ, విద్య, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వంటి అంశాల్లో ఎంతో సహకారం అందించారన్నారు. రతన్ టాటా మరణం భారత పారిశ్రామిక రంగానికి, దేశానికి తీరని లోటన్నారు. ఆయన ఆలోచనలు, విశ్వాసాలు నేటి పారిశ్రామిక సమాజానికి, భావితరాలకు స్ఫూర్తిదాయకంగా ఉంటాయిన్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలి భగవంతున్ని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేస్తున్నాను అని నామ తన సంతాప ప్రకటనలో పేర్కొన్నారు.

## భారత పారిశ్రామిక చరిత్రలో రతన్ ఓ శకం..

- ఆయన మృతి ప్రపంచానికే తీరని లోటు..
- తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



ఖమ్మం/ తల్లాడ అక్టోబర్ 10 (అక్షరంన్యూస్)

ఖమ్మం :భారత పారిశ్రామిక చరిత్రలో రతన్ టాటా ఓ శకం అని.... ఆయన మృతి ప్రపంచానికే తీరని లోటని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ గురువారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ రోజు దేశం ఒక గొప్ప వ్యక్తిని కోల్పోయిందన్నారు. వారి నిష్క్రమణ పారిశ్రామిక రంగానికే కాకుండా యావత్ దేశానికి కే కాకుండా ప్రపంచానికి కూడా తీరని లోటని పేర్కొన్నారు. రతన్ టాటా వ్యాపార రంగంలో నిబద్ధతకు, విలువలకు కట్టుబడిన గొప్ప వ్యక్తిగానే కాకుండా దాతృత్వానికి ప్రతీక అని తెలిపారు. పద్మవిభూషణ్ సహా అనేక గౌరవ పురస్కారాలు అందుకున్న రతన్ టాటా ఇక మన మధ్య లేకపోవడం బాధకరమన్నారు. టాటా చారిటబుల్ ట్రస్టు ద్వారా వారు ఎనలేని సేవలు అందించారని, విద్య, వైద్యం, గ్రామీణాభివృద్ధి రంగాల్లో విశిష్ట సేవలు అందించారని గుర్తుచేశారు. రతన్ టాటా ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తీవ్ర సంతాపాన్ని తెలియజేశారు.

## రిటైర్మెంట్ ప్రకటించిన రఫెల్ నాదల్

టెన్నిస్ దిగ్గజం రఫెల్ నాదల్ ఆటకు వీడ్కోలు పలికాడు. రెండు దశాబ్దాలకు పైగా సుదీర్ఘమైన కెరీర్ ఆడిన నాదల్ గురువారం రిటైర్మెంట్ ప్రకటించాడు. 38 ఏళ్ల ఈ స్పెయిన్ దిగ్గజం వచ్చే నెలలో జరిగే డేవిస్ కప్‌లో చివరిసారిగా బరిలోకి దిగి ఆటకు గుడ్‌బై చెప్పనున్నాడు. రఫెల్ నాదల్ 22 గ్రాండ్ స్లామ్ టైటిళ్లు సాధించాడు. సోషల్ మీడియాలో వీడియోను పోస్ట్ చేసి రఫెల్ నాదల్ ఈ సంచలన నిర్ణయాన్ని ప్రకటించాడు. "మీతో ఓ విషయాన్ని పంచుకోవడానికి వచ్చాను. ప్రొఫెషనల్ టెన్నిస్ నుంచి రిటైర్ అవుతున్నాను. గత కొన్నాళ్లు.. ముఖ్యంగా గత రెండేళ్లు కష్టతరంగా సాగాయి. నేను పరిమితులు లేకుండా ఆడానని నేను అనుకోవట్లేదు" అని రఫెల్ నాదల్ భావోద్వేగంతో పేర్కొన్నాడు. గత కొంతకాలంగా గాయాలతో సతమతమవుతున్న నాదల్ ఈ ఏడాది నాలుగు గ్రాండ్‌స్లామ్ టోర్నీల్లో మూడింట పాల్గొనలేదు. చివరగా ప్యారిస్ ఒలింపిక్స్‌లో బరిలోకి దిగిన నాదల్ నిరాశపరిచాడు. పురుషుల సింగిల్స్ రెండో రౌండ్‌లో సెర్బియా స్టార్ జొకోవిచ్ చేతిలో ఓడి ఇంటిబాట పట్టాడు. కాగా, ఓవరాల్‌గా రఫెల్ నాదల్ 22 గ్రాండ్ స్లామ్స్ టైటిళ్లు సాధించాడు. 14 సార్లు ఫ్రెంచ్ ఓపెన్, రెండు సార్లు వింబుల్డన్, నాలుగు సార్లు యూఎస్ ఓపెన్, రెండు సార్లు ఆస్ట్రేలియన్ ఓపెన్‌లలో ఛాంపియన్‌గా నిలిచాడు. అంతేగాక రఫెల్ నాదల్ 2008 ఒలింపిక్స్‌లో స్వర్ణం సాధించాడు. స్పెయిన్ తరఫున అనేక డేవిస్ కప్ విజయాలు, 90 ఏటీపీ టైటిళ్లు గెలిచాడు. బిగ్ త్రీలో..రోజర్ ఫెదరర్, నొవాక్ జకోవిచ్‌లపై నాదల్ అద్భుత పోరాటంతో అపూర్వ విజయాలు సాధించాడు.

# ఉప్పును అయోడైజ్డ్ ఉప్పుగా మార్చిన మేధావి

**దేశ,విదేశాల్లో ఉన్నత విద్య అభ్యసన**

**ప్రేమ ఫలించకపోవడంతో బ్రహ్మచారిగా జీవితం**



ముంబై,అక్టోబర్10(అక్షరం న్యూస్:-
రతన్ టాటా 1937 డిసెంబరు 28వ తేదీన నావల్ టాటా, సోనూలకు రతన్ టాటా ముంబైలో జన్మించారు. 8వ తరగతి వరకు ఆయన ముంబయిలోని కాంపియన్ పాఠశాలలో చదివారు. ఆ తరువాత కేథడ్రల్ అండ్ జాన్ కానన్ పాఠశాలలో చదువు కొనసాగించారు. శిమ్లాలోని బిషప్ కాటన్ పాఠశాలలోనూ చదివారు. 1955లో న్యూయార్క్‌లోని రివర్‌డేల్ కంట్రీ స్కూల్‌లో డిగ్రీ పూర్తి చేశారు. ఆ తరువాత కార్నెల్ విశ్వవిద్యాలయం నుంచి ఆర్కిటెక్చర్ అండ్ స్టక్చురల్ ఇంజినీరింగ్‌లో పట్టా అందుకున్నారు. అనంతరం హార్వర్డ్ బిజినెస్ స్కూల్‌లో చేరి అడ్వాన్స్‌డ్ మేనేజ్‌మెంట్ కోర్సు పూర్తి చేశారు. 1948లో ఆయన తల్లిదండ్రులు విడిపోయిన తర్వాత అమ్మమ్మ నవాజ్‌బాయి టాటా వద్ద పెరిగారు. రతన్ టాటా ఇప్పటికీ అవివాహితుడు. నాలుగుసార్లు పెళ్లి దాకా వచ్చారు కానీ మూడు ముళ్ల బంధంతో ఒక్కటి కాలేదు. లాస్ ఏంజెల్స్‌లో ఉన్నప్పుడు ఒకమ్మాయితో ప్రేమలో పడ్డాను అని టాటా చెప్పారు. 1962 ఇండో-చైనా యుద్ధం కారణంగా ఆమె తల్లిదండ్రులు ఇండియాకు పంపించేందుకు అంగీకరించ లేదు. అలా లవ్ మ్యారేజ్‌కు బ్రేక్ పడిందని తెలిపారు. టాటా గ్రూప్ వ్యవస్థాపకుడు జంషెట్జీ టాటాకు ముని మనవడైన రతన్ టాటా ముంబైలో జన్మించారు. తల్లిదండ్రులు సూని టాటా, నావల్ టాటా.. ఆయన పుట్టిన పదేళ్లకు విడిపోయారు. ఇది కూడా టాటా జీవితంలో ఓ విషాదకరంగా మిగిలిపోయింది. ముంబై, సిమ్లాల్లో కొంతకాలం చదివిన అనంతరం.. ఉన్నత విద్యాభ్యాసం నిమిత్తం అమెరికాకు వెళ్లారు. అమెరికాలోని రివర్‌డేల్ కంట్రీ హైస్కూల్‌లో పట్టా పుచ్చుకున్న అనంతరం కార్నెల్ యూనివర్సిటీలో ఆర్కిటెక్చర్ అండ్ స్టక్చురల్ ఇంజనీరింగ్ విద్యను అభ్యసించారు. 1959లో డిగ్రీ పట్టా పుచ్చుకున్న రతన్ టాటా.. 2008లో అదే కార్నెల్ యూనివర్సిటీకి 50 మిలియన్ డాలర్ల విరాళం ఇచ్చారు. ఆ విశ్వవిద్యాలయ చరిత్రలోనే అతిపెద్ద అంతర్జాతీయ దాతగా నిలిచారు. అమెరికాలో పట్టభద్రుడైన అనంతరం.. 1961లో ఆయన టాటా గ్రూపులో

చేరారు. తొలుత టాటా స్టీల్‌లో చిరుద్యోగిగా చేరిన ఆయన గ్రూపులోని వివిధ కంపెనీల్లో విభిన్న హోదాల్లో పనిచేశారు. 1971లో నేషనల్ రేడియో అండ్ ఎలక్ట్రానిక్స్ కంపెనీ డైరెక్టర్ ఇన్‌చార్జిగా.. 1981లో టాటా ఇండస్ట్రీస్ చైర్మన్‌గా.. ఇలా పలు బాధ్యతలు నిర్వర్తించారు. రెండేండ్లు తిరిగే సరికి 1983లో సాల్ట్ ఇండస్ట్రీలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారు. తొలిసారిగా అయోడైజ్డ్ ఉప్పును ప్రవేశపెట్టారు. టాటా నామక్ దేశ్ కా నామక్ ప్రచారంతో వినియోగదారులను విశేషంగా ఆకట్టుకున్నారు. 1991లో జేఆర్‌డీ టాటా నుంచి టాటా సన్స్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టారు. 1990 నుంచి 2012 వరకు టాటా గ్రూప్‌నకు చైర్మన్‌గా ఉన్నారు. మళ్లీ అక్టోబర్ 2016 నుంచి ఫిబ్రవరి 2017 వరకు తాత్కాలిక చైర్మన్‌గా వ్యవహరించారు.

1962లో టాటా స్టీల్‌లో చేరడం ద్వారా తన వృత్తి జీవితాన్ని రతన్ టాటా ప్రారంభించారు. 1991లో టాటా సన్స్ చైర్మన్‌గా జేఆర్‌డీ టాటా వైదొలగారు. రతన్ టాటాను వారసుడిగా ప్రకటించారు. టాటా సన్స్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన రతన్ టాటా.. సంస్థను భారీగా విస్తరించారు. పేదవాడి కారైన టాటా నానోతోపాటు టాటా ఇండికా కార్లను మార్కెట్‌కు పరిచయం చేశారు. 2012 డిసెంబరు 28న తన 75వ పుట్టిన రోజునాడు టాటా సన్స్ చైర్మన్ పదవి నుంచి రతన్ టాటా వైదొలగారు. సైరస్ మిస్త్రీని చైర్మన్ చేశారు. టాటా గ్రూప్ చైర్మన్‌గా21 ఏళ్లపాటు రతన్ టాటా పని చేశారు. గ్రూప్‌ను భారీగా విస్తరించడంలో ఆయన కీలక పాత్ర పోషించాడు. ఆయన హయాంలో గ్రూప్ ఆదాయం 40 రెట్లు, లాభాలు 50 రెట్లు పెరిగాయి. 2016 అక్టోబరు 24వ తేదీన మిస్త్రీని తొలగించి మళ్లీ రతన్ టాటా, టాటా గ్రూప్‌నకు తాత్కాలిక చైర్మన్ అయ్యారు. 2017 జనవరి 12వ తేదీన నటరాజన్ చంద్రశేఖరన్‌ను గ్రూప్ ప్రధాన సంస్థ టాటా సన్స్ చైర్మన్‌గా నియమించారు. అప్పటి నుంచి రతన్ టాటా గ్రూప్ గౌరవ చైర్మన్‌గా కొనసాగుతున్నారు. పదవీ విరమణ తర్వాతా రతన్ టాటా వ్యాపారంలో క్రియాశీలకంగా వ్యవహరించారు. ఆయన వ్యక్తిగత హోదాలో 30 అంకుర సంస్థల్లో పెట్టుబడులు పెట్టారు. అందులో ఓలా ఎలక్ట్రిక్, పేటీఎం, స్నాప్‌డీల్, లెన్స్‌కార్ట్, జివామే వంటివి ఉన్నాయి. దేశంలో ఆర్థిక సంస్కరణల సమయంలో టాటా గ్రూపును రతన్ టాటా పునర్వ్యవస్థీకరించారు. అదే సమయంలో స్థానికంగా రూపొందించిన టాటా నానో, ఇండికా కార్లను విడుదల చేసి, సంచలనం సృష్టించారు. 2004లో టీసీఎస్ పబ్లిక్ ఇష్యూ తీసుకొచ్చారు. అంతర్జాతీయంగానూ టాటా గ్రూపును విస్తరించడంలో రతన్ టాటా కృషి ఎనలేనిది. ఆంగ్లో-డచ్ స్టీల్ కంపెనీ కోరస్‌ను టేకోవర్ చేశారు. బ్రిటిష్ వాహన దిగ్గజం జాగ్వార్ ల్యాండ్ రోవర్‌ను కొనుగోలు చేశారు. బ్రిటిష్ టీ కంపెనీ టెట్లీనీ కొన్నారు.

991లో 5.7 బిలియన్ డాలర్లుగా ఉన్న టాటా గ్రూపు సంపదను 2016 నాటికి 103 బిలియన్ డాలర్లకు చేర్చడంలో రతన్ టాటా కృషి ఎనలేనిది. తన 25 లిస్టెడ్ కంపెనీల ద్వారా టాటా గ్రూప్ 2024లో రూ.85,510 కోట్ల లాభాలను ఆర్జించింది.

# అక్రమంగా గృహ నిర్బంధం చేసే అధికారం కాంగ్రెస్‌కు లేదు

**బీఆర్ఎస్ యువజన నాయకుడు ముఠా జైసింహ**



హైదరాబాద్ **అక్టోబర్10**అక్షరం న్యూస్:-
హామీలు అమలు చేయని కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రతిపక్ష పార్టీ నేతలను అక్రమంగా గృహ నిర్బంధం చేసే అధికారం లేదని బీఆర్ఎస్ యువజన నాయకుడు ముఠా జైసింహ విమర్శించారు. రాష్ట్రంలో పోలీసు రాజ్యం సాగుతున్నదని ధ్వజమెత్తారు. బుధవారం సీఎం రేవంత్‌రెడ్డి ఎల్‌బీ స్టేడియంలో నిర్వహించిన ఉపాధ్యాయ నియామక పత్రాల పంపిణీ నేపథ్యంలో ప్రతిపక్ష పారీలు నిరసన కార్యక్రమాలు చేపట్టకుండా ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్, సెంట్రల్ జోన్ డీసీపీ, చిక్కడపల్లి ఏసీపీ ఆదేశాల మేరకు ముషీరాబాద్ సీఐ రాంబాబు ఆధ్వర్యంలో పోలీసులు ముఠా జైసింహ, ఆయన అనుచరులను గాంధీనగర్‌లోని నివాసంలో హౌస్ అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని చెబుతున్న సీఎం రేవంత్‌రెడ్డి బీఆర్ఎస్ నాయకులను చూసి ఎందుకు భయపడుతున్నారని ప్రశ్నించారు. కారణం చూపకుండా పోలీసులు ముందస్తు అరెస్ట్ చేయడం ఎంత వరకు సబబు అని ఆయన ప్రశ్నించారు. నియోజకవర్గంలో బుధవారం తాను అనేక అమ్మవారి పూజలు, అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొనాల్సి ఉండగా, పోలీసులు తనను హౌస్ అరెస్ట్ చేయడంతో తన అభిమానులు, అనుచరులు, కార్యకర్తలు తీవ్ర నిరాశకు గురయ్యారని వాపోయారు. సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం 2 లక్షల వరకు వెంటనే రుణమాఫీ చేయాలని, వర్షాకాలం రైతుబంధు నిధులు విడుదల చేయాలని, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి చెల్లించాలని, మహిళలకు మహాలక్ష్మి పథకం అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన అన్ని హామీలను అమలు చేసే వరకు కేసీఆర్, కేటీఆర్‌ల నాయకత్వంలో తమ పోరాటం కొనసా గుతుందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు దీన్‌దయాల్‌రెడ్డి తదితరులు హౌస్ అరెస్టలో ఉన్నారు.

# దుర్గాదేవీగా విజయవాడ అమ్మవారు

విజయవాడ, అక్టోబర్10అక్షరం న్యూస్:- :
ఇంద్రకీలాద్రి పై దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. నవరాత్రుల్లో భాగంగా ఎనిమిదవరోజు గురువారం అమ్మవారు దుర్గాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిస్తున్నారు. దుర్గాదేవి అలంకరణలో ఉన్న అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు బారులు తీరారు. జై దుర్గా జై జై దుర్గ అన్న నామస్మరంతో ఇంద్రకీలాద్రి మారుమోగుతోంది. కాగా దుర్గమును దర్శించుకునేందుకు పెద్ద సంఖ్యలో భవానీలు వచ్చారు. దుర్ఘతలను పోగొట్టే దుర్గాదేవిని దర్శించుకుంటే సద్గతులు ప్రాప్తిస్తాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. కాగా ఇంద్రకీలాద్రిపై దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా బుధవారం అమ్మవారి దర్శనానికి భక్తులు పోటెత్తారు. మూలానక్షత్రం (అమ్మవారి జన్మనక్షత్రం) కావడంతో రాష్ట్ర నలుమూలల భారీగా తరలివచ్చారు. మంగళవారం అర్ధరాత్రి నుంచే క్యూలైన్లన్నీ భక్తులతో నిండిపోయాయి. అన్ని క్యూలనూ ఉచితంగా వదిలేశారు. సామాన్య భక్తులతోపాటు, వీఐపీల తాకిడి ఎక్కువవ్వడంతో కొండ కిటకిటలాడింది. అమ్మవారు బుధవారం సరస్వతీదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. రాత్రి ఆలయం మూసివేసే సమయానికి సుమారు 1.50 లక్షల నుంచి 2 లక్షల మంది అమ్మవారిని దర్శించుకున్నారని దుర్గగుడి అధికారుల అంచనా. సీఎం చంద్రబాబు దంపతులు, మంత్రి లోకేశ్ దంపతులు ప్రభుత్వం తరఫున అమ్మవారికి పట్టువస్త్రాలను సమర్పించారు. శరన్నవరాత్రి మహోత్సవాలలో అత్యంత కీలకమైన మూలా నక్షత్రం నాడు ఎలాంటి వివాదాలు, ఆటంకాలు లేకుండా భక్తులు దుర్గమ్మను సరస్వతీ అలంకారంలో దర్శించుకున్నారు. ఎన్టీఆర్ జిల్లా యంత్రాంగం ముందస్తు ప్రణాళిక, పోలీసు, రెవెన్యూ, దేవదాయశాఖల మధ్య సమన్వయం కారణంగా సామాన్య భక్తులు సైతం తమకు అసౌకర్యం కలిగిందని ఎక్కడా ఫిర్యాదులు రాకపోవడం విశేషం. మూలానక్షత్రంనాడు అన్ని టిక్కెట్ దర్శనాలను ఉచితం చేశారు. లక్షల్లో అమ్మవారిని దర్శించుకోవటానికి వచ్చిన భక్తులను దృష్టిలో ఉంచుకుని ముందస్తు ప్రణాళికలు రూపొందించటంలో.. క్యూలైన్ల క్రమబద్ధీకరణలో అన్ని శాఖలు విజయం సాధించాయి.



# హైదరాబాద్‌లో సుప్రీంకోర్టు బెంచ్ ఏర్పాటు చేయాలి

హైదరాబాద్ (**అక్టోబర్10**(అక్షరం న్యూస్:-:
సుప్రీంకోర్టు సౌత్ ఇండియా రీజినల్ బెంచ్‌ను హైదరాబాద్‌లో ఏర్పాటు చేయాలని దక్షిణ భారత అడ్వకేట్ జేఏసీ అధ్యక్షుడు సుధా నాగేందర్ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఇదే డిమాండ్‌తో దక్షిణ భారత అడ్వకేట్ జేఏసీ ఆధ్వర్యంలో ఎన్నో ఏళు ్లగా పోరాటం చేస్తున్నా పాలకులు మాత్రం పట్టించుకోవడం లేదని ఆయన ఆరోపించారు. బుధవారం నల్లకుంటలోని కార్యాలయంలో సుప్రీంకోర్టు న్యాయవాది వినాయక్‌రావు, హైకోర్టు న్యాయవాది భూపాల్‌రాజ్‌లతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. సుప్రీంకోర్టు రీజినల్ బెంచ్ సాధన సమితి ఆధ్వర్యంలో ఈ నెల 10న మధ్యాహ్నం 2 నుంచి 5 గంటల వరకు నల్లకుంటలోని దక్షిణ భారత అడ్వకేట్ జేఏసీ కార్యాలయంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. సమావేశానికి సుప్రీంకోర్టు న్యాయ వాదులు, మేధావులు, పలువురు ప్రముఖులు హాజరవుతారని ఆయన తెలిపారు.

## ఆక్రమణల ఫిర్యాదుపై అధికారుల విచారణ

హైదరాబాద్**అక్టోబర్10**(అక్షరం న్యూస్:-
జూబ్లీహిల్స్ రోడ్డు నంబరు 36 నాలా ఆక్రమణకు గురైందనే ఫిర్యాదుల నేపథ్యంలో జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం అధికారులు విచారణ చేపట్టారు. జూబ్లీహిల్స్‌లో కొన్నిచోట్ల నాలా ఆక్రమించి నిర్మాణాలు చేపట్టారని, మరికొన్ని ప్రాంతాల్లో నాలా కుంచించుకుపోయిందని హైడ్రాకు కాలనీవాసులు ఫిర్యాదు చేశారు. ఇందులో వాస్తవాలు తేల్చి తగిన చర్యలు తీసుకోవాలని హైడ్రా జీహెచ్ఎంసీని కోరింది. దీంతో ముగ్గురు ఇంజనీరింగ్ అధికారులు రోడ్డు నంబరు 36లో పర్యటించారు. జూబ్లీహిల్స్ పోలీసుస్టేషన్ వద్ద నాలా ఆక్రమణకు గురైనట్టు అధికారులు నిర్ధారించారు. అనంతరం నాలా వెడల్పును తగ్గిస్తూ వ్యాపార సముదాయాలు వెలిసినట్టు తేలింది. కొన్ని ప్రాంతాల్లో నాలా కనిపించకుండా పోయినట్టు అధికారులు గుర్తించారు. ఈ అంశాలపై అధికారులు నివేదిక రూపొందించి హైడ్రాకు అందించనున్నారు.

## రాష్ట్ర ప్రజలకు కేటీఆర్ బతుకమ్మ శుభాకాంక్షలు



హైదరాబాద్ **అక్టోబర్10**(అక్షరం న్యూస్:-
తెలంగాణలో బతుకమ్మ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఎనిమిది రోజుల పాటు ఒక్కో పేరుతో బతుకమ్మను పేర్చి ఆడిపాడిన ఆడపడుచులు ఈరోజు సద్దుల బతుకమ్మ వేడుకల్లో పాల్గొననున్నారు. ఈరోజుతో తెలంగాణలో బతుకమ్మ సంబరాలు ముగియనున్నాయి. సద్దుల బతుకమ్మ సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ శుభాకాంక్షలు తెలియజేశారు. తొలిరోజు ఎంగిపూల బతుకమ్మను పురస్కరించుకుని తెలంగాణ ఆడపడుచులకు శుభాకాంక్షలు తెలిపిన కేటీఆర్.. చివరి రోజు సద్దుల బతుకమ్మ సందర్భంగా ఎక్స్ వేదికగా విషెష్ తెలిపారు. తెలంగాణ సంస్కృతికి ప్రతీక మన బతుకమ్మ పండుగని కేటీఆర్ అన్నారు. పూలను, ప్రకృతిని దేవుళ్లుగా కొలుస్తూ ఆడ బిడ్డలు ఆనందంగా జరుపుకునే అద్భుమైన పండుగన్నారు. దేశంలోనే ఎక్కడ లేని అరుదైన, అందమైన సంస్కృతి వారసత్వం మన బతుకమ్మ పండగ అని గుర్తుచేసుకున్నారు. చిన్న పెద్ద అని తేడా లేకుండా ఆడ బిడ్డలంతా ఎంతో సంతోషంగా ఈ ఘనమైన పండుగను జరుపుకుంటారన్నారు. ఆడబిడ్డల జీవితాల్లో బతుకమ్మ తల్లి మరిన్ని సంతోషాలు, వెలుగు నింపాలని కోరుకుంటున్నాని తెలుపుతూ ఆడబిడ్డలందరికీ కేటీఆర్ సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు.

తెలంగాణ ముస్తాబు...

మరోవైపు బతుకమ్మ సంబరాలకు తెలంగాణ రాష్ట్రం ముస్తాబైంది. పల్లెల్లో, పట్టణాల్లో మహిళలు బతుకమ్మ సంబరాలు జరుపుకునేందుకు అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఇటు హైదరాబాద్ ట్యాంక్ బండ్ వద్ద బతుకమ్మ సంబరాల కోసం అంతా సిద్ధం చేశారు. పెద్ద సంఖ్యలో మహిళలు అక్కడకు చేరుకుని బతుకమ్మ వేడుకల్లో పాలుపంచుకోనున్నారు. ఈ క్రమంలో ట్యాంక్ బండ్‌పై సద్దుల బతుకమ్మ వేడుకలకు భారీ ఏర్పాట్లు జరిగాయి. ఈ వేడుకలకు సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు, ప్రజా ప్రతినిధులు హాజరుకానున్నారు. సాయంత్రం ట్యాంక్ బండ్‌పై లేజర్, క్రాకర్స్ షోను నిర్వహించనున్నారు. దాదాపు10 వేల మంది మహిళలతో భారీ ర్యాలీకి ఏర్పాట్లు జరుగుతున్నాయి. అమర జ్యోతి స్థూపం నుంచి ట్యాంక్ బండ్ బతుకమ్మ ఘాట్ వరకు బతుకమ్మలతో ర్యాలీ చేయనున్నారు మహిళలు. అయితే సీఎం సహా ప్రముఖులు బతుకమ్మ వేడుకలకు రానున్న నేపథ్యంలో పోలీసులు భారీ భద్రతను ఏర్పాటు చేశారు.

## జగిత్యాల జిల్లాలో విషాదం

**ఆర్టీసీ బస్సు ఢీకొని హెూంగార్డు మృతి**

జగిత్యాల అక్టోబర్10 (అక్షరం న్యూస్:-
: జగిత్యాల జిల్లాలో పండుగపూట విషాదం చోటుచేసుకుంది. ఆర్టీసీ బస్సు ఢీ కొని హెూంగార్డు మృతి చెందాడు. ఈ విషాదకర సంఘటన మెట్‌పల్లి పట్టణ శివారులో గురువారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మెట్‌పల్లి పట్టణానికి చెందిన హెూంగార్డు సుబ్బరాజు జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్నాడు. కాగా, సుబ్బరాజు ఓ హెూటల్‌లో టిఫిన్ తీసుకొని తన ద్విచక్ర వాహనంపై ఇంటికి వెళ్తుండగా నిజామాబాద్ నుంచి వరంగల్ వెళ్తున్న ఆర్టీసీ బస్సు సుబ్బరాజు బైక్‌ను బలంగా ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో హెూంగార్డు అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం ప్రభుత్వ దవాఖానకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సుబ్బరాజు మృతితో బంధువుల రోదనలు మిన్నంటాయి.

# పారసీల అంత్యక్రియలు భిన్నం

### శరీరాన్ని పక్షులకు ఆహారంగా వదిలేస్తారు

ముంబై,అక్టోబర్10(అక్షరం న్యూస్:-:

భారతదేశపు ప్రముఖ వ్యాపారవేత్త, పారిశ్రామిక దిగ్గజం రతన్ టాటా బుధవారం అర్ధరాత్రి కన్నుమూశారు. ముంబైలోని బ్రీచ్ క్యాండీ ఆస్పత్రిలో తుది శ్వాస విడిచారు. రతన్ టాటా వయసు 86 ఏళ్లు. గత కొన్ని రోజులుగా ఆయన తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారు. గత వారం రోజులుగా ఆరోగ్యం విషమించింది. ఆస్పత్రి నుంచి రతన్ టాటా భౌతికకాయాన్ని కోల్బాలోని ఆయన ఇంటికి తరలించారు. ఆయన భౌతికకాయాన్ని గురువారం వర్లీ శ్మశానవాటికకు తరలించనున్నారు. అంత్యక్రియలు ఇక్కడే నిర్వహించనున్నారు. ప్రస్తుతం పార్సీ ఆచారాల ప్రకారం రతన్ టాటా అంత్యక్రియలు నిర్వహిస్తారా లేదా అనే దానిపై ఎటువంటి సమాచారం వెల్లడి కాలేదు. అయితే పార్సీల అంత్యక్రియల సంప్రదాయం హిందువులు, ముస్లింలు, క్రైస్తవుల అంత్యక్రియల సంప్రదాయానికి భిన్నంగా ఉంటాయి. పార్సీలు హిందువులలాగా తమ బంధువుల మృతదేహాలను దహనం చేయరు. ముస్లింలు, క్రైస్తవులలాగా శవ పేటికల్లో పెట్టి పాతిపెట్టరు. వీటన్నిటికి భిన్నంగా పార్సీల అంత్యక్రియలు ఉంటాయి. ఈ సంప్రదాయం 3 వేల సంవత్సరాల నాటిది. పార్సీల స్మశానవాటికను దఖ్మా లేదా టవర్ ఆఫ్ సైలెన్స్ అంటారు. టవర్ ఆఫ్ సైలెన్స్ వృత్తాకార బోలు భవనం రూపంలో ఉంటుంది. పార్సీల్లో ఎవరైనా మరణిస్తే.. వారు మరణించిన అనంతరం వారి భౌతిక కాయాన్ని శుద్ధి చేసే పక్రియను నిర్వహిస్తారు. అనంతరం వారి మృతదేహాన్ని 'టవర్ ఆఫ్ సైలెన్స్'లో బహిరంగ ప్రదేశంలో వదిలివేస్తారు. పార్సీల అంత్యక్రియల పక్రియను దోఖ్మెనాషిని అంటారు. ఇందులో మృత దేహాలను ఆకాశంలో ఖననం చేస్తారు. అంటే.. మృతదేహాన్ని సూర్యరశ్మికి, మాంసాహార పక్షులకు ఆహారంగా బహిరంగ ప్రదేశంలో వదిలివేస్తారు. అంటే మరణించిన తర్వాత కూడా జీవితంలో చివరి దాతృత్వ కార్యక్రమాన్ని నిర్వహించడమే.. ఈ రకమైన అంత్యక్రియలు నిర్వహించడంలో గల ముఖ్య ఉద్దేశమని తెలుస్తోంది. అంతేకాదు పార్సీ తరహాలోనే బౌద్ధ మతానికి చెందిన వారు కూడా ఇలాంటి అంత్యక్రియలను నిర్వహిస్తారు. మృత దేహాన్ని కూడా రాబందులకు అప్పగిస్తారు. అలాంటిదే హైదరాబాద్‌లో ఉన్న పార్సీ గుట్ట. ఇక్కడ బావిలాంటి కట్టడంలో ఇనుప జాలీపై వారి శరీరాలను వదిలేస్తారు. రాబందులు, కాకులు శరీరాన్ని తింటే మంచిదని నమ్మిక.

# సాదాసీదా జీవితం రతన్‌టాకే సొంతం

### సింప్లిసిటీకి దగ్గరగా ఆయన నివాసం

ముంబై,అక్టోబర్10((అక్షరం న్యూస్:-: :

దేశ చరిత్రలో అక్టోబర్ 9 ఎప్పటికీ గుర్తుండిపోతుంది. ఎందుకంటే వేల కోట్లు, వేల కోట్ల వ్యాపార సామ్రాజ్యాన్ని నిర్వహించిన రతన్ టాటా లోకాన్ని విడిచి వెళ్లిపోయారు. మీకు అవకాశాలు వస్తాయని ఎదురుచూడకండి, మీ స్వంత అవకాశాలను సృష్టించుకోండి అంటూ టాటా గ్రూప్ సామ్రాజ్యాన్ని విస్తరించిన అసామాన్యుడు రతన్ టాటా. రతన్ టాటా ఎలాంటి శ్రమైకజీవుడో తెలియడానికి రతన్ టాటా నోటి నుండి ఈ ఒక్క మాట చాలు. రతన్ టాటా కంపెనీ టాటా మోటార్స్ ప్రపంచంలోనే అత్యంత విలాసవంతమైన కార్లలో ఒకటైన 'జాగ్వార్', 'ల్యాండ్ రోవర్'లను తయారు చేస్తోంది. ప్రపంచంలో ఏ కారునైనా కొనగలిగేంత సంపద అతని వద్ద ఉంది. కానీ ఆయన చివరి రోజుల్లో ఎప్పుడూ నానో కారులో ప్రయాణించారు! కొన్ని రోజుల క్రితం, అతను ఆసుపత్రిలో చేరినట్లు వార్తలు రావడంతో, ప్రజలు అతని మరణంపై ఊహాగానాలు వెల్లువెత్తాయి. అయితే ఆయనే స్వయంగా తన అధికారిక ట్విట్టర్ హ్యాండిల్ ద్వారా ఖండించారు. ఆ తర్వాత అదే నిజమైంది. అనుహ్యంగా ఈ లోకాన్ని విడిచి వెళ్లిపోయారు. దాదాపు 3 దశాబ్దాల పాటు టాటా గ్రూపునకు నేతృత్వం వహించిన రతన్ టాటా తన చివరి క్షణాలను 'బక్తవార్' అనే

ఇంట్లో గడిపారు. ఈ ఇంటిని ఒక్కసారి చూస్తే, ఇందులో ఐశ్వర్యం జాడ కనిపించదు. రతన్ టాటా ఇల్లు ముంబైలోని కొలాబా ప్రాంతంలో ఉంది. 'భక్తవర్' అంటే అదృష్టాన్ని తెచ్చేవాడు. ఇది రతన్ టాటా జీవితాంతం వర్తిస్తుంది. టాటా గ్రూప్‌నకు అధికారంలో ఉన్నప్పుడు, అతను మొత్తం గ్రూపునకు అదృష్టాన్ని తెచ్చే అనేక నిర్ణయాలు తీసుకున్నారు. ఇందులో లండన్ స్టీల్ కంపెనీ 'కోరస్', టీ కంపెనీ 'టెట్లీ'లను కొనుగోలు చేయడం జరిగింది. రతన్ టాటా తన చివరి క్షణాలు గడిపిన 'భక్తవర్' ఇంట్లో అతని ప్రత్యక్ష ప్రభావం కనిపిస్తుంది. ఇల్లు సముద్రానికి ఎదురుగా ఉంటుంది. సరిగ్గా కోలాబా పోస్ట్ ఆఫీస్ ఎదురుగా ఉంది. దీని వైశాల్యం 13,350 చ.అ. ఈ బంగ్లాలో 3 అంతస్తులు, 10-15 కార్లు పార్కింగ్ స్థలం ఉంది. ఈ ఇల్లు చాలా సులభమైన, పరిపూర్ణ డిజైన్‌తో రూపొందించారు. ఇది పూర్తిగా తెల్లగా పెయింట్ చేయడం జరిగింది. ఇంట్లో సూర్యరశ్మి పుష్కలంగా ఉండేలా పెద్ద కిటికీలు ఉపయోగించారు. ఇవి ఇంటి లివింగ్ రూమ్ నుంచి పడకగది వరకు కనిపిస్తాయి. మొత్తంగా చెప్పాలంటూ చాలా సింపుల్ ఇంట్లో చివరి వరకు నివసించారు రతన్ టాటా..

# చెట్టును ఢీకొట్టిన కారు

### భారీగా ఎగిసిపడిన మంటలు

నారాయణపేట అక్షరం న్యూస్:-:

కారు చెట్టును ఢీకొట్టగా భారీగా మంటలు ఎగిసిపడ్డ సంఘటన నారాయణపేట జిల్లా మాగనూరు మండల కేంద్రంలోని రోడ్డు క్యాంపు సమీపంలో గురువారం ఉదయం నాలుగు గంటల సమయంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్‌లోని జగ్గయ్యపేట నుంచి మంత్రాలయంకు బయలుదేరిన కారు మాగనూరు మండల కేంద్రంలోని రోడ్డు క్యాంపు సమీపంలోకి రాగానే ఎదురుగా వస్తున్న లారీని తప్పించబోయి చెట్టును ఢీకొట్టడంతో కారులో వేగంగా మంటలు వ్యాప్తి చెందాయి. అదృష్టవశాత్తు కార్ డోర్లు సకాలంలో ఓపెన్ కావడంతో అందులో పయనిస్తున్న కుటుంబ సభ్యులు బయట పడి ప్రాణాలు దక్కించుకున్నారు. వెంటనే అగ్నిమాపక కేంద్రానికి సమాచారం ఇవ్వగా వారు సంఘటన స్థలానికిచేరుకొని మంటలను ఆర్పేశారు. ప్రమాదం జరిగినప్పుడు కారులో నలుగురు చిన్నారులు, ముగ్గురు పెద్దవారు ఉన్నట్టు తెలిసింది. అదృష్టవశాత్తు ఈ ప్రమాదంలో ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

# ప్రజలకు హరీశ్‌రావు బతుకమ్మ శుభాకాంక్షలు

హైదరాబాద్ (అక్షరం న్యూస్:-::

మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తెలంగాణ ప్రజలకు, మహిళలకు బతుకమ్మ, దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ మహిళలు అత్యంత ఇష్టపూర్వకంగా జరుపుకునే పండుగ బతుకమ్మ అని పేర్కొన్నారు. పుష్పాలను పూజించి, ప్రేమించేది తెలంగాణ ప్రజలే. ప్రపంచ వ్యాప్తంగా బతుకమ్మ పండుగ ఎంతో ఖ్యాతిని సంపాదించింది. మన బతుకమ్మ పండుగను అమెరికా కూడా అధికారికంగా గుర్తించడం మనందరికీ గర్వకారణం. రాష్ట్రం ఏర్పడిన తర్వాత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ బతుకమ్మను రాష్ట్ర పండుగగా నిర్వహించాలని నిర్ణయించిన సంగతి తెలిసిందే. ప్రతి బతుకమ్మ పండుగకు మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ం

# రుషితుల్యుడు..మన రతన్ టాటా !

**హైదరాబాద్, అక్టోబర్10** అక్షరం న్యూస్:-:

భారతదేశం నిజంగానే పుణ్యదేశం...ఈ మట్టి మహిమేమో కానీ పలు సందర్భాల్లో పుణ్యపురుషులు ఉద్భవిస్తూనే ఉంటారు. మన అదృష్టం ఏమంటే రతన్ టాటా లాంటి ఓ పుణ్య పురుషుడిని మనతరంలో మనమంతా కళ్లముందు చూశాం. నమంతా ఇప్పుడు రతన్ టాటా అనే ఓ మహానుభావుడిని ప్రత్యక్షంగా చూశాం. ఆయన గురించి తెలుసుకున్నాం. ఆయన చర్యలను గమనించాం. ఆయన దేశం కోసం తపించి.. ఈ దేశ యువతకు మర్గనిర్దేశనం చేసేందుకు పడిన శ్రమను చూశాం. ఓ పారిశ్రామిక దిగ్గజంలా కాకుండా ఈ దేశాన్ని ముందుకు నడిపించే చోదకుడిలా టాటా ఎప్పుడూ ఆలోచించేవారు. ఇతర పారిశ్రామికవేత్తలకు రతన్ టాటా భిన్నం. ఆయన ఆలోచనలు భిన్నం. ఆయన నడవడి భిన్నం. ఆడంబరాలకు ఆయన దూరం. సన్మానాలంటే పెద్దగా ఇష్టం ఉండదు. రతన్ టాటా జీవితమంతా సింప్లిసిటీకి మారు పేరు. ఆయన జీవితాన్ని పరిశీలిస్తే రామాయణంలో జనకుని పాత్ర లాంటి ఎన్నో ఉదాహరణలు దొరుకుతాయి! అలాంటి ఓ మహానుభావుడు టాటా సంస్థను దిగ్గజ సంస్థగా ప్రపంచ వ్యాపార రంగంలో తీర్చి దిద్దారు. అలాగే నిజాయితీగా వ్యాపారం చేశారు. ఉప్ప నుంచి..విమానం వరకు స్పృషించని రంగాలు లేవు. నిజంగా యువతకు ఆయన ఓ రోల్ మోడల్. ఎలా ఎదగాలో..ఎలా మసలు కోవాలో..ఎలా వ్యాపారాన్ని నిజాయితీగా విస్తరించాలో అన్నదానికి కూడా ఆయన రోల్ మాడల్. తన వ్యాపారం కోసం ఏనాడూ రాజకీయ నేతల చుట్టూ తిరిగిన సందర్భాలు లేవు. ఆయన చుట్టే రాజకీయ నేతలు తిరిగి..తమ రాష్ట్రాల్లో వ్యాపారాన్ని పెట్టాలని అర్థించేవారు. రతన్ టాటా మరణంతో భారత దేశ పారిశ్రామిక చరిత్రలో ఒక శకం ముగిసింది! జాతీయ, అంతర్జాతీయ వాణిజ్య యవనికపై తనదైన ముద్ర వేసిన పారిశ్రామిక వేత్త, చైర్మన్ ఎమెరిటస్ ఆఫ్ టాటా సన్స్.. రతన్ నావల్ టాటా (86) ఇక లేరు అన్న విషయం నిజంగానే జీర్ణించుకోలేని వార్త. దేశం కోసం తపించిన ఓ తపస్వి నింగికేగాడు. తన జ్ఞాపకాలను , తన వ్యాపార సామ్రాజ్యాన్ని మనకు వదిలేసి కనిపించని లోకాలకు చేరుకున్నాడు. ఎంతటి పుణ్యం చేసుకుంటే తప్ప ఇంత గొప్ప జన్మ దక్కదు. వంటగదిలో వాడే ఉప్పు నుంచి.. ఆకాశంలో ఎగిరే విమానాల దాకా.. ఎన్నెన్నో ఉత్పత్తులు, సేవలతో భారతీయుల నిత్యజీవితంలో భాగమైన టాటా సామ్రాజ్యాన్ని రెండు దశాబ్దాలపాటు నడిపించిన ఆ పారిశ్రామిక దిగ్గజం.. మరలిరాని లోకాలకు తరలిపోయారు! అత్యంత నిరాడంబరంగా జీవించిన రతన్ టాటా అవివాహితుడు. ముంబయిలోని అత్యంత చిన్న ఇంట్లో ఆయన నివసించేవారు. తన టాటా సెడాన్ కారును ఆయనే నడిపేవారు. ప్రైవసీని ఎక్కువగా ఇష్టపడేవారు. మీడియా ప్రచారానికి దూరంగా ఉండేవారు. తనతోపాటు పుస్తకాలను, సీడీలను, పెంపుడు కుక్కలను ఉంచుకునేవారు. రతన్ టాటా సేవాగుణంలో అత్యున్నతుడు. 1970లలోనే ఆయన సేవా కార్యక్రమాలను ప్రారంభించారు. ఆగాఖాన్ ఆసుపత్రి, వైద్య కళాశాలకు శ్రీకారం చుట్టారు. 1991లో



ఆయన టాటా సన్స్ ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టాక, టాటా గ్రూప్ సేవా కార్యక్రమాలు కొత్త రూపును సంతరించుకున్నాయి. టాటా ట్రస్టులను మరింతగా విస్తరించారు. టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్‌ను స్థాపించారు. విద్యా రంగానికి మరింత ప్రోత్సాహమిచ్చారు. దేశంలోని అతిపెద్ద వ్యాపార సామ్రాజ్యానికి అధినేత రతన్‌టాటా. కానీ, ఆయన ఎంతో వినయంగా ఉంటారు. ప్రచారాలకు, ఆర్భాటాలకు దూరంగా.. సాధారణ జీవనశైలితో ఉండటానికి ఇష్టపడతారు. రతన్ టాటా నాయకత్వంలో.. టాటా గ్రూప్ ప్రపంచవ్యాప్తంగా విస్తరించింది, జాగ్వార్, ల్యాండ్ రోవర్, కోరస్ స్టీల్ వంటి పెద్ద పెద్ద కంపెనీలను కొనుగోలు చేసింది. ఆయన టాటా కంపెనీని బహుళజాతి కంపెనీగా మార్చారు. సంస్థ విలువను నిలుపుకుంటూనే టాటా గ్రూప్‌ను ప్రపంచ బ్రాండ్‌గా మార్చారు. రతన్ టాటా దాతృత్వానికి

పెట్టింది పేరు. టాటా గ్రూప్ సంపదలో అధిక భాగం టాటా ట్రస్ట్‌ల ద్వారా ధార్మిక కార్యక్రమాలకు కేటాయించేవారు. ఆయన ఎల్లప్పుడూ నైతిక వ్యాపార పద్ధతులను పాటిస్తూ.. సామాజిక బాధ్యత తీసుకోవాలని చెబుతుంటారు. రతన్ టాటా ఎప్పుడూ వినూత్నంగా ఆలోచించేవారు. ఆయన తీసుకున్న ఎన్నో సాహసోపేత నిర్ణయాలు సంస్థను ముందుకు తీసుకెళ్లేందుకు దోహదపడ్డాయి. ప్రపంచంలో ప్రముఖ పారిశ్రామికవేత్తలలో రతన్ టాటా ఒకరు. అయితే ఆయన చెప్పుకో దగ్గ వ్యాపార దిగ్గజాలతో కలసి ఎక్కడా కనిపించే వారు కాదు. ఉప్పు నుంచి ఉక్కు వరకు టాటాలు ప్రవేశించని రంగమే లేదు. ఏ వ్యాపారమైనా నాణ్యతే, నమ్మకమే లక్ష్యంగా అంచెలంచెలుగా ఎదిగిన టాటా గ్రూప్ ప్రస్థానంలో రతన్ టాటా కృషి అసామన్యమైనది. ఆయన దగ్గరుండి వ్యవపారాన్ని నమ్మంతో ముందుకు నడిపించారు. టాటా ఉత్పత్తి అంటే నమ్మకం అన్న భావన కలిగించారు. అది భారతీయుల్లో విడదీయరాని బంధంగా మారింది. అత్యంత సాధారణ జీవితం గడుపుతూనే 6 ఖండాల్లోని వందదేశాల్లో టాటా గ్రూపునకు చెందిన 30 కంపెనీలకు ఆయన నేతృత్వం వహించారు. నిత్య మార్గదర్శ కుడిగా, దాతృత్వశీలిగా, మానవతావాదిగా నిలిచిన రతన్ టాటా.. ప్రపంచంలోనే దిగ్గజ వ్యాపారవేత్తల్లో ఒకరిగా ఎదిగారు. రతన్ టాటా ఎప్పుడూ లాభాల కంటే చిత్తశుద్ధికి ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చేవారు. ఆయన ఎంతో వినయంగా ఉంటారు. ప్రచారాలకు, ఆర్భాటాలకు దూరంగా.. సాధారణ జీవనశైలితో ఉండటానికి ఇష్ట పడతారు. రతన్ టాటాకు ఉన్న ఈ ప్రత్యేక లక్షణాలే ఆయనను కార్పొరేట్ టైటాన్‌గా నిలబెట్టాయి. కార్ల రంగంలో దిగ్గజ కంపెనీగా నిలబెట్టినా.. సామాన్యులకు కారును అందుబాటులోకి తీసుకుని రావాలని తపించారు. ఆయన తపనలోంచి వచ్చిందే నానో కారు. కేవలం లక్షకే నానో కారును మార్కెట్లో ప్రవేశ పెట్టారు. అలా రతన్ టాటా 2009లో సామాన్యుల కోసం రూ. లక్షకే నానో పేరుతో చీపెస్ట్ కారును మార్కెట్లోకి తీసుకొచ్చారు. ప్రజలపట్ల ఉన్న ప్రేమకు ఇది నిదర్శనంగా చూడాలి. ఇలా చెప్పుకుంటూ పోతే ఆయన గొప్పతనం అంతాఇంతాకాదు. ఆయన మన నేలపై నడయాడిన ఓ రుషితుల్యుడు.



# ఉద్యోగులంటే అమిత ప్రాణం



### వారి సంక్షేమానికి వెనక్కి తగ్గని వైనం

### ముంబై దాడుల సందర్భంగా అండగా నిలిచిన రతన్

ముంబై,అక్టోబర్10 అక్షరం న్యూస్:-:

ముంబయిలోని తాజ్ హోటల్‌లో 2008లో ఉగ్రదాడి జరిగింది. ఆ సమయంలో రతన్ టాటా చూపించిన ఉదారత ఎంతో గొప్పది. హోటల్ సిబ్బందితోపాటు బాధితులుగా మారిన వారందరికీ అండగా ఉంటానని ఆయన హామీ ఇచ్చారు. దానికి కట్టుబడి ఉన్నారు. వ్యాపార సామ్రాజ్యాన్ని ప్రపంచవ్యాప్తంగా విస్తరించే క్రమంలో ఆయన ఎప్పుడూ భారతీయ విలువలు, సంస్కృతిని విస్మరించలేదు. భారతీయుడిగా గర్వపడుతూ.. ఆధునిక వ్యాపారంలోనూ ప్రపంచంతో పోటీ పడ్డారు. ద్యోగుల పట్ల ఆయన ఎంతో శ్రద్ధ చూపేవారు. సంక్షోభ సమయాల్లో ఉద్యోగుల సంక్షేమం కోసం పాటుపడేవారు. టాటా స్టీల్‌లో కంపెనీలో పనిచేసే ఉద్యోగులు మరణించినప్పుడు వారి కుటుంబ బాధ్యత తీసుకున్నారు.రక్తపోటు స్థాయిలు అకస్మాత్తుగా పడిపోవడం తో మూడు రోజుల క్రితం ముంబైలోని బ్రీచ్‌క్యాండీ ఆస్పత్రిలో చేరిన రతన్ టాటా ఆరోగ్య పరిస్థితి విషమించి.. బుధవారం రాత్రి తుది శ్వాస విడిచారు. తన ఆరోగ్యంపై సోషల్ మీడియాలో ఆందోళన వ్యక్తం కావడంతో.. 'నేను బాగానే ఉన్నా.. ఆందోళన వద్దు' అంటూ ప్రకటన చేసిన మూడు రోజులకే ఆయన కన్నుమూశారు. ఇక వ్యాపార రంగంతోపాటు దాతృత్వంలో ఆయన సేవలకు గుర్తింపుగా కేంద్రం పలు ప్రతిష్టాత్మక అవార్డులు ప్రదనాం చేసింది. 2000 ఏడాదిలో రతన్ టాటాకు కేంద్రం పద్మభూషణ్, 2008లో పద్మ విభూషణ్‌తో సత్కరించింది. ఇక రతన్ టాటాకు ఇటీవల ప్రతిష్టాత్మక 'పీవీ నర్సింహారావు స్మారక అవార్డు' లభించింది. సామాజిక సంక్షేమం, మానవతా దృక్పథంతో అసాధారణ అంకిత భావం ప్రదర్శించిన వారికి మాజీ ప్రధాని పీవీ నర్సింహారావు పేరిట స్మారక పురస్కారం అందజేస్తారు. ఈ ఏడాది మార్చిలో రతన్ టాటా ఈ పురస్కారాన్ని అందుకున్నారు. రతన్ టాటా.. మహారాష్ట్ర ప్రభుత్వం నుంచి ఉద్యోగరత్న అవార్డును కూడా అందుకున్నారు. గతేడాది ఆగస్టులో మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే, ఉప ముఖ్యమంత్రులు అజిత్ పవార్, దేవేంద్ర ఫడ్నవీస్ రతన్ టాటా నివాసంలో ఉద్యోగ రత్న అవార్డుతో ఆయన్ని సత్కరించారు. మహారాష్ట్ర ప్రభుత్వం తొలిసారిగా 'ఉద్యోగ రత్న' అవార్డును తీసుకువచ్చింది. విశిష్ట వ్యక్తులకు ఇచ్చే మహారాష్ట్ర భూషణ్ అవార్డు మాదిరిగానే రతన్ టాటాను ఉద్యోగ రత్న అవార్డుతో సత్కరించింది. రతన్ టాటా సేవా గుణంలో అత్యున్నతుడు. వేల కోట్ల రూపాయలు విరాళాలు ఇచ్చిన పారిశ్రామికవేత్తల్లో రతన్ టాటా ఒకరు. టాటా ట్రస్టుల కింద వ్యక్తిగత స్థాయిలో రూ.లక్షల విరాళాలు అందించారు. ఆరోగ్య రక్షణ, విద్య, గ్రామీణాభివృద్ధి తదితర రంగాలకు భారీగా విరాళాలు అందించారు. పెంపుడు జంతువుల కోసం రూ.165 కోట్ల వ్యయంతో టాటా ట్రస్ట్స్ స్మాల్ యానిమల్ హాస్పిటల్ నిర్మించారు. 1970లలోనే సేవా కార్యక్రమాలను ప్రారంభించారు. ఆగాఖాన్ హాస్పిటల్, మెడికల్ కాలేజీని ప్రారంభించారు. ఆయన టాటా సన్స్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత సేవా కార్యక్రమాలను మరింత విస్తరించారు. కరోనా మహమ్మారిపై పోరు కోసం రూ.1500 కోట్ల భూరి విరాళం ప్రకటించారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609